నవంబర్, 2018

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి : 01 సంచిక : 04 పేజీలు : 60

## నవంబర్ 19- ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం




## మరుగుదొడ్లను ఉపయోగిద్దాం
## బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలను నిర్మిద్దాం



స్టడి కమ్ ఎక్స్‌పోజర్ విజిట్ నిమిత్తం టి.ఎస్.ఐ.ఆర్.డి. కు విచ్చేసిన ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర దంతేరి జిల్లా కుర్దు మండలం ప్రజా ప్రతినిధులకు శిక్షణ అనంతరం సర్టిఫికేట్లు అందజేస్తున్న టి.ఎస్.ఐ.ఆర్.డి. ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీమతి పౌసమిబసు ఐ.ఏ.ఎస్



టి.ఎస్.ఐ.ఆర్.డి. లో నిర్వహించిన జాతీయ స్థాయి టెక్నికల్ కమిటీ ఆఫ్ డైరెక్షన్ సమావేశము - 2018 లో ప్రసంగిస్తున్న కేంద్ర పశు సంవర్ధక శాఖ కమీషన్ శ్రీ సురేష్ హన్నప్ప గోల్, హాజరైన కేంద్ర పశుసంవర్ధక శాఖ సెక్రటరీ శ్రీ తరుణ్ శ్రీధర్ ఐ.ఏ.ఎస్., తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డా॥ డి. వెంకటేశ్వర్లు, తదితరులు.



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారులకు టి.ఎస్.ఐ.ఆర్.డి. లో నిర్వహించిన ఎన్నికల అవగాహన శిక్షణ కార్యక్రమంలో శిక్షణ ఇస్తున్న కేంద్ర ఎన్నికల కమీషన్ అధికారి

టి.ఎస్.ఐ.ఆర్.డి

TSIRD

స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి : 01 సంచిక : 04

నవంబర్ 2018



ఎడిటర్

**పౌసమి బసు**, ఐ.ఏ.ఎస్.

సిఇఓ, టిఎస్ఐఆర్‌డి

ఎడిటోరియల్ బోర్డు

ఇ.ఆర్. బి. నరేంద్రనాథ్ రావు

జి. జయపాల్‌రెడ్డి

ఇ.ఎస్. నాయక్

బి. శేషాద్రి

ఎస్. రామకృష్ణ

వి. రఘురామ్

కె. యాదయ్య

ఎ.నాగేశ్వరరావు

కాన్సెప్ట్, ప్లానింగ్, ఎడిటింగ్, డిజైనింగ్

సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, టిఎస్ఐఆర్‌డి మరియు నవతెలంగాణ ప్రింటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్



Online Publications

టిఎస్ఐఆర్‌డి

రాజేంద్రనగర్

హైదరాబాద్ - 500 030

తెలంగాణ, ఇండియా.

ఫోన్ : 040 - 24018656

ఫ్యాక్స్ : 040 - 24017005

E-mail:editorsthanikapalana@gmail.com

Website: www.tsird.gov.in



ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికిగాని, టిఎస్ఐఆర్‌డికిగాని చెందినవిగా భావించనక్కరలేదు


# విషయ సూచిక


నవంబర్ 19 - ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం ............ 5

ఉద్యానవన శాఖ రైతులకు అందిస్తున్న రాయితీలు - వివరాలు మరియు సూచనలు 9

ప్రస్తుత తరుణంలో మెరుగైన ఫలితాలను అందిస్తున్న నూతన వరి వంగడం .......... 13

పంట చిన్న లాభంలో మిన్న ............ 15

సైబర్ నేరగాళ్లతో జర భద్రం ............ 16

సమన్వయముతోనే సమగ్ర ప్రణాళికల రూపకల్పన ............ 17

భారత రాజ్యాంగము - అవగాహన ............20

ప్రభుత్వ భూములు మంజూరు చేయు విధానము ............ 26

పంచాయతీల పనితీరుకు పట్టం జాతీయ అవార్డులు ............ 30

పశువుల భీమా - భవిష్యత్తుకు ధీమా ............ 32

ఆమె కరువును జయించెను ............ 34

పల్లెల్లో పాల వెల్లువ ............ 36

కేంద్ర ప్రభుత్వ పథకాలు ............ 38

గ్రామసభ ............43

ప్రభుత్వ ఉద్యోగుల సెలవు నియమాలు ............ 46

ఇది జగిత్యాల పిల్లగాళ్ళ కీకీ చాలెంజ్ ............ 48

ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (PFMS) ............ 50

పంచాయతి కార్యదర్శి విధులు - బాధ్యతలు ............ 52

తృణధాన్యాలు, మొలకెత్తిన గింజలతో ఆరోగ్యవంతమైన జీవితానికి సోపానం ...... 55

# సామాజిక స్పృహతో పారిశుద్ధ్య స్థితి మార్పు

ఇటు పారిశుద్ధ్యం పరిశుభ్రతలకు, అటు జన బాహుళ్యపు ఆరోగ్య, పౌష్టికాహార స్థాయికీ తద్వారా పరోక్షంగా జాతీయాభివృద్ధికి మధ్య బలమైన సంబంధం ఉందన్న విషయం మనలో చాలామందికి తెలిసినదే. ప్రపంచ వ్యాప్తంగా వెలువడిన పరిశోధనా పత్రాలలోను, అధ్యయనాలలోను ఈ విషయాలు పొందుపరచబడినాయి – ముఖ్యంగా ఇవి చిన్నపిల్లల మొదటి వేయి రోజులు మానసిక, శారీరక ఎదుగుదలలో ఖచ్చితమైన ప్రభావాన్ని చూపుతాయి.

ఈ పూర్వరంగంతో రాజ్యాంగంలోని 73 మరియు 74వ రాజ్యాంగ సవరణలో పారిశుద్ధ్యం అనే అంశాన్ని 29 ముఖ్యాంశాలలో ఒక అంశంగా చేర్చడం జరిగింది. ఇదేవిధంగా ఐక్యరాజ్యసమితి పారిశుధ్యం అనే అంశాన్ని ప్రపంచ దృష్టికి తీసుకువెళ్ళి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల్లో 6వ అంశంగా చేర్చడం జరిగింది.

పారిశుధ్యానికి సంబంధించిన మన అత్యంత విశిష్ట కార్యక్రమమైన స్వచ్ఛభారత్ మిషన్ నిర్దేశికలు ఒక సమగ్ర దృక్పథాన్ని అనుసరించి ముఖ్యంగా మరుగుదొడ్ల నిర్మాణాల పెరుగుదల, బహిరంగ మల విసర్జనారహిత గ్రామాలు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య సామగ్రి, సుస్థిరత, సామాజిక భాగస్వామ్యం, బహిష్టు సమయంలో పరిశుభ్రత (MHM) లాంటి వివిధ అంశాలపై సముచిత ప్రాధాన్యతలను ఇచ్చాయి.

స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభమైన అక్టోబర్ 2, 2014 తేదీ నాటి నుండి సంపూర్ణంగా బహిరంగ మల విసర్జనా రహితమయే దిశలో దేశం నిర్దిష్టమైన, సుస్థిరమైన పురోగతి సాధించింది. మన రాష్ట్రంలో మరుగుదొడ్లు గల కుటుంబాల శాతం 2014 లోని 28.2 శాతం నుంచి 2018లో 93.7శాతం కు పెరిగింది.

సామాజికస్పృహ ద్వారా మనం సాధించిన పురోభివృద్ధిని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా మరుగుదొడ్ల సక్రమ వాడకం, నిర్వహణ, వ్యక్తిగత, సామూహిక పరిశుభ్రత, వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించడం, పారిశుద్ధ్యం పట్ల సామాజిక బాధ్యత ఇలాంటి వాటిపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలు నిరంతరం జరగాలి. వీటిని ఒక క్రమ పద్దతిలో నిర్వహించి పౌరుల ప్రవర్తనా సరళిలో మార్పు తీసుకొని రావడం ద్వారా సామాజిక బాధ్యతతో కూడిన పారిశుద్ధ్య స్థితిని సాధించవచ్చు.

పంచాయతీరాజ్ వ్యవస్థలోని కార్యకర్తలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, ప్రజా బాహుళ్యాధారిత సంస్థల వారికి ఒక నిశ్చిత పద్దతిలో సుస్థిరమైన సామర్థ్య మెరుగుదల కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పౌర జీవనంలో వాంఛిత మార్పులను తీసుకొని వచ్చే ఈ బృహత్తర కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ భాగస్వామ్యం వహిస్తోంది.

ఈ మాసపు స్థానిక పాలనలో పై అంశములకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ సంచిక వెలువరించుటలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి నా యొక్క అభినందనలు.

(పౌసమి బసు)




# నవంబర్ 19 - ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

మనం ప్రతి ఏటా ఎన్నో దినోత్సవాలు జరుపుకుంటున్నాం. కాని మరుగుదొడ్డి దినోత్సవం అనేది ఒకటి ఉంది అని మనలో చాలా మందికి తెలియదు. ఒక అంచనా ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 892 మిలియన్ ప్రజలు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారు. తద్వారా 1.8 బిలియన్ ప్రజలు అసురక్షిత కలుషిత మంచి నీటిని త్రాగుతున్నారు. 4.5 బిలియన్ ప్రజలు అసురక్షిత మరుగుదొడ్లను వాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి 2013 సంవత్సరంలో నవంబర్ 19న ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవాన్ని ప్రతి ఏటా జరుపుకోవాలి అని ప్రకటించింది. దీని ముఖ్య ఉద్దేశ్యం 2030 సంవత్సరంలోపు ప్రతి ఒకరు సురక్షిత మరుగుదొడ్డిని కట్టుకొని వాడుకోవటం.

భారత ప్రభుత్వం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం మరియు మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటం అనే ముఖ్య ఉద్దేశ్యాలతో 1986వ సంవత్సరంలో కేంద్ర గ్రామీణ పారిశుధ్య కార్యక్రమాన్ని (సి.ఆర్.ఎస్.పి) ప్రారంభించింది. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమం (టోటల్ సానిటేషన్ కాంపెయిన్)ను రూపొందించి పారిశుధ్యం ఉద్యమం యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించే విధంగా తగిన సమాచారాన్ని (ఐ.ఇ.సి) ప్రజలకు ఇచ్చారు. ఆ తర్వాత 2012వ సంవత్సరంలో నిర్మల్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో వ్యక్తిగత మరుగుదొడ్లకు ఇచ్చే నగదు ప్రోత్సాహకాన్ని పెంచి మహాత్మా గాంధీ ఉపాధిహామి పథకం నుండి కూడా సహాయాన్ని పొందే విధంగా రూపొందించారు. కాని రెండు వేర్వేరు పథకాలను సమన్వయం చేసి ఆర్థిక వనరులను పొందడం కొంత సమస్యతో కూడుకుని పథకం అమలు ఆశించిన స్థాయిలో వేగం పుంజుకోలేదు.

ఈ ప్రయత్నాలను వేగవంతం చేయాటానికి భారత ప్రభుత్వం 2 అక్టోబర్ 2014న స్వచ్ఛ భారత్ మిషన్‌ను ప్రారంభించారు. దీనిలో రెండు విభాగాలు ఉంటాయి. స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ), స్వచ్ఛ భారత్ మిషన్ (పట్టణ). 2019 అక్టోబర్ 2 మహాత్మా గాంధీ 150వ జన్మదినం సందర్భంగా స్వచ్ఛ భారత్‌ను సాధించాలనే లక్ష్యంతో ఏర్పాటయిన ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా ముందుకు సాగుతుంది.

**స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ)**

గ్రామాల్లో బహిరంగ మల విసర్జన అలవాటుని నిరోధించడం గ్రామాల్లోని ఘన, ద్రవ, వ్యర్థాలను నిర్వహించడం, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ఈ మిషన్ లక్ష్యం.

స్వచ్ఛ భారత్ కార్యక్రమం ప్రారంభించే నాటికి అమలులో ఉన్న నిర్మల్ భారత్ అభియాన్ పథకం ప్రధానంగా గ్రామీణ కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని, సంవత్సరానికి కట్టిన,




కట్టవలసిన మరుగుదొడ్లను లెక్కిస్తూ సమీక్షించే పద్ధతిని అనుసరించే వారు. స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభమయిన తరువాత, గ్రామాన్ని/గ్రామ పంచాయతీని యూనిట్‌గా తీసుకుని గ్రామాన్ని బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా ప్రకటించే వ్యూహాన్ని అమలులోకి తెచ్చారు. దీనివల్ల సంవత్సరానికి ఎన్ని గ్రామాలు బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలు (ఓడీఎఫ్)గా మారుతున్నాయో లెక్కిస్తూ సమీక్షించే వ్యూహం ప్రారంభమయింది. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు దేశంలో 38% గ్రామీణ కుటుంబాలలో మరుగుదొడ్లు ఉంటే ప్రస్తుతం (నవంబర్, 2018) 96% గ్రామీణ కుటుంబాలలో మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది అంటే నాలుగు సంవత్సరాలలో 58% మరుగుదొడ్లను నిర్మించి బహిరంగ మల విసర్జన రహిత దేశం కొరకు పాటు పడుతూ స్వచ్ఛ భారత్ సాధించే దిశగా వడి వడిగా అడుగులు వేస్తుంది.

**స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రా) అమలు – తెలంగాణ రాష్ట్ర సంస్కరణలు**

మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్కరణలు రూపొందించి త్వరితగతిన బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా మార్చటానికి ఈ క్రింది కార్యక్రమాలను చేపట్టారు.

**గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీలు**

2015వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ జ్యోతి కార్యక్రమం ప్రారంభించింది దీనిలో భాగంగా 9 విభాగాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు నిర్దేశించింది. ఇందులో మొదటి అంశం గ్రామంలో 100 శాతం కుటుంబాలు మరుగుదొడ్డి కట్టుకుని వాడుకోవడం. దానికి గాను గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీలను ఏర్పరచి వారికి రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, ఆయా గ్రామాల్లో స్వచ్ఛ ఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం పెరగడానికి కారణమయ్యింది. సాఫ్ట్‌వేర్ ద్వారా చెల్లింపులు కూడా గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీల అకౌంట్లలోకి పంపించడం కూడా స్వచ్ఛ ఉద్యమంలో స్వయం సహాయక మహిళా సంఘాలు క్రియాశీలకంగా మారడానికి దోహదపడింది. గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీలు క్రియాశీలకంగా మారి మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమయిన అన్ని రకాల సామాగ్రిని ఒకేసారి కొనడం తయారు చేయడం వంటి కార్యక్రమాలు లబ్దిదారులపై ఆర్థిక భారాన్ని తగ్గించింది.

**రాష్ట్ర ప్రభుత్వ వినూత్న ఆలోచన – లబ్దిదారులకు అడ్వాన్స్ చెల్లింపు.**

ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా, పరిపాలన అనుమతి పొందిన లబ్దిదారుడు, తన ఇంటి వద్ద వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవలసిన స్థలంలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన డిజైన్ మార్క్ అవుట్ వద్ద నిలబడి ఫోటో దిగి, ఆ ఫోటోను మండల కంప్యూటర్ సెంటర్లో సాఫ్ట్‌వేర్‌కు అప్‌లోడ్ చేయించినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం నుండి మరుగుదొడ్డి నిర్మాణ ప్రోత్సాహక మొత్తంలో సగం డబ్బు అంటే రూ. 6,000లు గ్రామ నీరు మరియు పారిశుధ్య కమిటీ ద్వారా లబ్దిదారుడికి అందించబడుతుంది. ఈ డబ్బుతో లబ్దిదారుడు నిర్మాణానికి అవసరమైన సామాగ్రిని తెచ్చుకోవచ్చు. నిర్మాణం పూర్తయిన వెంటనే, ఫీల్డ్ అసిస్టెంట్ రెండవ ఫోటోను తీసి తిరిగి సాఫ్ట్‌వేర్‌లోకి అప్‌లోడ్ చేసిన వెంటనే రెండవ దశ ప్రోత్సాహక మొత్తం అంటే మిగిలిన రూ. 6,000లు గ్రామ నీరు

# అన్నింటిలో ముందున్నాం.. మరుగుదొడ్ల వాడకంలో కూడా ముందుందాం !




మరియు పారిశుధ్య కమిటీల ద్వారా జమ చేయడం జరుగుతుంది. ఈ విధంగా లబ్దిదారుడికి ఆర్థిక భారం తగ్గించే విధమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

**అవగాహన కార్యక్రమాలు.**

ఒకవైపు అత్యంత సరళతరమైన సాఫ్ట్‌వేర్ ఆధారిత చెల్లింపుల విధానాన్ని ప్రవేశపెట్టి, మరోవైపు గ్రామీణ ప్రాంతాల ప్రజలు పారిశుధ్య అవసరాన్ని గుర్తించేలా చేసేందుకు తద్వారా మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు ఎన్నో రకాలైన అవగాహనా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

**గ్రామాలలో చైతన్యం –CLTS**

పారిశుధ్యం పట్ల చైతన్యం కలిగేందుకు CLTS (Community Led Total Sanitation) కార్యక్రమం ద్వారా గ్రామంలోని పారిశుధ్య సమస్యను గ్రామస్తులందరూ కలిసి పరిష్కరించుకునే విధంగా అవగాహన కలుగచేసి, తద్వారా గ్రామాలను బహిరంగ మల విసర్జన రహితంగా మార్చేందుకు తోడ్పడటం. పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (PRA) అనే సోషల్ టెక్నిక్ ద్వారా గ్రామస్తు లందరినీ ఒక్కతాటి మీదకు తేవడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.

**కళాజాత – స్వచ్ఛ రథం**

తెలంగాణా రాష్ట్రంలో ప్రజలందరికి చిరపరిచితమైన జానపద కళా రూపాలను ఉపయోగించి. ప్రజలలో చైతన్యం పెంచే విధంగా కళాజాత బృందాలతో కూడిన స్వచ్ఛ రథాలను గ్రామాలకు పంపించడం జరిగింది. ఈ రథాలు కళాత్మక పద్ధతుల్లో మరుగుదొడ్ల నిర్మాణం మరియు వాడకం పట్ల అవగాహన కలిగించారు.

**వాల్ పెయింటింగ్**

గ్రామాలలో ప్రజలంతా గుమిగూడే ప్రాంతాలలో మరుగుదొడ్డి నిర్మాణం పట్ల చైతన్యం పెంచే పెయింటింగ్‌లను అన్ని జిల్లాలలో చేపట్టడం జరిగింది.

**స్వచ్ఛాగ్రాహీలు**

గ్రామంలో స్వయం సహాయక బృందాలలో క్రియాశీలకంగా ఉన్న ఒక మహిళను స్వచ్ఛాగ్రాహీగా నియమించి ఇంటింటికి తిరిగి ప్రజల సందేహాలు నివృత్తి చేసి, మరుగుదొడ్డి నిర్మాణానికి సంబంధించి అధికారులకు లబ్ధిదారులకు మధ్య ఒక వారధిలాగ పనిచేసేలాగా చేయటం. ఈ విధంగా రాష్ట్రం మొత్తం మీద దాదాపు 15000 మందిని స్వచ్ఛ గ్రాహిలుగా నియమించారు.

వీరందరికి తగిన శిక్షణ అందించి ఈ క్రింద తెలిపిన విధంగా వారు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

## మరుగుదొడ్డి వాడకపోవడానికి చెప్పే కారణాలు / అవగాహన కల్పిస్తున్న విధానం

| | |
|---|---|
| వాడుకోవడానికి నీళ్లు లేవు, ఎక్కువ నీళ్లు కావాలి కదా? | రెండు గుంతల ఇంకుడు గుంత విధానంలో గల మరుగుదొడ్డిని వాడడానికి కేవలం 2లీ. నీరు సరిపోతుంది స్నానానికి, బట్టలకు చాలా నీరు వాడుతుంటాం అందులో కేవలం 2 లీ. మరుడుదొడ్డి కోసం వాడడం సమస్య కాదు. |
| ఇంట్లో ఉంటే వాసన వస్తుందేమో? | రెండు గుంతల పైన, చాంబర్ పైన కప్పు సరిగ్గా ఉంటే ఎట్టి పరిస్థితుల్లో వాసన రాదు. |
| గుంత తొందరగా నిండుతుంది. | 5 ఫీట్ల లోతు గల గుంత 4-5 కుటుంబసభ్యులు వాడుకున్నట్లయితే దాదాపు 6 నుండి 7 సం..లు వరకు నిండదు. ఒక గుంత నిండిన తర్వాత మరొక గుంత వాడకానికి సిద్ధంగా ఉంటుంది. కాబట్టి సమస్య లేదు. రెండవ గుంత వాడుకుంటున్న సమయంలో మొదటి గుంతలో మలం ఎరువుగా మారిపోతుంది. |
| బిల్లు వచ్చాక వాడుకుంటాం. | మంజూరి ఉన్న ప్రతి మరుగుదొడ్డి ప్రోత్సాహకం లభిస్తుంది. అంతేకాకుండా మరుగుదొడ్డి మీ ఇంటి ఆత్మ గౌరవానికి సంబంధించింది. ఎవరి బలవంతంతనో మీరు నిర్మించుకోలేదు. |
| మరుగుదొడ్డి లోపల చీకటిగా ఉంది. | నిర్మాణ సమయంలో వెంటిలెటర్ అమర్చినట్లయితే వెలుతురుగా ఉంటుంది. ఒక ఇటుక తొలగించి వెలుగు వచ్చే విధంగా మార్చుకోవచ్చు. ఒక బల్బు ఏర్పాటు చేసుకుంటే రాత్రిపూట వాడుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది. |
| పెద్దవాళ్లం వాడుకుంటాం. చిన్న పిల్లలను బయట కూర్చోపెడతాం. | ఒక గ్రాము మలంలో 1 కోటి వైరస్ 10 లక్షల బ్యాక్టీరియాలు ఉంటాయి. పెద్దవాళ్ల మలంలో ఎన్ని క్రిములైతే ఉంటాయో చిన్న పిల్లల మలంలో కూడా అన్ని క్రిములు ఉంటాయి. కాబట్టి చిన్న పిల్లలను కూడా మరుగుదొడ్డిలోనే కూర్చోబెట్టాలి. |
| పొలం దగ్గరకు వెళ్లినప్పుడు అక్కడే బహిరంగ మల విసర్జన చేస్తాం. | పొలం వద్ద బహిరంగ మలవిసర్జన చేసినలో అక్కడ పండించిన పంటలు, కూరగాయలు, పళ్లు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. |
| వాస్తుకు లేదు | ఒక ఈశాన్యం వైపునకు కాకుండా మూడు వైపులా మరుగుదొడ్డిని నిర్మించుకోవచ్చును. వాస్తు కన్నా మన ఆరోగ్యం ముఖ్యం. మన ఇంట్లో మహిళల గౌరవం ముఖ్యం. |

పైన చెప్పిన వివిధ కార్యక్రమాలన్ని రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ 2014కు ముందు 28%తో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణం నేటికి 93%నికి చేరి మన రాష్ట్రం బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా అవతరించడానికి ఎంతో సమయం లేదు. దీనిని సుస్థిరపరచుకొనేలా మనమందరం మన వంతు కృషిని చేద్దాం.

**కె.విద్యుల్లత, జె.ఆర్.పి**
సి.డబ్ల్యు.ఎస్- టి.ఎస్.ఐ.ఆర్.డి.



# ఉద్యానవన శాఖ రైతులకు అందిస్తున్న రాయితీలు - వివరాలు మరియు సూచనలు

ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో పలు రకాల పథకాలను, రాయితీలను రైతులకు అందిస్తుంది, అందులో ప్రముఖంగా రాష్ట్ర సూక్ష్మనీటి పారుదల పథకం ఒకటి. ఈ పథకం ద్వారా ప్రభుత్వం నీటి యొక్క ఉత్పాదకత మరియు నీటి వినియోగ సామర్థ్యం పెంచాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా రైతులకు డ్రిప్పర్లు, స్ప్రింక్లర్స్ సబ్సీడి పైన సరఫరా చేస్తున్నది, డ్రిప్పర్లు, స్ప్రింక్లర్స్ ద్వారా ఎక్కువ విస్తీర్ణంలో తక్కువ వ్యయంతో, మరియు తక్కువ నీటితో ఎక్కువ పంటలను పొందవచ్చు. ఫెర్టిగేషన్, న్యుట్రీగేషాన్ అనే పద్ధతుల ద్వారా రసాయన ఎరువులను సమర్ధవంతంగా వాడుకునే వీలును కలిపిస్తుంది.

**బిందు సేద్యం రాయితీలు వివరాలు**

- బిందు సేద్యం పరికారలపైన ఐదు హెక్టేర్ల వరకు రాయితీ కలిపిస్తున్నది
- షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తరగతుల రైతులకు 100 శాతం రాయితీని కలిపిస్తుంది
- వెనకబడిన తరగతుల మరియు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నారు
- ఇతర సామాజిక వర్గాలకు చెందిన రైతులకు 80 శాతం రాయితీ కలిపించడం జరుగుతుంది
- ఒకసారి రాయితీ పొందిన రైతులు తిరిగి మళ్ళీ 5 సంవత్సరాలకు రాయితిని పొందే అర్హత ఉంటుంది
- ప్రతి ఒక్క జిల్లాకు కొన్ని సూక్ష్మ నీటి యంత్రాలను సరఫరా చేయడానికి కొన్ని కంపెనీలను ఎంపిక చేయడం జరుగుతుంది. రైతులు వారికి నచ్చిన కంపెనీలో యంత్రాలను పొందే స్వేచ్ఛ వారికి ఉంది
- స్ప్రింక్లర్స్ మాత్రం ప్రభుత్వం అన్ని రకాల వర్గాలకు 75 శాతం రాయితీని కలిపిస్తుంది
- ఎకరాకు 25.32 లక్షలు మించకుండా రాయితీని కలిపించడం జరుగుతుంది

రైతులు పత్తి పంట ద్వారా తీవ్ర నష్టాన్ని పొందుతున్నారు, అందుకోసమని ప్రభుత్వం ప్రత్తి పంటకు ప్రత్యామ్నాయంగా ఉద్యానవన పంటల సాగునుప్రోత్సహిస్తుంది. ప్రస్తుతం మన రాష్ట్రం ఉద్యానవన పంటల సాగులో దేశంలోనే మూడవ స్థానంలో ఉంది, ఈ సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో(2018-19) రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగింది. కేవలం వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు కలుపుకొని రూ: 20,820 కోట్లను కేటాయించడం జరిగింది.

రైతులకు ఇన్సూరెన్స్ అందించడానికి రైతు భీమా అనే పేరుతో ఒక పదకాన్ని తీసుకురావడం జరిగింది. రైతులు పంటల పెట్టుబడికోసం ఇబ్బంది పడకుండా చూసుకునేందుకు వడ్డీలేని రుణాలను అందించడానికి ప్రభుతం బడ్జెట్ లో ఈ విషయాలను పొందుపరచడం జరిగింది.

**పాలీ హౌజులు- హరిత గృహాలు**

పాలీ హౌజులు వాతావరణంతో సంబంధం లేకుండా ఏడాది మొత్తం పంటలను పండించుకోవడానికి అనుగుణంగా ఉంటాయి. రైతులకు తద్వారా ఏడాది మొత్తం పనితో పాటు డబ్బులు కూడా లభిస్తాయి. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం పాలీ హౌజులను ప్రోత్సహించేందుకు వాటిని కట్టుకునేందుకు గాను 75 శాతం రాయితీని కలిపించడం జరుగుతుంది. 200 చదరపు మీటర్ల నుండి మూడు ఎకరాలవరకు పాలీ హౌజుల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతిని ఇచ్చి రైతులను ప్రోత్సహిస్తుంది. తద్వారా రైతులు తక్కువ విస్తీరణంలో ఎక్కువ మొక్కలను నాటుకోవచ్చు మరియు ఎక్కువ దిగుబడిని పొందవచ్చు. ఈ పాలీ హౌజులలో కూరగాయలను, పండ్లను, పూలను ఇలా రకరకాల పంటలను చీడ పీడల బెడద లేకుండా పొందవచ్చు.

**పాలీ హౌజుల నిర్మాణానికి కలిపించే రాయితీలు**

- కొత్తగా పాలీ హౌజులు నిర్మించుకునే వారికి మొక్కల కరీదు,బెడ్స్ తయారీ ఇతరత్రా కర్చులపైన 75 శాతం వరకు రాయితీని కలిపించడం జరుగుతుంది
- ఎకరాకు4.20 లక్షలకు మించకుండా సబ్సీడిని అందించడం జరుగుతుంది



- వెనకబడిన తరగతుల మరియు సన్న చిన్న కారు రైతులకు 95 శాతం వరకు రాయితీ కలిపిస్తున్నారు
- పాలీ హౌజులు నిర్మాణంతో పాటు షేడ్ నెట్ హౌజులు, వాక్-ఇన్-టన్నే ల పైన వెనకబడిన తరగతుల మరియు సన్న చిన్న కారు రైతులకు 95 రాయితీని మరియు ఇతర వర్గాలవారికి 75 శాతం రాయితీని అందిస్తున్నారు
- మల్చింగ్ - వెనకబడిన తరగతుల మరియు సన్నచిన్న కారు రైతులకు 95 శాతం రాయితీని ప్రభుత్వం కలిపిస్తుంది

**సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్:**

కేంద్ర ప్రభుత్వం పండ్ల మరియు పూల తోటలను విస్తరింపచేయడానికి ఎంతగానో కృషి చేస్తుంది అందులో బాగంగా సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ అనే పథకాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చింది. ఈపథకంలో బాగంగా పండ్లు మరియు పూలు పెంచుకునే రైతులకు 40 శాతం రాయితీని అందిస్తుంది. శీతల గిడ్డంగుల నిర్మాణానికి, ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణానికి 35 నుండి 50 శాతం రాయితీని కలిపిస్తారు. ఉద్యానవన యాంత్రీకరణకు 40-50 శాతం రాయితీని కలిపిస్తారు.

1. ఈ పథకం ద్వారా రైతులకు, అధికారులకు శాస్త్రీయ పద్దతులపైన శిక్షణ, క్షేత్ర సందర్శనతో పరిజ్ఞానం పెంచుటకు ప్రభుత్వం కృషిచేస్తుంది
2. టిష్యూ కల్చర్ ల్యాబ్ పెట్టుకోవడం కొరకు 40 శాతం, విత్తనాల యూనిట్ పెట్టుకోవడం కోసం 50 శాతం రాయితీని ప్రభుత్వం అందిస్తుంది
3. మామిడి, అరటి, బొప్పాయి, బత్తాయి, జామ, రేగు,





అంజీర తదితర పండ్ల తోటలకు 40 శాతం రాయితితో మూడు సంవత్సరాల వరకు 60:20:20 నిష్పత్తిలో పంటల వారీగా ప్రతి రైతుకు అందించడం జరుగుతుంది. ఇలా ప్రతి రైతుకు నాలుగు హెక్టార్ల వరకు రాయితీని అందిస్తారు

4. కూరగాయలుకు (క్రాప్ కాలోనీలు) 40 శాతం రాయితీతో హెక్టారుకు 20,000 వరకు గరిష్టంగా రెండు హెక్టార్లకు రాయితీని ఇవ్వడం జరుగుతుంది

5. బంతి, చామంతి, అస్టర్, కనకాంబరాలు, గ్లాడిఓలస్, లిల్లీలు, తదితర పూలకు, ఒక హెక్టారుకు 16,000 నుండి 60,000 వరకు రాయితీని పొందవచ్చు, ఇలా గరిష్టంగా రెండు హెక్టేర్లకు మాత్రమే పొందవచ్చు

6. నీటి కుంటల నిర్మాణానికి అయ్యే కర్చులో 50 శాతం రాయితీ ఉంటుంది, గరిష్టంగా 75,000 వరకు సబ్సీడిని పొందవచ్చు

7. పాలీ హౌజుల నిర్మాణం కొరకు ఈ పదకం ద్వారా 50 శాతం రాయితీ పొందవచ్చు. ఒక చదరపు మీటరుకు రూ: 422 చొప్పున ప్రతి రైతు గరిష్టంగా 4000 చదరపు మీటర్ల వరకు పొందవచ్చు

8. పాలీ హౌజులలో పెంచే పూల మొక్కల కోరాకు ఈ పదకం ద్వారా 50 శాతం రాయితీతో ఒక చదరపు మీటరుకు రూ: 305 చొప్పున ప్రతి రైతు గరిష్టంగా 4000 చదరపు మీటర్ల వరకు పొందవచ్చు

9. షేడ్ నెట్ హౌజులకు (ట్యూబ్యులార్) 50 శాతం రాయితీతో ఒక చదరపు మీటరుకు రూ: 355 చొప్పున గరిష్టంగా 4000 చదరపు మీటర్లవరకు ప్రతి రైతు సబ్సీడి పొందవచ్చు

10. షేడ్ నెట్లు 50 శాతం రాయితీతో ఒక చదరపు మీటరుకు 142- 207 రూపాయల వరకు గరిష్టంగా 4000 చదరపు మీటర్లవరకు ప్రతి రైతు సబ్సీడి పొందవచ్చు

11. ముల్చింగ్ 50 శాతం రాయితీతో ఒక హెక్టారుకు 16,000 వరకు రాయితీని పొందవచ్చు ఇలా గరిష్టంగా ప్రతి రైతు రెండు హెక్టేర్లకు వరకు మాత్రమే సబ్సిడీని పొందగలరు

12. వర్మి బెడ్స్ కొరకు 50 శాతం రాయితీతో ఒక యూనిట్ కోసం 4500 చొప్పున రొండు ఉనిట్లకు మంజూరు చేస్తారు

13. వర్మి కంపోస్ట్ ఉనిట్లకోసం 50 శాతం రాయితీతో యూనిట్ కు 50 వేల చొప్పున ఒకొక్క రైతుకు ఒక యూనిట్ కు మాత్రమే మంజూరు చేయడం జరుగుతుంది

14. శీతల గిడ్డంగుల (టైపు1) ఒక టన్నుకు 2800 చొప్పున 35 శాతం రాయితీతో గరిష్టంగా ఐదువేల టన్నులకు 1.40 కోట్లు ఇస్తారు

15. శీతల గిడ్డంగుల (టైపు2) ఒక టన్నుకు 3500 చొప్పున 35 శాతం రాయితీతో గరిష్టంగా ఐదువేల టన్నులకు 1.75 కోట్లు ఇస్తారు

16. రైపెనింగ్ చంబర్లు (టైపు1) ఒక టన్నుకు 35 వేల చొప్పున 35 శాతం రాయితీతో గరిష్టంగా 100 టన్నులకు 35 లక్షలు ఇస్తారు

17. రైపెనింగ్ చంబర్లు (టైపు2) - 50 శాతం రాయితీతో గరిష్టంగా రెండున్నర లక్షలు ఇస్తారు

18. పసుపు బాయిలింగ్ ఉనిట్ల కోసం 50 శాతం రాయితీతో గరిష్టంగా ఒకటిన్నర లక్ష ఇస్తారు

19. ఉద్యానవన యాంత్రీకరణ- ట్రాక్టర్స్, సస్యరక్షన పరికరాలు, ముల్చింగ్ మెషిన్లకు షెడ్యులుడ్ కులాలకు, షెడ్యులుడ్ తరగతుల రైతులకు 50 శాతం రాయితీని



మరియు ఇతర వరగాల వారికి 35 శాతం రాయితీని ఇవ్వడం జరుగుతుంది

20. ప్రదర్శన క్షేత్రాల ఏర్పాటుకోసం– కొత్త పంటలను, కొత్త రకాలను ప్రోత్సహించడం కోసం 75 శాతం రాయితీని ఇస్తారు

**రాష్ట్రీయ కృషి వికాస యోజన**

ఈ పడకం ద్వారా ఉల్లి, ఆలుగడ్డ, ఇతర హైబ్రిడ్ కూరగాయలకు విత్తనాలను సరఫరా చేస్తారు. తీగ జాతి కూరగాయలకు శాశ్వత పందిల్లు ఏర్పాటు చేస్తారు, కూరగాయల ప్లగ్గింగ్ నారు, మినీ కిట్స్, ప్లాస్టిక్ క్రేట్స్ సరఫరా చేస్తారు. కలెక్షన్ సెంటర్లను స్థాపింస్తారు, రైతులకు శాస్త్రీయ పద్దతులపైన అవగాహన కలిగేలా శిక్షణ ఇస్తారు.

1. సంకరజాతి కూరగాయల విత్తనాలను 50 శాతం రాయితీతో ఒక హెక్టారుకు మూడు వేల చొప్పున రెండు హెక్టార్ల వరకు రాయితీ ఇస్తారు
2. ఉల్లి విత్తనాలు 75 శాతం రాయితీతో రెండు ఎకరాలవరకు అందిస్తారు
3. ఆలుగడ్డ విత్తనాలు 25 శాతం రాయితీతో ఒక ఎకరాకు అయిదు వేల చొప్పున అయిదు ఎకరాలవరకు రాయితీతో అందించడం జరుగుతుంది
4. కూరగాయల ప్లగ్గింగ్ నారు 50 శాతం రాయితీతో ఒక మొక్కకు 1.80 పైసల చొప్పున గరిష్టంగా 10 వేల మొక్కలకు రాయితీ అందిస్తారు
5. కూరగాయల మినీ కిట్స్ 90 శాతం రాయితీతో ఒక కిట్టుకు 90 చొప్పున ప్రతి రైతుకు రెండు కిట్టులను అందించడం జరుగుతుంది
6. శాశ్వత పందిల్లు కొరకు ఒక హెక్టారుకు 50 శాతం రాయితీతో 2.50 లక్షలవరకు సబ్సిడీ అందిస్తారు
7. ప్లాస్టిక్ క్రేట్స్ కొనుగోలు కోసం ఒకొక్క క్రేట్ కు 120 చొప్పున గరిష్టంగా ఒక రైతుకు 40 ప్లాస్టిక్ క్రేట్స్ కు సబ్సిడీ అందిస్తారు
8. తాజా కూరగాయలు అమ్మే వాహనాలు కొనుగోలు కొరకు 50 శాతం రాయితీతో ఒక వాహనానికి రెండులక్షల చొప్పున అందిస్తారు
9. 100 శాతం రాయితీతో 10 లక్షల విలువతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది

**నూనె గింజలు – ఆయిల్ పామ్ జాతీయ మిషన్**

ఖమ్మం, నల్గొండ జిల్లాలలో ఆయిల్ పామ్ పంట ప్రోత్సాహానికి మొక్కలతో పాటు నాలుగేండ్ల పాటు నిర్వహణ అంతర పంటల సాగుపైన ప్రభుత్వం రాయితీని ఇస్తుంది. పనిముట్లకు వాటి విలువపై 50 శాతం రాయితీ ఇస్తూ ప్రోత్సహిస్తుంది

రాయితీ వివరాలు

1. మొక్కల సరఫరా 85 శాతం రాయితీతో ఒక హెక్టారుకు 8 వేల చొప్పున పరిమితి లేకుండా ఎన్ని హెక్టారుల వరకైన సబ్సిడీ పైన మొక్కలను అందిస్తారు
2. తోటల నిర్వహణ– 50 శాతం రాయితీతో ఒక హెక్టారుకు 4000 చొప్పున మొదటి నాలుగేళ్ళు నిధులు ఇస్తారు
3. బిందు సేద్యం పరికరాలు– ఒక హెక్టారుకు 23200 చొప్పున ఇస్తారు, డీజిల్ పంపు సెట్లు– 50 శాతం రాయితీతో ఒక పంపు సెట్టుకు 15 వేల వరకు ఇస్తారు
4. బోరు వెల్స్ కోసం 50 శాతం రాయితీతో ఒక్క బోరు వెల్ కోసం 25 వేల వరకు ఇస్తారు
5. అంతర పంటల కోసం 50 శాతం రాయితీతో ఒక హెక్టారుకు మూడు వేల వరకు ఇస్తారు
6. పనిముట్లు 50 శాతం రాయితీతో కట్టర్, గెల కొరకు వైపుమేషిన్, చఫ్, కట్టర్, నిచ్చెన, హర్వేస్టర్ సరఫరా చేస్తారు

ఇతర సమాచారం మరియు వివరాలకొరకు మీ దగ్గరలోని మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ ను లేదా అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ను సంప్రదించగలరు

**యలవర్తి నాగరాజు,**
పి.హెచ్.డి స్కాలర్, వ్యవసాయ కళాశాల,




# ప్రస్తుత తరుణంలో మెరుగైన ఫలితాలను అందిస్తున్న నూతన వరి వంగడం

ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్ల వలన ఇప్పుడు ప్రతి ఒక్కరు సన్న బియ్యం ఇష్టపడుతున్నారు. సన్న వరి రకాలలో ఇంతవరకు బి.పి.టి. 5204 రకాన్ని మించిన రకం మరొక్కటి లేదు. అయితే ఈ మధ్య కాలంలో అందుబాటులోకి వచ్చిన సరికొత్త రకం ఆర్.ఎన్.ఆర్-15048 రకం క్షేత్రస్థాయిలో రైతులకు సత్ఫలితాలను అందిస్తుంది. మిగిలిన అన్ని వరి రకాలతో పోలిస్తే దానిలో పండి పదార్థాల శాతం తక్కువగా ఉండటంతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది మంచి ఆహారం అని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఈ వరి వంగడం ఇప్పటికే రైతుల ఆదారణ పొందింది. తెలుగు రాష్ట్రలలో ఖరీఫ్, రబీ పంట కాలలలో సుమారు 80 లక్షల ఎకరాలలో వరి పంటను సాగుచేస్తున్నారు. గత దశాబ్దాల కాలంగా వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల వలన పంటకాలం ముందుకు జరుగుతోంది. గతంలో ఖరీఫ్ సీజన్‌కు అనుగుణంగా మే,జూన్ నెలల్లో నారును పోసి జులై నెలల్లో నాట్లు వేసేవారు కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సెప్టెంబర్ మొదటివారం వరకు నాట్లు వేయవలసిన అగత్యం చోటు చేసుకుంది. దీనికి తోడు పంట కీలక సమయాల్లో నీటి ఎద్దడి పరిస్థితులు దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక వరి రకాల సాగుతో రైతుకి సమస్యలు పెరిగిపోయాయి. దీనితో శాస్త్రవేత్తలు ఖరీఫ్, రబీ సీజనుకు అనువుగా తక్కువ కాలంలో పంట చేతికి వచ్చి సల్పకాలిక రకాలను రూపొంధించడానికి కృషి చేస్తున్నారు. మార్కెట్‌లో ఉన్న సన్న బియ్యం డిమాండ్‌కి అనువైన రకాలను అభివృద్ధి చేయడానికి శ్రీకారం చుట్టారు. ఈ మధ్య కాలంలో విడుదలైన వరి రకం ఆర్.ఎన్.ఆర్. -15048 రైతులను అమితంగా ఆకట్టుకుంది. విడుదలకు ముందే సంచలనాలకు కేంద్ర బిందువుగా నిలిచింది. మిగిలిన అన్ని వరి రకాల కంటే గింజ సైజు సన్నగా ఉండి పండి పదార్థాల శాతం తక్కువగా ఉండటంతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచి ఆహారమని శాస్త్రవేత్తలు పరిశోధనల ద్వారా తెలియచేస్తున్నారు. 2016వ సంవత్సరంలో పరిశోధనలు పూర్తి చేసుకున్న రైతుల క్షేత్రాలలో మూడవ దశలో ఉన్న ఈ రకం సాగు తెలుగు రాష్ట్రలలో లక్ష ఎకరాలకు పైగా విస్తరించింది. దీనితో పాటు మరికొన్ని సరికొత్త వరి వంగడాలను అభివృద్ధి చేసే పయనంలో శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. ఖరీఫ్, రబీ కాలాలకు అనువైన ఈ రకం మిగిలిన వరి కాలాలలకు ప్రత్యామ్యయంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులలో వరిసాగులో రైతులు ఎదురుకొంటున్న సమస్యలకు పరిష్కారంగా నిలుస్తుదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆర్.ఎన్.ఆర్- 15048 సాగుబడిలోనూ, పలచలోనూ వినియోగదారుడు ఇష్టపడేలా ఉంది. ఖరీఫ్ మరియు రబీ కాలాల్లో పండించడానికి అనుగుణంగా రైతులకు కూడా స్వల్పకాలంలో పంట కోతకు రావడం వలన రైతులకు ఈ వరి రకం అతి చేరువైంది. పిండి పదార్థాలు తక్కువగా ఉండటంతో మధుమేహ వ్యాధిగ్రస్తులకు వరంగా మారింది. ఆర్.ఎన్ఆర్.-15048 రకాన్ని జె.జి.ఎల్-3855,



ఎమ్.టి.యు-1010 రకాలతో సంకర పరచి రూపొందించారు. దీనిలో ఎమ్.టి.యు-1010 రకాన్ని స్త్రీ మొక్కగా, జె.జి.ఎల్-3855 పురుష మొక్కగా తీసుకొని సంవత్సరాల పరిశోధనల తరువాత ఆశించినటువంటి లక్షణాలతో ఈ వరి రకాన్ని రూపొంధించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వరి రకాలలో పిండి పదార్థాలు 55% కన్నా ఎక్కువగా ఉన్నాయి. మధుమేమ వ్యాధిగ్రస్థులకు ఇది చేటు కలిగించే పరిణామం ఈ విధమైన అన్నం తినడం వలన రక్తంలో గ్లూకోజ్ పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తడానికి అవకాశం ఉంది.

ఈ నూతన వరి వంగడంలో పిండి పదార్థాల శాతం తగ్గడంతో పాటు ప్రోటీన్లు 5 శాతం ఎక్కువగా ఉన్నట్లు



నిర్ధారించారు. బియ్యంలో పిండిపదార్థాల శాతం ఇతర వంగడాలలో 70 నుండి 80 శాతం వరకు ఉంటుంది. కాని ఆర్.ఎన్ఆర్.-15048 వరి రకం లో పిండి పదార్థాల శాతం 51 ఉంటుంది. ఈ కొత్త వంగడం 100సె.మీ ఎత్తు వరకు పెరుగుతుంది. ఎత్తు పెరిగే రకాలు గాలులకు పడిపోయే ప్రమాదం ఉంది. కనుక దీనిని అధిగమించడానికి యాజమాన్యంలో మెలుకువలు పాటించాలి. సన్నరకం బియ్యం ఉత్పత్తి జరిగి మరియు మార్కెట్‌లో మద్దత్తు ధర పెరగటం వలన రైతులకు ఈ రకం వరి వంగడాన్ని సాగుచేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. 125 రోజులు పంటకాలం కలిగి ఉండి, అగ్గి తెగుల్లను సమర్థవంతంగా తట్టుకొని రైతులను అమితంగా ఆకట్టుకుంది. ఖరీఫ్‌లో ఆలస్యంగా నాట్లు వేసుకునే ప్రాంతాలలో జులై-15 తరువాత ఈ రకాన్ని నాట్లుగా వేయవచ్చు. నూక శాతం తక్కువగా ఉండటంతో పాటు బియ్యం ఉత్పత్తి అధికంగా ఉంటుంది. తక్కువ పోషకాలను తీసుకుని ఎక్కువ దిగుబడి అందించడం ఈ రకం యొక్క ప్రత్యేకత. ఎదవరి, డ్రయసీడ్ మరియు ఆరుతడి వరి మొదటగు అన్ని రకాల వరి సాగు పద్దతులలోనూ సులభంగా ఇమిడిపోయే ఈ రకానికి నీటి అవసరం కూడా తక్కువ ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్ ధర 75 కిలోల బస్తాకి 1500 నుండి 1600 రూపాయలు వరకు ధర పలుకుతుంది.


**బి.ప్రసన్న కుమార్**
**పి.హెచ్.డి స్కాలర్,**
**మైక్రోబయాలజీ విభాగం**



# పంట చిన్న లాభంలో మిన్న

తక్కువ నీరు.. శ్రమకుతగ్గ ఆదాయం.. ఆరుగాలం కష్టపడాల్సిన అవసరం లేకుండా దాదాపు 45 రోజుల్లోనే కొత్తిమీర సాగుతో అన్నదాతలు అధిక లాభాలు గడిస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత పదేళ్ల నుంచి వర్షాలు సమృద్ధిగా పడటంలేదు. దీంతో రైతన్నలు ఆరుతడి పంటలపైనే మక్కువ చూపుతున్నారు. తక్కువ విస్తీర్ణంలో పంటను సాగుచేసి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

మంచాల మండలం జాపాల, అస్మత్‌పూర్‌తో పాటు ఆరుట్ల గ్రామాల్లో కొత్తిమీర సాగు ఎక్కువగా ఉన్నది. హైదరాబాద్ నగరానికి ముప్పై కిలోమీటర్ల దూరంలో ఉన్న మంచాల మండలం నుంచి తాజా ఆకుకూరలను నగరానికి తరలించేందుకు రవాణా సౌకర్యం ఉన్నది. దీంతో రైతే మార్కెట్‌లో తన పంటను నేరుగా అమ్ముకొని అధిక లాభాలను పొందుతున్నారు. మంచాల మండలంలో ప్రతి రైతుకు సుమారు రెండు నుంచి ఐదెకరాల భూమి ఉన్నది.

బోరుబావుల్లో నీరు తక్కువగా ఉండటం, వరి సాగుచేస్తే ఐదు నెలల వరకు పంటకోసం ఎదురుచూసి అప్పుల పాలు కావడమే కాకుండా పంటచేతికి వచ్చే వరకు కూడా రైతులకు నమ్మకం లేదు. అందువల్ల కొద్దిపాటి నీటితో తక్కువ విస్తీర్ణంలో కొత్తిమీరను సాగుచేస్తున్నా రు. జాపాల, అస్మత్‌పూర్ గ్రామాల్లో పది గుంటల భూమిలో చిన్నచిన్న మడులు ఏర్పాటు చేసుకొని పంటను సాగు చేస్తున్నారు.

ఈ పంట సుమారు 45 రోజులకు కోతకు వస్తుంది. కొత్తిమీర కోతకు వచ్చిన నాటి నుంచి ప్రతిరోజూ రైతులు కొత్తిమీరను తెంపి చిన్నచిన్న కట్టలు కట్టుకొని మార్కెట్‌లో విక్రయిస్తారు. కొత్తిమీర సాగుకు నాలుగు రోజులకోసారి నీటిని అందించాలి. ఇతర పంటలకైతే రోజు తప్పించి రోజు నీటిని అందివ్వాలి. మార్కెట్‌లో సుగంధాన్ని వెదజల్లే తాజా కొత్తిమీరకు డిమాండ్ ఉంటుంది. ఎప్పటికప్పుడు మార్కెట్‌లో ఎంత విక్రయించాలో అంతవరకే రైతులు కొత్తిమీరను తీసుకుపోవడం వల్ల నష్టముండదు. రైతుల వద్దకే కొనుగోలు చేసేవారు వస్తారు. దీంతో గంట లోపల పంటను అమ్ముకొని రైతులు ఇంటికి చేరుకుంటున్నారు. కొత్తిమీర సాగు తక్కువ విస్తీర్ణంలో వేయడంతో కూడా రైతులకు ఈ పంట కలిసివస్తుంది.

కొత్తిమీర చేతికొచ్చే వరకు అందులో గడ్డి పెరుగకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు కొత్తిమీరలో కలుపున్నైట్లైతే దానిని తొలిగించాలి. సాగు కోసం రైతులు శ్రమ ఎక్కువైనా ఆ మేరకు లాభాలు కూడా అధికంగా ఉండటంతో కొత్తిమీరను సాగు చేస్తున్నారు. జాపాల, అస్మత్‌పూర్, ఆరుట్ల, మంచాల గ్రామాల్లో నుంచి ఒక్కో రైతు వెయ్యి నుంచి ఐదువేల కొత్తిమీర కట్టలను మార్కెట్‌కు తీసుకవెళ్తున్నారు. కొత్తిమీర సీజన్‌లో రూపాయికి ఒక్కకట్ట, సీజన్ లేనప్పుడు రూపాయికి రెండులేదా మూడు కట్టలు విక్రయించినా తమకు నష్టం లేదని రైతులు చెబుతున్నారు.

ఇరువై గుంటల పొలంలో ముప్పైవేల రూపాయలు ఖర్చయితే లాభం రెండింతలు లాభం ఉంటుంది. రెండువేల కొత్తిమీర కట్టలను నగరంలోని ఎస్ఆర్‌నగర్, రైతుబజార్, మాదన్నపేట్ మండిల్లో విక్రయించిన తర్వాత తమకు ఖర్చులన్ని పోగా 1500 రూపాయలు మిగులుతున్నాయనే ఆనందం రైతుల్లో కనిపిస్తున్నది. ఎకరం భూమి ఉన్న రైతులు కొత్తిమీర ఇరువై గుంటల్లో సాగుచేస్తారు.

ఇది చేతికందే దశలో మరో ఇరువై గుంటల్లో కొత్తిమీరను సాగు చేస్తారు. దీనివల్ల నలభై ఐదు రోజులకోసారి మార్కెట్‌లోకి విక్రయించేందుకు సులువుగా ఉంటుంది. కొత్తిమీరను జంతువులు తినవు. కాబట్టి అటవీ ప్రాంతంలో కూడా కొత్తిమీరను సాగు చేసుకోవచ్చు.

–కోటప్ప, మంచాల






# సైబర్ నేరగాళ్ళతో జర భద్రం

సైబర్ నేరం అనేది ఆన్‌లైన్‌లో జరిగే నేరం, మోసం ఇంటర్ నెట్ ఆధారంగా జరిగే మోసాలను సైబర్ నేరాలుగా పరిగణిస్తారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రపంచీకరణ వ్యాప్తి చెందుతున్న కొద్దీ ప్రపంచ వ్యాప్తంగా సైబర్ క్రైమ్ ముప్పు పెరుగుతూ ఉంది. అయితే వీటిని అరికట్టడానికి అనేక కొత్త సాఫ్ట్‌వేర్‌లను రూపొందిస్తున్నప్పటికీ ప్రయోజనం మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. కొందరు వ్యక్తులు లేదా సంస్థలు ఈ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకొని ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీయడమే కాక ముఖ్యంగా ప్రభుత్వ రక్షణ వ్యవస్థకు, పాలనకు సంబంధించిన వివరాలను రాబట్టడానికి ఉపయోగిస్తున్నారు. సైబర్ నేరగాళ్ళు వివిధ రకాలుగా మీ యొక్క డేటాను దొంగలిస్తుంటారు. వాటిలో కొన్ని

**1. హ్యాకింగ్ :-**

సరళంగా చెప్పాలంటే హ్యాంకింగ్ అనేది మీ అనుమతి లేకుండా మీ కంప్యూటర్ సిస్టమ్‌ను తన ఆధీనంలోకి తీసుకోవడం. వీరినే హ్యాకర్స్ (హ్యాకింగ్ చేస్తున్న వ్యక్తులు) అని అంటారు.

**2. వైరస్ వ్యాప్తి :-**

మీ యొక్క సిస్టమ్‌లోని డేటాను లేదా ఫైళ్ళను వివిధ వైరస్‌ల ద్వారా పాడుచేయడం జరుగుతుంది. దీని ఫలితంగా మీ యొక్క డేటా అంతా మాయమౌతుంది.

**3. వెబ్ జాకింగ్ :-**

సైబర్ నేరగాళ్ళు ఈ పద్దతిలో మీ యొక్క వెబ్‌సైట్ కంటెంట్‌ను పూర్తిగా మార్చేస్తుంటారు. లేదా మీ వెబ్‌సైట్‌కు బదులు వెరొక్క పేజీని పెట్టవచ్చు, లేదా మళ్ళించవచ్చు. అంతతే కాక మీ వెబ్‌పేజీ ద్వారా తమ సొంత కార్యక్రమాల కోసం ఉపయోగించుకోవచ్చు.

పై విధమైన పద్దతులతో పాటు ఇంకా అనేక రూపాల్లో సైబర్ నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతూనే ఉన్నారు. దీని కోసం ప్రభుత్వం, కంప్యూటర్ సంస్థలు, కంపెనీల కొన్ని రకాల వెబ్‌సైట్‌లను నియంత్రించడంతో పాటు కంప్యూటర్ నెట్‌వర్క్ కలిగిన ప్రజలను పలు రకాలుగా అప్రమత్తం చేస్తున్నారు. దీన్ని కూడా ఒక రకమైన తీవ్రవాదముగా పరిగణించడం వల్ల దీన్ని అరికట్టడానికి అనేక చర్యలను ప్రభుత్వం తీసుకుంటూనే ఉంది. అయితే కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ఉపయోగించే ప్రతి ఒక్కరు కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మనల్ని మనం రక్షించుకోగలుగుతాము.

**1. కష్టతరమైన పాస్వర్డ్‌లను ఉపయోగించడం :-**

వేరు వేరు సైట్లలో మీ పాస్వర్డ్‌లను పునరావృతం చేయకుండా అదే విధంగా మీ యొక్క పాస్వర్డ్‌లను క్రమం తప్పకుండా మార్చుకోవడం పాస్వర్డ్‌లలో అక్షరాలు, సంఖ్యలు, చిహ్నాలు ఉపయోగించుకోవాలి.

**2. సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసుకోవడం :-**

ఇది చాలి ముఖ్యమైనది కంపెనీ ప్రవేశపెట్టిన నూతన సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసుకొవడం దీని ద్వారా సిస్టమ్‌ను సైబర్ క్రైమ్ నుండి కాపాడుకోవచ్చు.

**3. సోషల్ మీడియా :-**

సోషల్ మీడియాలో మీ వ్యక్తిగత సమాచారం పొందుపర్చుకొని ఆ సమాచారాన్ని లాక్ చేసి ఉంచండి.

ఈ విధంగా కంప్యూటర్‌ను ఉపయోగించి ప్రతి ఒక్కరు కొన్ని కొన్ని ప్రాథమిక జాగ్రత్తలను పాటించినట్లైతే కొంత వరకు సైబర్ నేరగాళ్ళ నుండి రక్షించబడుతాము.

**శ్రీ ఇ.ఆర్. బి. నరేంద్రనాథ్ రావు**
జాయింట్ డైరెక్టర్, టి.ఎస్.ఐ.ఆర్.డి.






# సమన్వయముతోనే సమగ్ర ప్రణాళికల రూపకల్పన

కేంద్రంలో ఇరవై మంది కూర్చొని శాసించే పద్ధతి అసలైన ప్రజాస్వామ్యం కాదు, ప్రతీ గ్రామంలోని ప్రజలు దిగువ స్థాయి నుంచి నడిపిదే అసలైన ప్రజాస్వామ్యం అని మహాత్మాగాంధీ వెలిబుచ్చినట్లు గ్రామంలోని గ్రామ పంచాయతీలు నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీకలుగా వెలుగొంది గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలని గాంధీజీ కలలుగన్నారు. దేశంలోని అట్టడుగున,గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీలు స్థానిక ప్రభుత్వాలుగా విలసిల్లడానికి రాజ్యాంగ రక్షారేకులు కల్పించబడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం,1994 తేది:30.05.1994 నుండి అమలులోకి వచ్చింది.బల్వంత్ రాయ్ కమిటీ సిఫార్సుల మేరకు 1959 సం॥రంలో దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థలోని లోపాలను సరిదిద్ది,నిపుణులతో చర్చించి నూతన పంచాయతీ రాజ్ చట్టమును రూపకల్పన చేయడం జరిగింది. తెలంగాణలో రూపొందించుకున్న పంచాయతీ రాజ్ చట్టము-2018 తేది: 29.03.2018న శాసనసభలో బిల్లు ఆమోదించబడి,తేది: 30.3.2018 న గెజిట్‌లో ప్రచురించబడి, తేది: 18.04.2018 నుండి అమలులోనికి వచ్చింది.ఇలా అమలులోనికి వచ్చిన నూతన పంచాయతీ రాజ్ చట్టము-2018 లో భాగములు-9, అధ్యాయములు-10,సెక్షన్‌లు 297 మరియు షెడ్యూల్స్-8 కలవు. కానీ తెలంగాణ పంచాయతీరాజ్ చట్టము-2018 లో గత చట్టములో వలె కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా పల్లెల సుస్థిర అభివృద్ధి ధ్యేయంగా,ఉత్తమగ్రామాలుగా రూపుదిద్దడానికి హరితహారములో మొక్కల సంరక్షణ,ఘన,ద్రవ్య వ్యర్థాల నిర్వహణ వంటి వాటికి చోటు కల్పిస్తూ చట్టాన్ని రూపొందించి,అమలు పరచడం జరుగుతున్నది.

దేశములో 2,55,576 గ్రామ పంచాయతీలు, 6,354 బ్లాక్ పంచాయతీలు మరియు 617 జిల్లా పంచాయతీలు కలవు. దేశములో 2,62,547 పంచాయతీరాజ్ సంస్థలు(గ్రామ పంచాయతీలు,బ్లాక్ మరియు జిల్లా పంచాయతీలు) కలవు.ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులు 31 లక్షలు కాగా ఎన్నిక కాబడిన మహిళా ప్రజా ప్రతినిధులు 14.39 లక్షలు కలరు.ఇలా దేశంలో పంచాయతీరాజ్ సంస్థలలో పెద్ద ఎత్తున ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిదులతో ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతిబింబిస్తున్నది. లక్షాలాదిగా ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులను గ్రామ పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములను చేసి,సుస్థిరాభివృద్ధిని సాధించడానికి ప్రభుత్వాలు ప్రజాప్రతినిధుల సమన్వయముతో అనేక కార్యక్రమాలు చేపట్టి గ్రామాలలో పేదరికాన్ని రూపుమాపి సామాజిక,ఆర్థిక న్యాయాన్ని సాధించాలని కృషి చేస్తున్నాయి.దేశములో మూడంచెల స్థానిక సంస్థల ఏర్పాటుతో ఆర్థిక వికేంద్రీకరణ జరిగి తద్వారా సామాజిక న్యాయం సిద్ధించాలని,స్థానిక సంస్థలు ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి చిరునామాలుగా విలసిల్లాలని 29 అంశాలను బదలాయించాలని ప్రతిపాదించడం జరిగింది.కానీ కొన్ని రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్తిగా అధికారాలు బదలాయించబడినాయి. కానీ కొన్ని రాష్ట్రాలలో పాక్షికంగా,కొన్నింటిలో నామమాత్రంగా అదికారాలు బదలాయించబడి అధికార వికేంద్రీకరణ అసంపూర్తిగా ఉన్నది.

అయినా గతములో వలె కాకుండా గ్రామములో ప్రజలే తమ సమస్యలను గుర్తించి,ప్రణాళికలు రచించుకుని ప్రణాళికబద్ధంగాఅభివృద్ధిలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ సమగ్ర అభివృద్ధికి దోహదపడడం జరుగుతున్నది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల భాగస్వామ్యంను పెంపొందించడానికి విరివిగా కృషి చేస్తున్నాయి.అంతేకాకుండా గ్రామ ప్రణాళికలో ప్రజల భాగస్వామ్యం పెరగడం వల్ల జవాబు దారీతనము పెరిగి,నిధుల సక్రమ వినియోగము పెరగడం, ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం,గ్రామ పంచాయతీల పట్ల ప్రజల నమ్మకము కలిగించేలా పలు ఉపయోగాలతో ప్రణాళికల రూపకల్పన గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ వేదికలు రూపొందించడం జరుగుతున్నది.రాజ్యాంగములోని ఆర్టికల్ 243 జి ప్రకారం గ్రామ పంచాయతీలు తమ పరిధిలోని ప్రజల ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయసాధన కోసం తప్పనిసరిగా గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలి.ప్రజా భాగస్వామ్య పద్ధతిలో రాజ్యాంగములోని 11 వ షెడ్యూల్‌లో చేర్చబడిన 29 అంశాలకుసంబంధించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన పథకాలను సమన్వయం చేసుకుని, విస్తారమైన గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారుచేయబడాలి. జాతీయ ప్రాముఖ్యం గల అంశమైన మార్పు అను కేంద్ర పథకమును సమర్ధవంతముగా అమలు చేయుటలో గ్రామ పంచాయతీలు అర్దవంతమైన పాత్ర పోషించాల్సి ఉంటుంది. ప్రజా అంచనాలు అనే నినాదాన్ని అక్టోబర్ 2 నుండి డిశంబర్ 31 వరకు సబ్ కీ యోజనా సబ్ కా వికాస్ ( అందరిచే ప్రణాళిక అందరి అభివృద్ధి ) ప్రచార ము చేయుట ద్వాఅర ప్రతీ గ్రామ పంచాయతీలో దానిని అమలు చేయాలి.అందుకు గాను 2019 -20 సం॥రానికి గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడానికి నిర్దిష్టమైన గ్రామసభలు నిర్వహించాలి.ఈ ప్రచారములో పంచాయతీరాజ్ సంస్థలు మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయముతో,నిర్దిష్ట కార్యాచరణతో గ్రామాభివృద్ధి ప్రణాళికలు తయారుచేయాలి.అంతేకాకుండా అన్ని గ్రామ పంచాయతీలలో మిషన్ అంత్యోదయ పథకమునకు సంబంధించిన సమాచారమును సేకరించి,రూపొందించబడిన యాప్ యందు సమాచారాన్ని నమోదు చేయాలి. ప్రస్తుతము తెలంగాణ రాష్ట్రములో 12,751 పంచాయతీలకు గాను 1622 గ్రామపంచాయతీలలో మాత్రమే మిషన్ అంత్యోదయ సమాచారము సేకరించి ఆప్‌లో నమోదు చేయడం జరిగింది.

ప్రజాప్రణాళిక ప్రచారములో భాగంగా గ్రామాభివృద్ధి కొరకు ప్రణాళికలు తయారు చేయడం,అన్ని శాఖల సమన్వయంతో గ్రామసభ నిర్వహించడం,ఘనమైన ప్రజాసమాచార ఉద్యమం నిర్వహించడం,ఆమోదించబడిన గ్రామాభివృద్ధి ప్రణాళిక వివరాలను ప్లాన్‌ప్లస్ నందు నమోదు చేయుట,మరియు ప్రచార ఉద్యమం కొరకు ప్రత్యేకించిన పోర్టల్ వివరాలు,ఫోటోలు అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది.అంతే కాకుండా మిషన్ అంత్యోదయ సమాచారము సేకరించడం, ప్రజా సమాచార పటమును తయారు చేయడం,గ్రామసమాఖ్య వారీగా పేదరిక నిర్మూలన ప్రణాళిక 2019-20 సం॥రంనకు తయారు చేసి గ్రామసభలో ప్రవేశపెట్టి ఆమోదింపచేయుట లాంటి ముఖ్యమైన కార్యకలాపాలతో ప్రజాప్రణాళిక తయారీ కార్యక్రమమును సామాజిక ఉద్యమంగా చేపట్టవలసి ఉంటుంది. తద్వారా గ్రామములోని ప్రజలు గ్రామాభివృద్ధిలో ప్రత్యక్షంగా,పరోక్షంగా పాల్గనేలా చేసి,జవాబుదారీతనాన్ని పెంపొందించడము తద్వారా సుస్థిర,సత్వర అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుంది.అందుకు గాను ప్రజలు,వివిధ శాఖల భాగస్వామ్యంతో ప్రణాళికలు తయారు చేయవలసి ఉంటుంది. భాగస్వామ్య ప్రణాళిక వలన పలు ఉపయోగాలతో పాటు,పలు లోపాలు కలవు. భాగస్వామ్య ప్రణాళిక అనగా ప్రజలు ఆర్థిక,సామాజిక,సాంస్కృతిక మరియు రాజకీయ నిర్ణయాలలో పాలుపంచుకోవడం. అదే విధంగా ప్రాధాన్యతను నిర్ణయించడంలో, పాలసీ రూపకల్పనలో,వనరుల కేటాయింపులో ,పబ్లిక్ వస్తువులు,సేవలను అందించడంలో భాగస్వామ్య పక్షాలను ప్రభావితం చేయడం మరియు అమలులో భాగస్వాములను చేసే విధానము భాగస్వామ్య ప్రణాళిక. భాగస్వామ్య ప్రణాళిక వలన పలు ఉపయోగాలు కలవు.అవి డిమాండ్ రెస్పాన్స్ అప్రోచ్ - లబ్దిదారులు సహాయం కొరకు అడగడం, కమ్యూనిటీ మొబిలైజేషన్, నిజమైన అవసరాలు గుర్తించుట, యాజమాన్యాన్ని పెంపొందించడం, అవగాహన, భాగస్వాములను చేయడం, సమగ్ర ప్రాజెక్టును రూపొందించడం, నిర్ణయాలు తీసుకోవడంలో కమ్యూనిటీ సాధికారత, ప్రోత్సాహం, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టును రూపొందించుట, వనరులు, ఆలోచనలు, భాధ్యతలను పంచుకొనుట,

విశ్వసనీయతను పెంచుతుంది, ఎక్కువ మందిని ప్రణాళికలో భాగస్వాములను చేయుట మరియు అవాంతరాలను అధిగమించుట లాంటి పలు ప్రయోజనాలు ఉండడంతో ప్రణాళికల రూపకల్పనలో భాగస్వామ్య విధానాన్ని పాటించుటకు ప్రోత్సహించడము జరుగుతుంది. కానీ భాగస్వామ్య ప్రణాళికలో పలు ఇబ్బందులు కూడా కలవు. అవి చాలా కాలము పడుతుంది, అనుభవజ్ఞుల సలహాలను సభ్యులు ఒప్పుకోరు, కమ్యూనిటీ సభ్యులకు, సంస్థలకు చాలా అవగాహన అవసరము, మొత్తం ప్రాసెస్‌ను అంతా ఒక్కరే పాడు చేసే అవకాశముంది, నిజమైన వారిని భాగస్వాములను చేయడం కష్టతరము, భాగస్వామ్య ప్రణాళిక సహనము, కమిట్‌మెంట్ తో కూడుకొన్నది, కాంప్లెక్సు మరియు కాంప్లికేటేడ్, చాలా మానవ వనరులు అవసరము, ఆర్థికపరంగా కష్టతరమైనది, బలమైన నాయకుడు అవసరము, అన్ని రకాల కమ్యూనిటీ ప్రజలను ఒకే వేదికపైకి తేవడం కష్టతరము, నిర్ణయం కష్టతరముగా ఉంటుంది ఇలా పలు లోపాలు ఉన్నప్పటికీ గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యముతో ప్రణాళికలు రూపకల్పన చేస్తేనే అన్ని వర్గాల వారి సమస్యలు ప్రణాళికలు పొందుపరిచే అవకాశము ఉంటుంది తద్వారా ప్రజల సమగ్రాభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుంది.

గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో పలు శాఖల తో పాటు ఆయా శాఖలు ఉద్యోగుల సమన్వయము కీలకము లేకపోతే సమన్వయ లేమితో ప్రణాళిక రూపకల్పన ప్రజాసమస్యలను సమగ్రంగా గుర్తించకపోవడం తద్వారా ప్రణాళిక అసమగ్రంగా ఉండే అవకాశముంటుంది. అందుకుగాను రాజ్యాంగములో పొందుపరచబడిన 29 అంశాలకు సంబందించిన 18 శాఖల సమన్వయముతో ప్రణాళికలను రూపొందించవలసి ఉంటుంది. అవి పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ,వ్యవసాయము & రైతులసంక్షేమము శాఖ, పశువుల&డైరీ&ఫిషరీస్ శాఖ, ఎన్విరాన్‌మెంట్, ఫారెస్ట్&వాతావరణ మార్పులుశాఖ, సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల శాఖ, త్రాగునీరు మరియు పారిశుధ్యము శాఖ, పాఠశాల విద్య & అక్షరాస్యత శాఖ, ఆరోగ్యము & కుటుంబ సంక్షేమము శాఖ, మహిళా& శిశు అభివృద్ధి శాఖ, ఆహారము & ప్రజా పంపిణీ శాఖ, సంస్కృతి శాఖ, ఆర్థిక సేవలు శాఖ, భూవనరులు శాఖ, విద్యుత్‌శాఖ, పెట్రోలియం & సహజ గ్యాస్ శాఖ, నవ & పునరుత్పాదక ఎనర్జీ శాఖ, స్కిల్ డెవలప్‌మెంట్& ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ, మరియు గిరిజన వ్యవహారాలు& సామాజిక న్యాయం మరియు సాధికారతాశాఖల సమన్వయము తో గ్రామ సుస్థిర, సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించవలసి ఉంటుంది. అంతే కాకుండా తెలంగాన పంచాయతీ రాజ్ చట్టము, 2018 సెక్షన్ 127 ప్రకారము గ్రామ పంచాయతీకి అన్ని శాఖల గ్రామస్థాయి ఉద్యోగుల నుండి సమాచారమును తెప్పించుకునే అధికారము కలదు. గ్రామాభివృద్ధిలో అన్ని శాఖల గ్రామస్థాయి ఉద్యోగులు గ్రామపంచాయతీకి సహకరించవలసి ఉంటుంది. గ్రామపంచాయతీల సమగ్రాభివృద్ధికి గ్రామ ప్రజల భాగస్వామ్యం తో పాటు, గ్రామ స్థాయి ఉద్యోగుల సమన్వయము ఎంతో అవసరము. లేకపోతే పరిపూర్ణమైన గ్రామప్రణాళికలను తయారుచేసుకోలేము. గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో అన్ని శాఖల సమన్వయముతో పాటు ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా సంబందిత గ్రామసభకు హాజరయి తమ తమ శాఖ ద్వారా గతములో గ్రామములో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరములు,ప్రస్తుతము అమలు పరచబడుతున్న కార్యక్రమాల వివరములు మరియు రాబోయే సంగ॥రానికి చేపట్టబోవు కార్యక్రమాల వివరములను సమర్పించవలసి ఉంటుంది. తద్వారా అన్ని శాఖల వివరములతో సమగ్రమైన ప్రణాళిక రూపకల్పన చేసే ఆస్కారముంటుంది. ప్రజా ప్రణాళిక రూపకల్పనలో సంబంధిత గ్రామ పంచాయతీకి కేటాయించ బడిన ఫెసిలిటేటర్ ముఖ్య భూమికను పోషించాల్సి ఉంటుంది. అంతేకాకుండా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి కూడా కీలక పాత్రను పోషించి గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనను సమర్ధవంతంగా పూర్తి చేస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయలోపం లేకుండా ప్రణాళికల రూపకల్పనను ప్రజా ఉద్యమంగా మలచడంలో కీలకభూమికను పోషించాల్సి ఉంటుంది.

**ఎ.శ్యామ్ కుమార్,**
విస్తరణాధికారి(పి.ఆర్&ఆర్.డి),
భీమదేవరపల్లి మండలం, జి.వరంగల్(అర్బన్).

# భారత రాజ్యాంగము - అవగాహన



సమాజంలో బలంగా ఉంటూ, వ్యాపింపగలగుతున్న ఏ అంశమైనా ప్రజలు అంగీకరిస్తున్నారు కనుకనే అలా మనగలగుతుంటుంది. అలాగే ఏ విషయమైనా బలంగా విస్తరించలేకపోతుందంటేనూ ప్రజలంతగా దానిని కోరుకోవటం లేదనే అనాలి. ఈ సూత్రమే అవినీతికీ వర్తిస్తుంది.

"నేను – నాది" నుండి "మేము – మాది" కి, "మేము – మాది" నుండి "మనము – మనది" అనే స్థాయికి మనుషులు ఎదిగినప్పుడే ఉత్తమ సమాజం ఏర్పడుతుంది.

**సత్యాన్వేషణ మండలి**

"ఒక వంక చేతులు ముడుచుకొని కూర్చుంటాం. ఎవరైనాచేస్తుంటే మాత్రం తప్పులు వెదికి అవహేళన చేస్తుంటాం. కేవలం ఈ దోషం వల్లనే ఈజాతి పతనావస్థకు చేరింది".

**స్వామి వివేకానంద**

**దేశంలోని ప్రతి వ్యక్తి, తన విధులను నిర్వర్తించడములో తప్పులు గాని, పొరపాట్లు గాని చేయనంత కాలం – దేశంలోని ఏ వ్యక్తి అతనికి చెందాల్సిన హక్కులు పొందకపోవడమన్నదే జరగదు. ఎప్పుడైనా, ఎక్కడైనా హక్కులకోసం యత్నించాల్సిన అవసరం ఏర్పడిందంటే, ఎక్కడో ఏదో రూపంలో విధి నిర్వహణలో పొరపాటు జరిగిందన్నమాటే.**

**యోగ్యమైన రాజ్యాంగము, యోగ్యులైన పౌరులు ఉన్న సమాజంలో, హక్కులు తెచ్చుకోవలసినవిగా ఉండవు. వచ్చిపడే విధంగా ఉంటాయి. ఎందుకంటే, విధులు నిర్వర్తించటం అన్న పనే హక్కులు ప్రాప్తింపచేయడం అన్న ఫలితాన్ని పుట్టిస్తుంది.**

**భారత రాజ్యాంగాన్ని కేవలం తలతో కాక, దానికి హృదయాన్ని జోడించి అధ్యయనం చేయాలి. ఎందుకంటే, అది ప్రధానంగా అందరి ఆకాంక్షల నెరవేర్పు కొరకుగా రూపొందించుకున్న ఒప్పందం కనుక.**

**నేపథ్యం**

1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ యత్నం తరువాత, క్రమక్రమంగా ఊపందుకున్న స్వాతంత్ర్య సముపార్జనా భావన, జనంలో ఆవేశాన్ని రగిలించి అనేక బలిదానాలకు దారితీసింది. ఎందరో దేశభక్తులు, ధీశాలురు పట్టుబట్టి, కలసికట్టుగా, అవిశ్రాంతంగా పోరాడిన ఫలితంగా, కట్టకడకు దేశం పరాయి దేశం నుండి విముక్తమయ్యింది. స్వాతంత్ర్యం త్వరలో రాబోతుందన్న నిజం ఊహకందిన నాటినుండే, మనదైన సామాజిక ఒడంబడికను అంటే సొంత రాజ్యాంగాన్ని రూపొందించుకోవాలన్న ఆలోచన, దీర్ఘదర్శులైన భారతీయ మేధావుల మెదళ్ళలో కదలాడుతూ వచ్చింది.

**మొత్తం ప్రపంచానికే నమూనా అనదగ్గంత వివిధత్వమున్న దేశం మనది.** అలాంటి భారత దేశానికి తగిన రీతిలో రాజ్యాంగాన్ని రూపొందించటం, అంతంతమాత్రపు సమర్థతలు కలవారో, ఒకరిద్దరో చేయగలిగే పనికాదు. చేయాల్సిందీ కాదు. ఈ పనికి మేధావిత్వమే కాక, విశాలహృదయమూ, సమభావన, విస్తృత పరిజ్ఞానమూ కల అనేకుల సమిష్టి, సమన్వయ కృషి అవసరం. ఈ అంశాన్నే ఆనాటి ఉద్యమ రథసారధులుగనున్న ముఖ్యులు అందరూ గమనించారు. కనుకనే భారత దేశం మొత్తానికి ప్రాతినిధ్యం ఉంది అనతగ్గ రీతిలో రాజ్యాంగ, శాసన నిర్మాణ సభను ఏర్పరచుకునేందుకు కృషి చేశారు. **అంతర్గతంగా వారిలో వారికి ఎన్ని భిన్నాభిప్రాయాలున్నా, దేశంలోని జనుఅందరికీ**

**ప్రయోజనం కలగాలన్న దృష్టికనబరచి నందుకు మనమంతా వారిని అభినందించాలి. అంతేకాదు వారందరిపట్లా కృతజ్ఞతాభావం కలిగి ఉండడమూ కనీస విజ్ఞత.**

**మనకొద్దు :** అవసరమా, అనవసరమా అనిగాని, తగుదునా, తగనా అనిగాని పట్టించుకోని, విమర్శకుండాల్సిన లక్షణాలు లేని, విమర్శకులు చాలామంది ఎదురవుతుంటారు మనకు. ఆ పోకడ దానికదే ఒక పెడపోకడ. మన రాజ్యాంగ నిర్మాణానికి వెనుక ఎందరు సమాజ హితైషులు, సమాజాన్ని గురించి విస్తారమైన పరిజ్ఞానము కలవారు, ముఖ్యంగా మనదేశ పరిస్థితుల గురించి సాక్షాత్తుగా ప్రగాఢమైన అవగాహన కలవారు ఎంతగా, బహుకాలం శ్రమించారో తెలియకుండా, తెలిసినా పట్టించుకోకుండా, విమర్శలు చేయ్యబూనే లేదా ఏదోఒక అభిప్రాయాన్ని లోకం ముందు పడేసి పోయేరకాన్ని చూసి జాలిపడ్డారు. మరీ శృతిమించినట్లయితే తన్ని తగలెయ్యాలి. లేదా పట్టించుకోకుండా వదిలెయ్యాలి. **ప్రియమైన పాఠకురాలా! అలా బొక్కలు వెదికేపని మనకొద్దు. అట్టివారితో వాదనా మనకొద్దు.**

ఎంతో విజ్ఞతతో, సమష్టి ప్రయోజానాకంక్షతో కొంతవరకు తమతమ వ్యక్తిగత అభిప్రాయాలను ప్రక్కనపెట్టి చేయాల్సిన ఎంతో శ్రమా అవసరమైన అట్టి రచనల్లో, మానవ తపిదాలుండే వీలుంది, లేదా కాలగతిలో ఏర్పడే పరిస్థితులకనుగుణ్యాగా అవసరమైన మార్పులూ, చేర్పులూ చేసుకోవలసి ఉంటుంది. ఆ విషయం తెలిసిన వారే కనుక **'అవసరమైన మార్పులు చేర్పులూ చేసుకోవటం మానుకోవద్దు'** అన్న సూత్రీకరణను వారే రాజ్యంగంలో పొందుపరచారు. **సమాజంపట్ల వారి అనుకంపను, సమాజ భవితవ్వం పట్ల వారుచూపిన దూరదృష్టిని మన మనోవీథుల్లో ఊహాచిత్రంగా తలచకొంటేనే శరీరం రోమాంఛితం అవుతోంది (ఒళ్ళు గగుర్పొడుస్తోంది) రాజ్యాంగ నిర్మాణలో పాలు పంచుకున్న పెద్దలారా? అందుకోండి మా వినమ్రముకైమోడ్పులు, ధన్యజీవుల మీరు మాకోసం మీరు పడ్డ శ్రమకు ఏమిచ్చి మీ రుణం తీర్చుకోగలం? మీరాశించిన బాటలో నడవటం తప్ప.**

రాజ్యాంగ నిర్మతల పట్లగాని, రాజ్యాంగం పట్లగాని చులకన భావం కనపరిచేవాళ్ళను సహించకోవడం, మనల్ని మనమే అవమాన పర్చుకోవటం. ఆ దారిన పడిన వాళ్ళను సహించేపని మనకొద్దు. మనకసలే వద్దు.

**చరిత్రకు పరిణామ క్రమంలో కొన్ని ముఖ్యఘట్టాలు**

1. 1857 తిరుగుబాటు తరువాత, ఈస్టిండియా కంపెనీ అధికారం తొలగి బ్రిటీష్ రాణి పాలన వచ్చింది.
2. 1905 బెంగాల్ విభజన తరువాత పరాయి పాలన విషయంలో భారతదేశీయుల అసహనం, ఉవ్వెత్తున ఎగసి బయటపడింది.
3. గోఖలే, నేతాజీ, తిలక్ లాంటివారు **"స్వరాజ్యం నా జన్మహక్కు" –** స్వపరిపాలనే కావాలి అంటూ ముందుకొచ్చానే. ఈ దశలో ఆంగ్లేయులు **"విభజించి పాలించు"** అన్న కుటిల నీతిని ఎంతో నేర్పుగా ప్రవేశపెట్టి అమలు చేశారు.
4. అందులో భాగంగానే సందు దొరికినప్పుడల్లా హిందూ, ముస్లింల మధ్య వేర్పాటు భావనకు విత్తనాలు చిమ్ముతూ వచ్చారు. **'మత ప్రాతిపదికన ప్రాతినిధ్యం'** అన్న పద్ధతిని ప్రవేశపెట్టారు. **భారత దేశ చరిత్రలో అదొక దుర్దినం.** ఆ విభజన విషబీజాలు మొలిచి క్రమంగా పెరిగి మహావృక్షాలై ఈ దేశ ప్రజలచేత ఎన్నో విషఫలాలను తినిపించాయి, తినిపిస్తున్నాయి ఈనాటికీ. వాటి బారిన పడినవారిలోని వారే ఈనాటికీ ఆయా సమహాలను తమనుతాము ప్రత్యేకించుకొనేలా రెచ్చగొడుతున్న వివిధ వర్గాల నాయకుల్లోని అతివాదులు.
5. 1914 నుండి ప్రారంభమైన ప్రథమ ప్రపంచ యుద్ధంలో భారతీయులు ఆంగ్లేయుల పక్షాన నిలచి పోరాడారు. ప్రతిగా తమకు డొమినియన్ స్వయంపాలనాధికార) ప్రతిపత్తి కల్పించమని కోరారు. అంటే బ్రిటీష్ సామ్రాజ్యంలో భాగంగానే వుంటూ, స్వపరిపాలన సాగించు కొనేందుకు వీలు కల్పించమన్నారన్న మాట.

**గమనిక :** 1916 ముస్లింబాగ్ ఒప్పందం ద్వారా విభజించ పాలించ అన్న సూత్రాన్ని. తెలివిగా పాలనలో చొరబెట్టేశారు ఆంగ్లేయులు.

6. పర్యవసానంగా 1917 ఆగస్టు 20న మాంటెగో (అప్పటి భారత కార్యదర్శి) ఒక సంస్కరణ ప్రకటన చేశాడు అదలా వుండగనే 1919 రౌలత్ చట్టం ద్వారా 'బాధ్యతాయుత ప్రభుత్వం' పేర ఏర్పడిన బ్రిటీష్ ప్రభుత్వ విధానాలు చాలా ఘోరంగా ఉండటంతో ఇక్కడి ప్రజలు విసుగెత్తిపోయారు.
7. 1918 ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబగ్ పార్కులో, దయ్యర్ ఆజ్ఞతో అత్యంత దారుణంగా మారణ కాండ జరిగింది.
8. పూర్తిగా విసిగిపోయిన భారతీయుల 1928లో జరిగిన లాహోర్ సమావేశంలో పూర్ణ స్వాతంత్ర్యమే కావాలిని ప్రకటించారు. అక్కడ నుండి సహాయ నిరాకరణోద్యమం ఆరంభమై, ఊపందుకుంది. అయితే గాంధీ – ఇర్విన్‌ల మధ్య జరిగిన ఒడంబడిక (సంధి) ఫలితంగా అది

అర్ధాంతరంగా నిలిచిపోయింది.

9. 1930 మార్చిలో గాంధీ నేతృత్వంలో సాగిన దండి సత్యాగ్రహం.. ద్వారా శాసనోల్లంఘన ప్రక్రియ, చరిత్రలో మరోపెద్ద మలుపుకు దారితీసింది. సామాన్య జనంలో సైతం దేశభక్తి ఉత్తుంగతరంగంలా లేచిపడింది. పోరాట విధానాల విషయంలో గాంధీతో విభేదిస్తున్న సుభాష్‌చంద్ర బోస్ కూడా, ఆ ఘట్టం మహత్తర ఉద్యమానికి అపూర్వారంభం అని ప్రకటించాడు.

10. **అంతటి మహోన్నతమైన కార్యక్రమంలోనూ, ముస్లింలీగ్ పాల్గొనకపోవడం ప్రత్యేకంగా గుర్తించదగిన ఘటన.** విభజన బీజాలు నాటుకున్నాయనడానికి ఇదో గట్టి రుజువు. **ఆంగ్లేయుల కుటిల నీతి మొగ్గతొడిగిందన్న మాట.**

**రాజ్యాంగ నిర్మాతల పట్లగాని, రాజ్యాంగం పట్లగాని చులకన భావం కనపరిచేవాళ్ళను సహించుకోవడం, మనల్ని మనమే అవమాన పర్చుకోవటం. ఆ దారిని పడిన వాళ్ళను సహించేపని మనకొద్దు. ఆదారి మనకసల వద్దు.**

11. దాని కొనసాగింపుగా 1932 ఆగస్టు 16న కమ్యూనల్ అవార్డు విడుదల చేయబడింది. ప్రత్యేక నియోజకవర్గాల ఏర్పాటుకు తలుపుతీసిందది. ఇది రావడానికి ఆగాఖన్, జిన్నా, అన్సారీలు ప్రధాన పాత్రలు పోషించారు.

12. దాని కొనసాగింపుగా 1935న స్వపరిపాలనా చట్టం వచ్చింది. నెహ్రూలాంటి వాళ్ళు దానిని కొత్త బానిస చట్టంగా అభివర్ణించారు.

**గమనిక :** ఎంత అపసవ్యంగా, అధ్వాన్నంగా వున్నా, పరాయి పాలనలో వున్నా, భారతదేశానికి సంబందించినంతలో, అదొక కీలకమైన మలుపు అనక తప్పదు. అయినా దానిలోని ప్రధాన లోపం, అది మనకు డొమినియన్ ప్రతిపత్తిని ఇవ్వకపోవడం.

13. 1932 నాటికి రెండవ ప్రపంచ యుద్ధంలో, భారతదేశం ఆంగ్లేయులకు సాయం చేయటానికి నిరాకరించింది. ఇక్కడికిది ఒక ప్రముఖ ఘట్టమే. మొదటి ప్రపంచయుద్ధం నాటినుండి ఈ కాలం వరకూ జరిగినదాన్నంతటినీ దృష్టిలో పెట్టుకొంటే, ఇక్కడి స్వతంత్ర పోరాట రథసారధులకు, ఆంగ్లేయులకు సాయం చేయటం సరైంది కాదన్న నిశ్చయం ఈ దశలో ఏర్పడిందన్న మాట.

14. ఆంగ్లేయులనుసరిసున్న విధానానికి నిరసనగా, రాష్ట్రాలలో కాంగ్రెస్ మంత్రివర్గాలు రాజీనామాలు చేశాయి.

15. బ్రిటీష్ నూతన ప్రధాని చర్చిల్, ఆ దశలో భారత దేశానికి నూతన రాజ్యాంగాన్ని, డొమినియన్ ప్రతిపత్తిని ఇస్తానన్నాడు. 1942 క్రిప్స్ అదే విషయాన్ని మళ్ళా ప్రకటించాడు.

16. కాంగ్రెస్ ఆ ప్రతిపాదనను తిరస్కరించి, యాక్కంగా ఇండియా విడిచివెళ్ళు – క్విట్ ఇండియా అంటూ నినదించింది. అదొక ఉద్యమ రూపాన్ని సంతరించుకొంది. గాంధీ 1942 ఆగస్టు 8న బొంబాయి సమావేశంలో, క్విట్ ఇండియా తీర్మానాన్ని అమలు చేయటానికి, చావటానికైనా సిద్దం కావాలని పిలుపునిచ్చాడు.

**గమనిక :** భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో ప్రజలంతా ఏకమైన మహోన్నత సంఘటన అది. ఈ సంబర్భంలో నిరంతరం గమనిస్తూ ఉండాల్సిన ప్రమాదకర అంశం మరొకటి ఉంది. 1930 నాటికే హిందూ – ముస్లింల మధ్య పడిన విభజన బీజాలు అంకురించి క్రమంగా పెరుగుతూ శాఖోపశాఖలుగా విస్తరిస్తూ క్రమంగా వృక్షాలుగా మారుతూ వచ్చాయి. ఆలీ, జిన్నాలు వానిని బలంగా పెంచిపోషిస్తూ వచ్చారు. ముస్లింలకు ప్రత్యేక రాష్ట్రం కాకుండా మరే ప్రతిపాదనకు తాము సిద్ధంగా లేమనే దశకు ముస్లింలకు సిద్ధపరచ గలిగింది ముస్లిం లీగ్. ఆధునిక భారత దేశ చరిత్ర మొత్తంలోనే అదొక విషాద ఘట్టం. నిజానికి జిన్నా నిజమైన విశ్వాసి కాదనే ఎక్కువ మంది అభిప్రాయం. అతని ముస్లిం రాజ్యం రాజకీయ పరమైన ప్రయోజనాలనాశించే అనడమే మనం చరిత్రను సక్రమంగా వ్యాఖ్యానించడం అవుతుంది.

17. క్యాబినెట్ మిషన్ ప్లాను 1946 మే 16న, పాకిస్తాన్ నిర్మాణం ఆచరణ సాధ్యం కాదని తేల్చి చెప్పింది. దాంతో ముస్లింలీగ్ ప్రత్యక్ష కార్యచరణకు దిగింది. దాంతో బెంగాల్‌లో క్రమంగా మత కలహాలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మారణ కాండ జరిగింది.

18. విభజించి పాలించే, కుటిల రాజనీతిననుసరించి సఫలమనోరథులైన ఆంగ్లేయులు, దేశాన్ని రెండు ముక్కలు చేసి తృప్తిచెందారు. సంతోషంతో ఒక భాగం ముస్లింలు బాధతో మిగిలినవాళ్ళు రెండు దేశాలుగా స్వతంత్రాన్ని స్వీకరించారానాడు.

**ఆంగ్లేయుల అమానుష పాలన మరియు కొన్ని కీలకాంశాలు**

హైందవం సృష్టించుకున్న అస్పృశ్యత అమానుషం

అంటూనే, ఆంగ్లేయులను, పాశ్చాత్య నాగరికతను తెగమెచ్చుకొనే విదేశీ బానిసలు ఈనాటికీ మానలో చాలామంది వున్నారు. విదేశీ బానిత్వం అయితే పర్వాలేదు అనుకొనే మానసిక రోగుల్ని గురించి, లక్ష్మణయతీంద్రులు ఒకసారి ఇలా అన్నారు. ఈ దేశస్తుడే ఈ దేశస్తుల్లోని 'పై రోగం వున్నవాడ్ని' నిన్ను నేను ఒక మనిషవేయంటున్నాను. అనంటే, నేనొప్పుకోను, అసలు నీవెవరివి నన్ను మనిషంటానికి అనంటాడట. అదే ఒక తెల్లదొర కనుక వాడ్నే 'నీవు అడ్డగాడిదవు రా అనంటే అయ్యో వుంటాను లేకుంటే దొరవారామాట ఎందుకంటారు' అనంటాడట. ఇది ఒకింత అతిశయోక్తిగా వున్నా విదేశీ వ్యామోహంలో వున్నవారి వైఖరిని అర్థం చేసుకోవడానికి చక్కగా పనికివస్తుంది.

1. ఈ దేశంలో తమ అధిపత్యం చెలమణిలోకి వచ్చాక, ఆంగ్లేయులు భారతీయుల్ని తమతో సమానులుగా ఎన్నడూ చూడలేదు. భారతీయుల్ని గొరిల్లాలలాగా, నీగ్రోలలాగా, కుక్కల లాగా చూడడం జరిగింది. వారి క్లబ్బులలో మనకు ప్రవేశం వుండేది కాదు. ఈ దేశంలోనే కాక, ఇతర దేశాలలోనూ మనల్ని వారు అల్పులుగానే చూశారు. అయినప్పటికీ ఆంగ్లేయులు ఈ దేశానికి చాలా చేశారంటూ తెగ మెచ్చుకొనే బృందం, ఇలాంటి వాస్తవాల్ని మాత్రం కనపడకుండా చేతులడ్డుపెట్టి దాచేపని చేస్తుంటారు.

2. 1876-80 ప్రాంతాలలో ఆంగ్లేయుల ప్రతినిధిగా నున్న లిట్టన్ (వైశ్రాయ్) ఆయుధ చట్టాన్నొకదాన్ని తెచ్చాడు. దాని ప్రకారం భారతీయులెవరూ ఆయుధాలు ధరించనే కూడదు.

3. అలాగే పత్రికా చట్టం వచ్చిందొకటి. దాని ప్రకారం ఇక్కడి పత్రికలకు పత్రికా స్వేచ్ఛ లేకుండా పోయింది. **పత్రికా స్వేచ్ఛ లేకపోవడమంటే అర్థమవుతోందా? భావ ప్రకటనా స్వేచ్ఛ లేకపోవటమనేగా దానర్థం?** (పత్రికా చట్టం 1910).

4. తెల్లజాతి నేరస్థులను విచారించే అర్హత భారత న్యాయమూర్తులకు లేదన్నంతవరకు పోయారు వాళ్ళు.

5. ఆంగ్లేయులు "తాము పాలించటానికే పుట్టామని, ఉన్నత పదవులకు భారతీయులు అనర్హులని" తలంచుతుండే వాళ్ళు.

**గమనిక:- దక్షిణాఫ్రికాలో భారతీయుల తరపున గాంధీ జరిపిన పోరాటాల చరిత్రంతా, తెల్లదొరల జాత్యహంకారంపై జరిపిన పోరాట చరిత్రే.** భారతీయులను వాళ్ళెలా చూస్తారు, చూశారు అన్నదానికింతకంటే గట్టి రుజువేం కావాలి? ఈ దేశం ఒక గుంపును అసమానులుగా చూసింది. ఆంగ్లేయులు మనల్నందరినీ నిమ్నులనుగానే చూశారు. అయినా అది, మన విదేశీ తొత్తులకు ఏమాత్రం పట్టదు. పుట్టుకతో అసమానతలను అంటగట్టే ఏ సామాజిక భావనైనా అశుద్ధంతో సమానం. అశుద్ధం అంటినప్పటిలాగే దానిని అసహ్యంతో వదిలించుకోవాలి. ఆపై దాని అవశేషాలు కూడా మిగలకుండా కడిగేసుకోవాలి.

ఈ దేశం ఒక గుంపును మాత్రమే అసమానులుగా చూసింది. ఆంగ్లేయులు మనల్నందరినీ నిమ్నులనుగానే చూశారు. అయినా అది, మన విదేశీ తొత్తులకు ఏ మాత్రం పట్టదు. పుట్టుకతో అసమానతలను అంటగట్టే ఏ సామాజిక భావనైనా అశ్రుద్ధంతో సమానం. అశుద్ధం అంటినప్పటిలానే దానిని అసహ్యంతో వదిలించుకోవాలి. ఆపై దాని అవశేషాలు కూడా మిగలకుండా కడిగేసుకోవాలి.

**గుణపాఠాలు నేర్చుకోవలసిన కొన్ని అంశాలు**

**1. తాత్వికంగా కొందరు విజ్ఞులు, అసేతు శీతనగం అంటూనో, విశాల భారతానికి సంబంధించిన నదులను ఆరాధనా స్థానాలను ప్రస్తావిస్తూనో, చెప్పిన మాటలు, గొప్పలు చెప్పుకోవటానికి పనికివచ్చేవేగానీ, అవి ఈ దేశాన్ని ఏనాడూ ఏకతా బంధంలో నిలుపలేదు. ఈ దేశం ఒక ఏక ఐక్యతతో ఏనాడూ లేదు.**

అంతర్గత కక్ష్యలు, కార్పణ్యాలు, వైయక్తిక బలహీనతలు, స్వార్థ ప్రయోజనాలు అన్నవే నాడు పారతంత్రానికి కారణాలైనట్లే, మళ్ళీ చరిత్ర పునరావృతమవుతుందా? అన్నదే తన ఆందోళనకు కారణం అన్నాడు డా॥ అంబేద్కర్.

26 జనవరి 1950 నాడు ఇండియా స్వతంత్ర దేశమవుతుంది. (హర్షధ్వానాలు) ఈ దేశ స్వాతంత్ర్యానికి ఏమి జరుగనుంది? ఈ దేశం తన స్వాతంత్ర్యాన్ని కాపాడు కొంటుందా? మళ్ళీ పోగొట్టుకొంటుందా? ఇది నా మనసులోనికి వచ్చిన మొదటి ఆలోచన. అంటే భారత దేశం ఎప్పుడూ స్వతంత్ర్యంగా లేదని చెప్పటం కాదు. తనకున్న స్వాతంత్ర్యాన్ని తాను ఒకసారి పోగొట్టుకొంది అని నాభావం. మరోసారి కూడా దీనిని పోగొట్టుకొంటుందా? ఈ దేశ భవిష్యత్ గురించి ఈ ఆలోచన నన్ను చాలా కలవరపరుస్తూ ఉంది. నన్ను బాగా బాధిస్తున్నదేమిటంటే; ఇండియా తన స్వాతంత్ర్యాన్ని లోగడ ఒకసారి కోల్పోయిందన్నది కాదు, **తన ప్రజల్లోనే కొందరు చేసిన ద్రోహం, అవిధేయతల వలనే ఈ దేశం స్వాతంత్ర్యాన్ని కోల్పోవడం, మహమ్మద్ చినఖాశిం సింధూ ప్రాంతాన్ని ఆక్రమించినప్పుడు, దాహర్ రాజు యొక్క సేనాధిపతులు,**

**మహమ్మద్ చినఖాశిం ఏజెంట్లు నుండి లంచాలు తీసుకున్నారు. రాజు తరపున పోరాడటానికి నిరాకరించారు. మహమ్మద్ ఘోరీని, ఇండియాను ఆక్రమించమని, ప్రధ్వీరాజ్‌తో పోరాడమని, సోలంకి రాజుల సహాయము తన సహాయము అందిస్తానని ఆహ్వానించింది జయచంద్. శివాజీ హిందువల విముక్తి కోసం పోరాడుతుంటే, ఇతర మహారాష్ట్ర పెద్దలు, ఇతర రాజపుత్ర రాజులూ, మొగలాయి చక్రవర్తుల పక్షాన యుద్ధం చేశారు. బ్రిటిష్ వారు సిక్కు ప్రభువులను నాశనం చేస్తుంటే, సిక్కుల ప్రధాన సేనాధిపతి గులాబీసింగ్ మౌనంగా ఊరుకున్నారు. సిక్కు రాజ్యాన్ని కాపాడటానికి ఎంతమాత్రము సహాయపడలేదు. 1857లో భారత దేశంలో చాలా భాగం ఆంగ్లేయులపై స్వాతంత్ర యుద్ధాన్ని ప్రకటిస్తే, సిక్కులు మౌన ప్రేక్షకులుగా నిలబడి వేడుక చూశారు.**

చరిత్ర పునరావృతమవుతుందా? ఈ ఆలోచనే నాకు ఆందోళన కలిగిస్తూ ఉంది. కులాలు, తెగల రూపంలో ఉన్న మన పాత శత్రువులతో పాటు వివిధమైన పరస్పర విరోధమైన రాజకీయ తత్వాలతో కూడిన అనేక రాజకీయ పార్టీలను చూస్తున్నాము. ఈ వాస్తవం నన్ను మరీ కలచివేసింది. **భారతీయులు తమ తత్వాలకు అతీతంగా దేశాన్ని చూస్తారా? లేక దేశానికి అతీతంగా తమతత్వాలను చూస్తారా? నాకు తెలియడం లేదు. కాని ఒకటి నిశ్చయం. దేశానికి అతీతంగా పార్టీలు తమ తత్వాలను చూసినట్లయితే మన స్వాతంత్రం తప్పక కోల్పోగలదు. ఇది నిశ్చయం. స్థిర నిశ్చయంతో నమనీ ప్రమాదాన్నుంచి అనైకృత, దేశద్రోహ చింత అన్న ప్రమాదాల్నుంచి దేశాన్ని కాపాడాలి. మన చివరి రక్తపుబొట్టు వరకు మన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి కంకణం కట్టుకోవాలి అన్నారు డా॥ అంబేద్కర్.**

అక్కడక్కడా విశ్వజిత్ యాగమంటూనో, అశ్వమేథం, రాజసూయం అంటూనో, గతంలో అన్ని రాజ్యాలనూ ఒకే ప్రభువు – చక్రవర్తి అంటారు వానిని – పాలన క్రిందకు వచ్చినవిగా చూపే ప్రయత్రం జరిగిందేగాని, ఎప్పుడూ ఈ దేశం మొత్తం ఒకేఒక్క రాజ్యాంగపు పాలనలో నిలవలా – కొనసాగలా. **ఈ దేశపు అత్యంత దుర్లక్షణం అనైత్యతే.** ఉంటేగింటే బలం చాలక లొంగివుండడం, లేదంటే తిరగబడటం తప్ప, అందరం ఒకటే నన్న భావన వాస్తవరూపం ధరించిన దాఖాలాలు ఈ దేశ చరిత్రలో లేవు. చక్రవర్తులుగనో, సార్వభౌములు గనో ప్రసిద్ధినొందిన వారు సామంతులచే కప్పం కట్టించుకొని వారు లొంగి వుంటున్నారా? లేదా? అన్నంతవరకే చూసుకొనేవారు గాని, ఏప్రాంతపు పాలన ఆ ప్రాంతపు వాడే చూసుకొనేందుకు మాత్రం అభ్యంతరం పెట్టేవారు కాదు.

**ఆంగ్లేయుల వల్ల ఈ దేశానికి జరిగిన గొప్ప మేలంటూ వుంటే విడి విడి కుంపట్లుగా వున్న వీరందరూ బలవంతంగానైనా కలవక తప్పని పరిస్థితుల్ని సృష్టించటం దగ్గరుంది.** వారి దుందుడుకు, దురంహంకార వైఖరి, ఇక్కడ మానవత్వమున్న మేథావులలో, అనేక సంస్కరణోద్యమాలను ఆరంభించే ఆలోచనలు రగిల్చింది. అందువల్లనే తాత్విక రంగాల నుండి, సామాజిక రంగాలనుండి పలువురు సంస్కరణలు పుట్టుకొచ్చారు. కొంతవరకు ఐక్యతా బీజాలు నాటారు. 1885న భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించి, ఆ సంస్కరణ బీజాలు అంకురించటానికి తోడ్పడింది. ఆ రకంగా అంతోఇంతో కలసికట్టుదనానికి ఊతాన్నిచ్చిందది.

గొప్ప విషాదమేమంటే, దేశాయులంతా ఒకమేరకు సంఘటితమైనారు, వారు మరింత సంఘటితం కావడానికి తగిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అనుకుంటున్న తరుణంలో, వాస్తవాలను గుర్తించడంలో గొప్ప మేథస్సును కనబరిచే ఆంగ్లేయులు మనమధ్య అనైక్యతను ఏర్పరచకుంటే తమ ఆధిపత్యమంతా గల్లంతేనన్న నిజాన్ని గుర్తించి, హిందూ, ముస్లింల మధ్య విభజన బీజాలు నాటారు. దాంతో భారతీయులు, ఎలాగూ అలవాటే గనక చిటికలో మళ్ళీ అనైక్యతా రాగం అందుకున్నారు. ఈ నాటికీ మనం అనైక్యంగానే వున్నాం. అందులోనూ ముఖ్యంగా అభ్యుదయ శక్తులు అనైక్యంగా వుంటున్నాయి. **అసాంఘిక శక్తులు, సమిష్టి ప్రయోజనాలను పట్టించుకోని దోపిడీవర్గాలు, జనాన్ని దోచుకొనేవరకైనా సంఘటితంగా వుంటున్నాయి. కానీ మంచివాళ్ళు మాత్రం ఒక్కటి కావడం లేదు.**

**ఈ వాస్తవాలను గమనించగలిగిన మేథావి వర్గం కూడా, జనాన్ని సంఘటిత పరిచే పనికి, సంఘటితంగా పూనుకోకపోవటం, ఈ దేశానికి సంబంధించిన విషాదాలలో కెల్లా విషాదకరం, అభ్యుదయ శక్తులు సంఘటితం కావలసి ఉందన్న చారిత్రకావశ్యకత ఎప్పటికి నెరవేరుతుందో కదా!**

> గొప్ప విషాదమేమంటే, దేశీయులంతా ఒకమేరకు సంఘటితమైనారు, వారు మరింత సంఘటితం కావడానికి తగిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అనుకుంటున్న తరుణంలో, వాస్తవాలను గుర్తించడంలో గొప్ప మేథస్సును కనబరిచే ఆంగ్లేయులు మనమధ్య అనైక్యతను ఏర్పరచకుంటే తమ ఆధిపత్యమంతా గల్లంతేనన్న నిజాన్ని గుర్తించి, హిందూ, ముస్లింల మధ్య విభజన బీజాలు నాటారు. దాంతో భారతీయులు, ఎలాగూ అలవాటే గనక చిటికలో మళ్ళీ అనైక్యతా రాగం అందుకున్నారు.

### ఈనాడు మంచివాళ్ళంతా గమనించాల్సిన అంశాలు

భారత స్వాతంత్ర సంగ్రామంలో అతివాదులు,

మితవాదులు, మధ్యేమార్గ వాదులు అన్న మూడు రకాలవారు వున్నారు. నిజానికి దీర్ఘకాలం సాగే ఏ ఉద్యమాలలో గాని ఈ మూడు రకాల పోకడలు చోటుచేసుకునే ఉంటాయి. ఉండాలి కూడా. **ఎక్కువ మందికి ఆమోదయోగ్యం కాని ఒక నిజముందిక్కడ. నిజానికి మూడు పోకడలు ఉద్యమానికి ఆయా సమయాలలో అవసరపడతాయి. అయా సమయాలలో ఆయా పోకడలు ప్రయోజనాన్ని కలిగించగలుగుతాయి.** కానీ, అన్ని సందర్భాలకు ఏదో ఒక తరహా పోకడనే సరిపోతుంది అన్న దృష్టే అంతో ఇంతో నష్టదాయకమవుతుంది. ఒక్క విధానమే అన్నింటికీ సరిపోతుందన్న దృష్టి నిజానికి చాలా సందర్భాలలో అతిపోకడ అవుతుంది. ఈ విచక్షణ లేనివారికి, పై పోకడలలోని ఔచిత్యం కనపడకపోగా, వాటిననుసరిస్తున్న వాళ్ళు ఉద్యమ వ్యతిరేకులుగనూ కనిపిస్తారు. కనుక, తొందరపడి ఆ మూడు సమూహాలలోని ఎవరినీ దేశభక్తులు కాదనడం కాని, దేశ ద్రోహులనడం కాని చేయనేకూడదు. అదే సమయంలో, వారంతా ఈ దేశం కొరకు పోరాడినవారేనన్న నిజాన్ని గుర్తించడం, అంగీకరించడం వివేకవంతం. **అవునన్నా, కాదన్నా వారంతా మన బాగుకోసం పనిచేసిన వారేనన్నది ముమ్మాటికీ నిజం.**

గమనిక: 1. సురేంద్రనాథ్ బెనర్జీ, గోఖలే, మాలవ్య, నౌరోజీ, రనడే, రాస్‌బిహారి ఘోష్ లాంటి వాళ్ళు మితవాదులనబడ్డారు.

2. లాల్, బాల్, పాల్ లూ మరికొందరు అతివాద బృందానికి నాయకత్వం వహించారు.

3. ఉగ్రవాద బృందం కూడా – వాసుదేవ పాడ్కే, సచిత్ర సన్యాల్, చాఫేకర్, సావర్కర్ వగైరాలతో – కొంతకాలం కొనసాగింది.

4. గాంధీ పై మూడు విధానలలోని అవసరమైన భాగాన్ని మిళితం చేసి, పోరాటంలో ఉద్రేకానికి గాక, ఓరిమికి పెద్దపీట వేసి ఒక నూతన ఒరవడికి ఆకృతినిచ్చాడు. గాంధీ అహింసా పద్ధతే గనక లేకుంటే, ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలోని మూడు బృందాలు ఒకటయ్యేవి కావు. వేటికవిగా నిలద్రొక్కుకోగలిగేవీ కాదు. గాంధీ అనుసరించిన అహింసా వ్యూహం ఆనాటి పరిస్థితుల్లో ఉద్యమకారుల్ని నిలిపి ఉంచుకొనడానికి ఉద్యమాన్ని బ్రతికించుకోడానికి తప్పనిసరి అనే అనుకోవాలి. **కానీ అన్ని కాలాలకు అదే తగిందనడం మరో అతివాదం అవుతుంది సుమా.**

ఒక ముఖ్య విషయాన్ని ప్రస్ఫుటంగా గుర్తించుకోగలిగితేనే ఇప్పటివరకూ చదువుతూ వచ్చిన చారిత్రక నేపథ్యానికి సఫలిత చేకూరుతుంది.

**ఒక్కమాట:** 1935 రాజ్యాంగ చట్టం ఒకవంక ఒక వినాశకర పాత్రను పోషించింది. మరోవంక ఒక మహత్ ప్రయోజనాన్ని చేకూర్చింది.

గాంధీ పై మూడు విధానలలోని అవసరమైన భాగాన్ని మిళితం చేసి, పోరాటంలో ఉద్రేకానికి గాక, ఓరిమికి పెద్దపీట వేసి ఒక నూతన ఒరవడికి ఆకృతినిచ్చాడు. గాంధీ అహింసా పద్ధతే గనక లేకుంటే, ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలోని మూడు బృందాలు ఒకటయ్యేవి కావు. వేటికవిగా నిలద్రొక్కుకోగలిగేవీ కాదు. గాంధీ అనుసరించిన అహింసా వ్యూహం ఆనాటి పరిస్థితుల్లో ఉద్యమకారుల్ని నిలిపి ఉంచుకొనడానికి ఉద్యమాన్ని బ్రతికించుకోడానికి తప్పనిసరి అనే అనుకోవాలి. **కానీ అన్ని కాలాలకు అదే తగిందనడం మరో అతివాదం అవుతుంది సుమా.**

1. అది నిర్వహించిన వినాశకర పాత్ర, కులమతాల ప్రాతిపదికన దేశాన్ని విడగొట్టి, ఐక్యభారతం ఏర్పడకుండా అడ్డుకోవడం.

**గమనిక : కొందరు వీర హిందువులు ఐక్యభారతిని చీల్చడం అన్నమాట వాడతారిక్కడ. అది నిజం కాదు. ఐక్యభారతి అన్నది గతంలో ఏనాడూ లేదు. 1930, 40 దశకాలలో ఆ దిశగా ప్రయత్నాలు మొదలై బలం పుంజుకుంటున్న పరిస్థితి వుంది. ఆ దిశలో అది జరక్కుండా అడ్డుపడిందా చట్టం. ఐక్యంగా ఉన్నదానిని చీల్చలేదు వాళ్ళు, ఐక్యం కానున్న దానిని కాకుండా చేయగలిగారు. మనమీ నిజాన్ని గుర్తించాలి ముందు. భారత దేశ చరిత్రను అర్థం చేసుకొనే సందర్భంలో ఇదెంతో కీలకమైన అంశమన్నది గుర్తుంచుకోండి.**

2. ఒకవంక అనైక్యతకు ఊపిరిపోసిన అదే చట్టం, స్వాభిమానపూర్ణులైన ఉద్యమ నాయకులందరిలోనూ, పూర్ణ స్వాతంత్ర్యం సంపాదించటం తప్ప, జాతి విముక్తికి మరో పరిష్కారం లేదన్న దృష్టిని, ఆవేదనను, ఆదేశాన్ని పెద్ద ఎత్తున రగిల్చింది. అదే దానివల్ల కలిగిన మహత్ ప్రయోజనం.

3. అనంతర కాలంలో, స్వంత రాజ్యాంగాన్ని రూపొందించుకోవంలో వీలైనంత తక్కువ లోపాలు వుండేలా జాగ్రత్తలు తీసుకోవడానికి అది వీలు కల్పించింది. ఈ మూడు అంశాలను గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది.

**1922 ఏప్రిల్ 5న** గాంధీ సత్యాగ్రహ దినంగా ప్రకటించారు. రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా సత్యాగ్రహ సంఘాన్ని ఏర్పరచిన సందర్భంలో జరిగిందది.

**మిగతా వివరాలు తరువాయి సంచికలో....**

**శ్రీ జి. జయపాల రెడ్డి**
డిప్యూటి డైరెక్టర్ (ట్రైనింగ్స్)
టి.ఎస్.ఐ.ఆర్.డి



# ప్రభుత్వ భూములు మంజూరు చేయు విధానము

1) **ప్రభుత్వ భూములు భూమిలేని పేదవారికి మంజూరు విధానమును గురించి ప్రభుత్వము చేసిన ఉత్తర్వులు మరియు చట్టములు.**

**తెలంగాణ ప్రాంతం:** తెలంగాణా రాష్ట్రములో ప్రభుత్వ భూముల **మంజూరు**కు చట్టబద్ధత కల్పింపబడి,
తెలంగాణ ల్యాండు రెవెన్యూ చట్టం 1317 ఫసలీలోని సెక్షన్ 53ఎ, 54, 54ఎ, మరియు 58-బి. (చాప్టర్ 5) : జి.ఓ.యం.యస్.నెం.1406 రెవెన్యూ తేది. 25.07.1958 మరియు జి.ఓ.యం.యస్. నెం. 1724 రెవెన్యూ తేది. 26.08.1959 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కేటాయింపు జరుగుతూవుంది.

**2) ప్రభుత్వ భూములు - వర్గీకరణ:**

1) సాధారణముగా సాగుకు మంజూరు చేయుటకు లభ్యయ్యే భూములు

ఎ) రిజర్వు చేయని తరంకట్టిన (శిస్తు నిర్ణయించిన) బంజరు భూములు.

బి) రిజర్వుకాని తరంకటట్టని (శిస్తు నిర్ణయించని) బంజరు భూములు.

2) సాధారణముగా మంజూరు చేయుటకు అవకాశం వుండని భూములు

ఎ) పోరంబోకు భూములు

బి) రిజర్వు చేయబడిన (తరం కట్టిన) బంజరు భూములు.

3) రిజర్వు భూములు.

ప్రత్యేక ప్రజా ప్రయోజనం కోసం ప్రస్తుతముగాని, భవిష్యత్తులోగాని, అవసరము అవుతుందని భావించి కేటాయించబడిన భూమిని రిజర్వు భూమి అని అంటారు. అట్టి భూములను ప్రొహిబిటరిఆర్డర్ (నిషేధ ఉత్తర్వుల) రిజిస్టరులో నమోదు చేయాలి. ఉదాహరణకు: రిజర్వు భూములు పట్టాపై మంజూరు చేయకూడదని భూములు- పోరంబోకులు,చెరువు గర్భములు, మందబయలు, మేతబీళ్ళు. స్మశానములు సాగునీటి మురుగునీటి పోరంబోకులు, రిజర్వుఫారెస్ట్‌కు అనుకొని ఉన్న భూములు, విలువైన వృక్ష సంపదగల భూములు, కంటోన్మెంటు, పోర్టు, రైల్వే, విమానములు దిగుభూములు గనులు, నదీతీర ప్రాంతము, సముద్రతీరము నుండి 500మీటర్లలోపుగల ప్రభుత్వ భూములు పట్టాలపై మంజూరు చేయరాదు.

**3) ప్రభుత్వ భూముల మంజూరు పొందుటకు కావలసిన అర్హతలు.**

ఎ) అసలు భూమిలేని పేదవాడు

బి) భూమిలేని పేదవారు 2.50 ఎకరాలు పల్లం (తరి) లేదా 5.00 ఎకరాల మెట్ట (ఖుష్కి) భూమిగాని (అతనికున్న సొంతభూమి కలిపి) మించకుండా ఉన్నవారు.

సి) సంవత్సర ఆదాయము రూ॥11,000/-లకు

డి) రాజకీయ బాధితులు

ఇ) మాజీ సైనికులు.

**1) శివాయి జమాదారు: మంజూరు ఫసలికి (అనగా వ్యవసాయ సంవత్సరానికి) ముందునుండి స్థిరమైన ఆక్రమణ కలిగి ఉండాలి.**

**2) ఒక వ్యక్తికి ఎంత భూమిని మంజూరు చేయవచ్చు:** ఒక వ్యక్తికి 2.50 ఎకరాల పల్లం లేదా 5.00 ఎకరాల మెట్ట భూమికి మించి మంజూరు చేయకూడదు. ఆ వ్యక్తికి అది వరకే ఉన్న భూములను లెక్కలోనికి తీసుకొని మంజూరు చేయుచున్న భూమితో కలిపి అతనికి 2.50 ఎకరాల పల్లం, 5 ఎకరాల మెట్ట మించకూడదు. మాజీ సైనికులకూడా ఇదే వర్తిస్తుంది.

షెడ్యూలు ప్రాంతాలలో ఒక గిరిజనుడికి 5 ఎకరాల పల్లం 10 ఎకరాల మెట్ట వరకు మంజూరు చేయవచ్చు. రాజకీయ బాధితులకు య.5.00పల్లం భూమిగాని 10.00 ఎకరముల మెట్ట భూమిగాని పట్టాపై మంజూరు చేయవచ్చు.

**3) మంజూరు చేయుటకు పాటించాల్సిన విధానం:**

ఎ) తరం కట్టిన గయాళు (బంజరు) భూములు: దరఖాస్తు దారు అర్హుడైనచో గయాళు భష్ట్రమి ప్రభుత్వమునకు గాని, స్థానిక సంస్థలకుగాని, ప్రజోపయోగమునకుగాని అవసరం లేదని నిర్ధారణ చేసినచో, గ్రామంలో దరఖాస్తు దారు వివరములతో, దరఖాస్తుదారు వివరములతో, ఎవరికైన ఆక్షేపణలున్నచో 15 రోజులలోగా తెలియజేయ కోరుచూ పా1 నోటీసు ప్రచురించి నోటీసు యొక్క ప్రతిని గ్రామ పంచాయితీకి అందజేసి, గ్రామ పంచాయితీకి అందినట్లు, పా1 నోటీసుపై సంతకం పొందవలెను. నోటీసు ప్రచురించిన 15 రోజులలోగా ఆక్షేపణలు వచ్చినచో వాటిని పరిశీలించి, తహశీల్దారుగారికి పంపవలెను. ఆక్షేపణలు రాకపోయినట్లయితే, వచ్చిన ఆక్షేపణలు అసమంజసమని భావించినచో, దరఖాస్తుదారు వివరములు, కోరిన భూమి వివరములు 'ఎ' మెమోరాండంలో పూరించి, నివేదికతోబాటు దరఖాస్తు 'ఎ' మెమోరాండం, ప్రచురించిన ఎ-1 నోటీసు, భూమి యొక్క స్కెచ్చి, 'ఎ' రిజిస్టరు నకలు, అడంగులు నకలు (మూడు ప్రతుల చొప్పున) జతపర్చి తహశీల్దారుగారికి ప్రతిపాదనలు పంపాలి. కోరిన భూమి సర్వే నెం. లేదా సబ్ డివిజన్‌లో భాగమైనచో సబ్ డివిజను రికార్డు (3 ప్రతులు) జతపర్చాలి.

బి) శిస్తు కట్టని గయాళు (బంజరు) లేదా సమాజమునకు నిరుపయోగమైన పోరంబోకు (ప్రభుత్వ **భూములు):-**

దరఖాస్తు దారుడు అర్హుడైనచో, పై తరగతి భూములు ప్రభుత్వమునకుగాని, స్థానిక సంస్థలకుగాని, ప్రజోపయోగ మునకుగాని భవిష్యత్తులో కూడ అవసరం లేదని నిర్ధారణ చేసినచో, పట్టాపై కోరిన దరఖాస్తుదారు వివరములు, భూమియొక్క వివరములు పొందుపరుస్తూ ప్రజలకుగాని, స్థానిక గ్రామపంచాయితీకి గాని ఏమైన ఆక్షేపణలు ఉన్నచో 15 రోజులలోగా తెలియజేయవలసినదిగా 'ఎ1' నోటీసు గ్రామ పంచాయితీకి అమలు జరిపి గ్రామంలో దండోరా మూలముగా ప్రకటన చేయించి, నోటీసు ప్రతి గ్రామ పంచాయితీ కార్యాలయ నోటీసు బోర్డులో ఉంచుట ద్వారా ప్రకటించాలి.

పూర్తి స్థాయి ప్రతిపాదనలు తహశీల్దారుకి చేరిన పిదప, దరఖాస్తు దారు అర్హత గురించి, కోరిన భూమి పరిశీలించిన తరువాత అవసరమైన దర్యాప్తు పూర్తి చేసి తన తనిఖీ రిమార్కులతో రెవెన్యూ డివిజినల్ అధికారి వారి సిఫార్సులతో నివేదిక పంపుచూ ప్రతిపాదనలు ఆమోదం నిమిత్తం పంపుతారు.

తహశీల్దారు నుండి వచ్చిన ప్రతిపాదనలు పూర్తిస్థాయిలో ఉన్నచో, ప్రతిపాదించిన భూమిని, రెవెన్యూ డివిజనల్ అధికారి వారుకూడా క్షేత్ర పరీక్ష చేసి, అట్టి భూమి గ్రామ పంచాయితీ ఆధీనములో ఉన్నచో, చట్ట ప్రకారము ఆ భూమిని గ్రామ పంచాయితీ ఆధీనమునుండి తొలగించినట్టు జిల్లా గెజిట్‌లో విత్‌డ్రాయిల్ నోటీఫికేషను ప్రచురణ చేయించి, భూమిని 'పోరంబోకు' నుండి 'ఆయాను'గా మార్చి, తరం స్టేటుమెంటులో శిస్తు నిర్ధారణ చేసి, తహశీల్దారుకి ఉత్తర్వులు పంపుతారు. ఉత్తర్వులననుసరించి, తహశీల్దారు దరఖాస్తు దారునకు డి-ఫారం పట్టా మంజూరు చేస్తారు. అభ్యంతరములేని ప్రభుత్వ భూమిని శివాయి జమాదారు ఆక్రమించియున్న అర్హుడైనచో ఈ పై పద్ధతిని అవలంబించాలి.

డిఫారం పట్టాదారుకు పట్టాదారు పాసుపుస్తకం టైటిల్‌డీడ్ మంజూరు చేస్తూ సదరు పుస్తకములో మొదటి పేజీలోను, రిమార్కుల కాలంలో 'వంశ పారంపర్యముగా అనుభవించవలసినదే గాని, అన్యాక్రాంతము చేయరాదు' అని ఎర్ర సిరాతో వ్రాసి అందజేయాలి.

పట్టా మంజూరు నిమిత్తము దరఖాస్తు చేరిన 3 నెలల

లోపున తహశీల్దారుగారు తప్పక పరిష్కరించవలయును (Govt. Memo No. 44677/Asn. PoT (2)/2007-1 Dt. 24.09.2007)

**1) ఎసైన్‌మెంటు ముఖ్యమైన షరతులు:**

ఎ) మంజూరు చేయబడిన భూమిని వంశపారంపర్యంగా అనుభవించాలేగాని అన్యాక్రాంతం చేయకూడదు.

బి) మంజూరు పొందిన 3సంవత్సరాలలోగా భూమిని సాగులోకి తీసుకురావాలి.

సి) పంటకు ప్రభుత్వ నీటివనరులనుండి నీరును తీసుకుంటూ నీటి పన్ను చెల్లించాలి.

డి) మంజూరు పొందిన వ్యక్తి లేదా అతని కుటుంబ సభ్యులు స్వయంగాగాని లేదా వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో కూలీలతోగాని వ్యవసాయం చేయాలి.

పై షరతులలో ఏ ఒక్క దానిని ఉల్లఘించినా ప్రభుత్వం భూమిని వెనక్కు తీసుకుంటుంది. ఆ అధికారము మంజూరు చేసిన అధికారికి ఉంటుంది.

మంజూరు చేసిన భూమిని ఏ విధముగానైనా అన్యాక్రాంతము చేసినచో కేటాయించిన భూమి (బదిలి నిషేధము) చట్టం 9/77 ప్రకారం తిరిగి తీసుకొనబడును.

**2) అప్పీలు:**

దరఖాస్తు దారుగాని, అక్షేపణదారుగాని తనకు బి.ఎస్.ఓ. 15-తహశీల్దారువారి ఉత్తర్వులువల్ల అన్యాయం జరిగినట్లు భావిస్తే బి.ఎస్.ఓ. 15లో పేరా 15 ప్రకారం ఉత్తర్వులు అందిన 30 రోజులలోగా రెవెన్యూ డివిజినల్ అధికారి వద్ద అప్పీలు చేసుకొనవచ్చును, రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వులు అందిన 30 రోజులలోగా కలెక్టర్ వద్ద అప్పీలు చేసుకొనవచ్చును. కలెక్టరువారి ఉత్తర్వులు అందిన 40 రోజులలోగా ప్రధాన కమీషనరు, భూ పరిపాలన, హైదరాబాదువారికి అప్పీలు చేసుకొనవచ్చును. అప్పీలు పై రూ॥5/-ల కోర్టు ఫీజు బిళ్ళ అతికించాలి.

**3) పునర్విచారణ (రివిజన్)**

రివిజను: బి.ఎస్.ఓ, 15-18 తహశీల్దారు ఉత్తర్వులు, రెవెన్యూ డివిజనల్ అధికారి జారీ చేసిన (అప్పీలులో) ఉత్తర్వులు దరిమిలా 3 సంవత్సరములలోగా ఎప్పుడైనను దరఖాస్తుపైగాని, తనంతటతానుగాకాని కలెక్టర్‌వారు ఫైలు పరిశీలించి లోపములున్నచో దిగువ అధికారుల ఉత్తర్వులను రద్దు పరచవచ్చును, మార్చవచ్చును, ప్రధాన కమీషనరు, భూపరిపాలన వారు ఎప్పుడైననై ఫైలు పరిశీలించి, లోప భూయిష్టముగా ఉన్నచో దిగువ అధికార్ల ఉత్తర్వులు రద్దు పర్చవచ్చును. లేదా మార్చవచ్చు.

ఎ) పునర్విచారణ:(రివిజన్): ఎస్పైన్‌మెంట్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువడిన తరువాత వాటిపై ఎటువంటి అప్పీలు లేనట్లైతే లేదా అప్పిలేట్ అధికారిముందు అప్పీలు



దాఖలైతే అవే ఆఖరువి. వాటిపై రెండవ అప్పీలు లేదు. కానీ మొదటి ఉత్తర్వులుగానీ లేదా అప్పీలేట్ ఉత్తర్వులు గానీ వెలువడిన మూడు సంవత్సరాలలో అవి నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయనిగానీ లేదా తప్పుడు సమాచారం వల్ల, అవినీతితో తన కింది అధికారులు ఇచ్చినవిగా జిల్లా కలెక్టరు భావిస్తే అటువంటి ఉత్తర్వులను రద్దు చేయడం, మార్పులు చేయడంగానీ చేయవచ్చు. ఇదే విధంగా ఏ సమయంలోనైనా ప్రధాన పరిపాలన కమీషనర్ తన కింది అధికారుల ఉత్తర్వుల నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని తప్పుడు సమాచారం వల్ల, అవినీతివల్ల, తగిన అధికారాలు లేకుండాఇచ్చినవిగా భావిస్తే అటువంటి ఉత్తర్వులను రద్దు చేయడం లేదా మార్పులు చేసే అధికారం ఉంది. దరఖాస్తులకుసంబంధించిన అన్ని రివిజన్ పిటిషన్లు రెండు రూపాయలు విలువగల కోర్టు ఫీజు స్టాంపుతో వేయాలి.

బి) రాష్ట్ర ప్రభుత్వం ఏ సమయంలోనైనా స్వయంగాగానీ లేదా తమకు అందిన దరఖాస్తు వలనగానీ రికార్డులను కోరవచ్చు.. రికార్డులను పరిశీలించి తమ కింద అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు లేదా కార్యనిర్వహణల న్యాయబద్ధతను పరిశీలించి తగిన ఉత్తర్వును ఇవ్వవచ్చు. అప్పటివరకు ప్రభుత్వం తమ కింది అధికారి ఉత్తర్వులను నిలుపుదల చేసే స్టే ఉత్తర్వులను ఇవ్వవచ్చు.

**1) అప్పీలు విచారించుటలో పాటించవలసిన పద్ధతులు:**

అప్పీలు విచారించటంలో పాటించటంలో పాటించ వలసిన పద్ధతి: ఆ కేసులో ఇదివరకే వచ్చిన ఉత్తర్వు లేదా ఉత్తర్వుల పబ్లిక్ నకళ్ళు (సర్టిఫైడ్ కాపీలు) లేకుండా ఏ అప్పీలు పిటిషన్‌కు విచారణకు స్వీకరించకూడదు. జిల్లాకలెక్టరుకు గానీ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌గానీ ప్రతివాదికి నోటీసు ఇవ్వకుండా అతనికి లోగడ ఇచ్చిన ఉత్తర్వులకు విరుద్ధంగా మార్పులు చేయటంగానీ, మినహాయించటంగానీ చేయకూడదు. పిటిషనర్లు, రెస్పాండెంట్ల సమక్షంలో అప్పీల్ తీర్పులను చదివి వినిపించని పక్షంలో ఎటువంటి రుసుమూ తీసుకోకుండా లిఖిత పూర్వకంగా అందచేయాలి. ఉత్తర్వులు పబ్లిక్ నకలు (సర్టిఫైడ్ కాపీలు)కు దరఖాస్తు చేసి తగిన కాపీయింగ్ స్టాంప్ పేపర్స్ అందజేసి వాటిని మంజూరు చేయాలి.

**1) ప్రభుత్వ భూమి నివేశన స్థలములుగా కేటాయింపు విధానము బి.ఎస్.ఓ.21.**

ప్రభుత్వ ఆధీనంలోగల గ్రామ కంఠం పోరంబోకు భూమిలో నివేశన స్థలములు ఇండ్లు, ఇండ్ల స్థలములు లేని



పేద వార్కి 0.03 సెంట్లకు మించకుండా తహశీల్దారు వారు నివేశన స్థలమునకు పట్టా మంజూరు చేయు అధికారము కలిగియున్నారు. నివేశన స్థలముల కొరకు భూసేకరణ చట్ట ప్రకారం రైత్వారీ భూమిని సేకరించిన సందర్భములో యం.0-03 సెంట్ల విస్తీర్ణమునకు మించకుండా హౌజ్‌సైట్ పట్టాపై మంజూరు చేస్తారు.

గ్రామకంఠం కాకుండా ఇతర పోరంబోకు భూమిలో ఇళ్ళ స్థలాలు కేటాయించుటకు నిర్ణయిస్తే, జిల్లా కలెక్టరు వారికి ప్రతిపాదనలు పంపాలి.

బి.ఎస్.ఓ. 15-2(3) ప్రకారం జిల్లా కలెక్టరు వారు మాత్రమే ఒక 'పోరంబోకు' నుండి 'మరియొక పోరంబోకు' గా మార్చు అధికారము కలిగియున్నారు. ప్రతిపాదనలు పంపుటలో సాగుభూమికి ఏ విధంగా ప్రతిపాదనలు పంపవలెనో అదే క్రమంలో (భూ వినియోగము మాత్రమే మార్చి) ప్రతిపాదనలు కలెక్టరు వారి స్థాయికి తహశీల్దారు ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారి ద్వారా పంపవలసి ఉంటుంది.

గ్రామాల్లో చెల్లా చెదురుగా ఉన్న ఇళ్ళ స్థలాలు విషయంలో, స్థల యజమానులు బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమంలో ఎ.పి.స్టేట్ హౌజింగ్ కార్పోరేషన్ నుండి ఋణాలు పొందుటకు అవసరమైన 'స్థానానుభవ ధృవీకరణ' పత్రాన్ని పొందుటకూ అనుసరించవలసిన పద్ధతులు జి.ఓ.ఎం.ఎస్. 546 రెవెన్యూ తేది. 30.06.1997 నందలి ఉత్తర్వుల ప్రకారం అనుభవములో ఉన్నచో, అతనికి ఏ విధంగా సంక్రమించినది, ఎంతకాలమునుండి అతని స్వాధీన అనుభవములోనున్నది దర్యాప్తు చేసి, ధృవీకరణ పత్రము కొరకు తహశీల్దారుగారు సిఫార్సు చేయవలసి ఉన్నది.

**ఎస్. శ్రీపద్మావతి**
టి.ఎస్.ఐ.ఆర్.డి



# పంచాయతీల పనితీరుకు పట్టం జాతీయ అవార్డులు

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో పంచాయతీల పురోభివృద్ధి, పలు రంగాల్లో పంచాయతీలు కనబరిచిన ప్రతిభ ఆధారంగా ప్రతి సంవత్సరం కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ పురస్కారాలను అందిస్తోంది. ఏప్రిల్ 24న జాతీయ పంచాయతిరాజ్ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులను అందజేస్తారు. దీనిలో భాగంగా 2017-2018 సంవత్సరానికి ప్రస్తుతం నామినేషన్లను ఆన్ లైన్ ద్వారా స్వీకరిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ అవార్డులపై ప్రత్యేక కథనం....

**దీన్ దయాల్ ఉపాధ్యాయ్ స్వశక్తి కరణ్ పురస్కారం**

పారిశుద్ధ్య నిర్వహణ, మంచినీరు, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పనా, పౌరసేవలు, సహజ వనరుల నిర్వహణ, మహిళలు,ఎస్సీ,ఎస్టీ,దివ్యాంగుల సంక్షేమం,సాంఘిక భద్రత కార్యక్రమాలు,విపత్తుల నిర్వహణ, స్వచ్ఛంధ సంస్థల సహకారంతో గ్రామాల అభివృద్ధి, వినూత్న పద్ధతుల ద్వారా వనరుల పెంపు, ఈ గవర్నెన్స్ అంశాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఒక జిల్లా పరిషత్, రెండు మండల పరిషత్ లు, నాలుగు గ్రామ పంచాయతిలను ఎంపిక చేస్తారు. ఈ పురస్కారం కింద జిల్లా పరిషత్ కు రూ. 50 లక్షలు, మండల ప్రజా పరిషత్ లకు, రూ. 25 లక్షల చొప్పున, గ్రామ పంచాయతిలకు జనాభా ప్రాతిపదికన రూ. 8 నుంచి 12 లక్షలు అందిస్తారు.

**నానాజీ దేశ్ ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామసభ పురస్కారం**

గ్రామసభ ను అభివృద్ధిలో సమర్థంగా వినియోగించిన గ్రామ పంచాయతిలకు ప్రధానం చేస్తారు. సాధారణ గ్రామసభలు, ప్రత్యేక గ్రామసభలు, వార్డు సభలు, మహిళా సభలు, కమీటిల సమావేశాలు, ప్రజలు ముఖ్యంగా మహిళలు, ఎస్సీ, ఎస్టి ల హాజరు, వారి భాగస్వామ్యం, నిర్ణయాలు, అమలు తదితర అంశాలలో అత్యున్నతంగా నిలిచిన గ్రామ పంచాయతికి , అదికూడా రాష్ట్ర స్థాయిలో ఒకే ఒక్క పంచాయతిని మాత్రమే ఈ పురస్కారానికి ఎంపిక చేస్తారు. ఈ పురస్కారంతో పాటు రూ. 10 లక్షలు నగదు ప్రోత్సాహకంగా అందిస్తారు.

**గ్రామపంచాయతి డెవలప్‌మెంట్ ప్లాన్ (జి.పి.డి.పి.) పురస్కారం**

ఈ అవార్డ్ ను గ్రామ పంచాయతి డెవలప్ మెంట్ ప్రణాళిక తయారు, ఆమోదం,అమలు ఇత్యాది అంశాలను పరిశీలించి ఇస్తారు. ఈ అవార్డును రాష్ట్రాల వారిగా కాకుండా దేశవ్యాప్తంగా మూడు గ్రామ పంచాయతిలను మాత్రమే ఎంపిక చేస్తారు. ప్రథమ స్థానంలో నిలిచిన పంచాయతీకి 20 లక్షలు, ద్వితీయ పంచాయతీకి 10 లక్షలు, తృతీయ పంచాయతీకి 5 లక్షలు అందిస్తారు.

**ఎలా నమోదు చేయాలి.**

గ్రామ పంచాయతీలు,మండల ప్రజా పరిషత్ లు, జిల్లా పరిషత్‌లు. PANCHAYATH AARD.COMలో తమకు కేటాయించిన యూజర్ నేము, పాస్ వర్డ్ ద్వారా లాగిన్ అయి ప్రాథమిక సమాచారాన్ని నమోదు చేయాలి. అనంతరం ఎంపిక చేసుకున్న అంశంలోని ప్రశ్నావలికి అనుగుణంగా డేటా నమోదు చేయాలి. దీన్ దయాల్ ఉపాధ్యాయ్ స్వశక్తి కరణ్ పురస్కారంకు గ్రామ, మండల, జిల్లా పంచాయతీలు..నమోదు చేసుకోవాలి. జనరల్ అంశాలను తప్పనిసరిగా నమోదు చేయాలి. పంచాయతీలు జనరల్ అంశంతో పాటు..తమ పంచాయతి అత్యుత్తమ ప్రదర్శన అంశాన్ని ఎంపిక చేసుకొని నమోదు చేయాలి. నమోదు చేసిన అంశాల వారిగా రికార్డులు, ఫోటోలు, వీడియోలు, ఆప్ లోడ్ చేయాలి.





ధ్రువపత్రంతో సర్పంచి రాజయ్య, పంచాయతీ కార్యదర్శి మహేందర్‌రావు

**దుద్దెనపల్లి పంచాయతీకి జాతీయ పురస్కారం**

నానాజీ దేశ్ ముఖ్ గౌరవ్ గ్రామసభ పురస్కారం కు కేవలం గ్రామ పంచాయతీలు మాత్రమే నమోదు చేయాలి. గ్రామ సభలు, మహిళాసభలు, వార్డుసభలు నిర్వహణ, హాజరు, తదితర అంశాలను నమోదు చేయాలి. గ్రామసభ మినిట్స్, ఫోటోలు, వీడియోలు మొదలైన రికార్డ్స్ అప్ లోడ్ చేయాలి. గ్రామ పంచాయతి డెవలప్ మెంట్ ప్లాన్ (GPDP) పురస్కారం కు కుడా డేటా నమోదు తో పాటు రికార్డులు అప్ లోడ్ చేయాలి.

2017-2018 సంవత్సరానికి సంభందించి నవంబర్ 15 లోగా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున మన రాష్ట్రానికి సంభంధించిన పంచాయతిలు డిసెంబర్ 24 లోగా నమోదు చేసుకోనెందుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ అవకాశం ఇచ్చింది.

**ఎలా ఎంపిక చేస్తారు.**

పంచాయతీలు నమోదు చేసిన అంశాలను బ్లాక్ లెవల్ కమిటీ (BLC) పరిశీలించి, బ్లాక్ స్థాయిలో వడపోసి డిస్టిక్ లెవల్ కమిటీ (DLC) కీ పంపిస్తారు. DLC వారు ఆన్‌లైన్ నమోదు, మరియు రికార్డులు పరిశీలించి, తుది జాభితాను ఎంపిక చేసి..రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు ప్రతిపాదనలు పంపిస్తారు. అన్ని జిల్లాల నుండి వచ్చిన జాభితాలను స్టేట్ పంచాయత్ పెర్ఫామెన్స్ అస్సెస్ కమీటి (SPPAC) పరిశీలించి రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో అవార్డుకు 3-5 గ్రామ పంచాయతిలను, 3-4 మండల ప్రజా పరిషత్ లను, 1-2 జిల్లా పరిషత్ లను ఎంపిక చేస్తుంది. చివరగా కేంద్ర పంచాయతిరాజ్ శాఖకు సంభంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ టీం ఒక్కో పంచాయతిలను రెండు రోజులపాటు సందర్శించి, అన్ని అంశాలను ఫీల్డ్ లెవల్ లో క్షుణ్ణంగా పరిశీలించి, రిపోర్ట్ ను కేంద్ర పంచాయతి రాజ్ శాఖ (MORD)కు సమర్పిస్తుంది. ఎంపిక అయిన సమాచారాన్ని సంభందింత పంచాయతిలకు కేంద్ర పంచాయతి రాజ్ శాఖ సమాచారం అందించి, ఎంపిక చేసిన ప్రదేశంలో ముఖ్య అతిథి తో మేమెంటో తో సత్కరించి నగదును కొంతకాలానికి సంభందిత పంచాయతిల అకౌంట్ లో జమ చేస్తుంది. ఇంత శ్రమిస్తే, ఇన్ని కమిటీలు సంతృప్తి చెందితే అవార్డ్ వస్తుంది. కాబట్టే ఈ అవార్డు గెలుచుకున్న పంచాయతిలు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందడంతోపాటు , మిగతా గ్రామ పంచాయతిలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

**జాతీయ అవార్డ్ పొందిన పంచాయతిలు**

2016-2017 సంవత్సరానికి నానాజీ దేశ్ ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామసభ పురస్కారం , దీన్ దయాల్ ఉపాధ్యాయ్ స్వశక్తి కరణ్ పురస్కారం కింద రాష్ట్రానికి ఎనిమిది అవార్డులు లభించాయి. అలాగే ఈ పంచాయతి పురస్కార్ ను పంచాయతి రాజ్ కమిషనర్ శ్రీమతి నీతూ కుమారి ప్రసాద్ గారు అందుకున్నారు.

ఏప్రిల్ 24,2018 న మధ్యప్రదేశ్ రాష్ట్రం, మాండ్ల జిల్లాలోని రాంనగర్ గ్రామంలో జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంలో ఆయా స్థానిక సంస్థలకు ప్రధాని నరెంద్రమోది పురస్కారాలను అందజేశారు. రాష్ట్రం నుంచి నానాజీ దేశ్ ముఖ్ రాష్ట్రీయ గౌరవ్ గ్రామసభ పురస్కారంకు కరీంనగర్ జిల్లా వె-సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామ పంచాయతి ఎన్నికైంది. దీన్ దయాల్ ఉపాధ్యాయ్ స్వశక్తి కరణ్ పురస్కారం జిల్లా పరిషత్ ల విభాగంలో ఆదిలాబాద్ జెడ్పి, మండల పరిషత్ విభాగంలో పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్,సిద్ధిపేట్ జిల్లా సిద్దిపేట్, గ్రామ పంచాయతిల విభాగంలో సిరిసిల్ల జిల్లా మస్టిపల్లి, సిద్దిపేట్ జిల్లా ఇర్కోడ్, మహబూబ్ నగర్ జిల్లా గంట్లవెల్లి, కరీంనగర్ జిల్లా వెలిచాలలు ఎంపిక అయ్యాయి. ఏప్రిల్ 23 న జబల్పూర్ లో పంచాయతి రాజ్ దినోత్సవానికి రాష్ట్రం నుంచి హాజరైన ప్రతినిధులు డిజిటల్ ఇండియాపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీమతి నీతూ కుమారి ప్రసాద్ గారు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ సుబ్రమణ్యం(Rtd)గారు, డిప్యూటి కమిషనర్ శ్రీ సుధాకర్ గారు, ఈ పంచాయతి అధికారులు శ్రీ సూర్యారావు గారు, శ్రీ రాజయ్య గారు హాజరయ్యారు.

**కోరుకంటి మహేందర్ రావు**

కరీంనగర్,



# పశువుల భీమా - భవిష్యత్తుకు ధీమా

భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలు అని గాంధిమహాత్ముడు అనాడే చెప్పారు. వ్యవసాయానికి పశుపోషణకి అనాది కాలం నుండి విడదీయరాని అనుబంధం ఉంది. గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యవసాయానికి పశుపోషణని అనుబంధరంగంగా చేర్చుకుని వ్యవసాయాన్నిసాగించడం అనేది అందరికీ తెలిసిన విషయమే. పశుపోషణని ఈ విధంగా వ్యవసాయానికి అనుసంధానించుకోవడం ద్వారా రైతుకు ఆహార భద్రత, వాటిని వ్యవసాయంలో వివిధ అవసరాలకు వాడుకోవడం అనగా దుక్కిదున్నడానికి, పశువుల ద్వారా వచ్చే ఎరువును పంటలకు అందించడం జరుగుతుంది. ఈ విదంగా గ్రామీణ ప్రాంతాలలో ఎంతో కీలక పాత్ర

పోషిస్తున్న పశువులకు వివిధ రూపాల్లో వచ్చే ప్రమాదాల ద్వారా వాటి ప్రాణానికి ముప్పు లేకపోలేదు. ఎన్నో ఆశలతో వ్యవసాయ, పాడి అవసరాల నిమిత్తం చాలా పెద్ద మొత్తంలో డబ్బులను చెల్లించి కొనుగోలు చేసిన పశువులు అలా అకస్మాత్తుగా ప్రమాదానికి గురి అయి చనిపోయినప్పుడు రైతులు ముఖ్యంగా పేదలు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఎక్కువ. ఉదాహరణకు:

రోడ్డు ప్రమాదంలో 20 పశువుల మృత్యువాత :

"ఈ సంవత్సరం జూన్ నెలలో మెదక్ జిల్లాలోని టేక్మల్ మండలం బోడ్‌మట్‌పల్లిలో రోడ్డుప్రమాదం జరిగింది. పశువులతో లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 20 పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి. ఒకేసారి 20 పశువులు మృతి చెందడంతో పశువుల యజమాని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాడు."

పిడుగు పడి రెండు ఆవులు??ఎద్దు మృతి:

"అదే విదంగా గతంలో మహబూబ్ నగర్ జిల్లా మండలంలోని వాగ్దేవుపూర్ గ్రామంతో పాటు ముదివెన్ గ్రామంలో పిడుగులు పడి రెండు ఆవులు ఒక ఎద్దు మృతి చెందాయి. దీంతో ఆ రెండు కుటుంబాలవారు రోడ్డున పడ్డాయి

ఇలా వివిధ రూపాల్లో వచ్చే ప్రమాధాలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) పశువుల బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పుడు ఈ పథకం అన్ని జిల్లాలలో అందరికీ అందుబాటులోకి వచ్చింది. కావున గ్రామీణ ప్రాంత మహిళలు పశువుల భీమా చేయించి, వివిధ రూపాల్లో వచ్చే ప్రమాదాలకు ఆర్థిక సహకారాన్ని పొందవచ్చు.

గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ , నిరుపేదల జీవన ప్రమాణాలను మేరుగుపరుచుటకు వారికి ఆధాయాబివృద్ది కార్యక్రమాల కింద కొనుగోలు చేస్తున్న పాడిపశువులు, గొర్రెలు, మేకలు మరియు ఇతర పశువులకు భీమా చేయుట ద్వారా వారికి జీవనోపాదికి భద్రత కల్పించడం జరుగుతుంది.

**పథకం ఉద్ధేశ్యం:**

స్వయం సహాయక సంఘాలలోని నిరుపేద సభ్యుల జీవనాధారమైన పాడి పశువులు, గొర్రెలు మరియు మేకలు ఏదైనా ఆకస్మిక ప్రమాదాలు, ప్రకృతి పైపరిత్యాలు మరియు వ్యాదులు సంభవించినపుడు చనిపోయే అవకాశం ఉంటుంది. అప్పుడు ఆ నిరుపేధ కుటుబం మరింత కోలుకోలేనంతగా పేదరికంలో మునిగి పోతుంది. భీమా చేయడం వలన వచ్చే క్లెయిం డబ్బుల వలన నష్టాన్ని భర్తీ చేసుకోవచ్చును. అందుకే



పాడి పశువులు, గొర్రెలు మరియు మేకలకు భీమా తప్పని సరిగా చేయుంచుటకు పశు భీమా పథకం అమలు చేయాలని నిర్ణయించి అమలు చేస్తున్నారు.

ఈ పథకాన్ని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ సహకారం ద్వారా అమలు చేస్తున్నారు. దీనిలో రెండు రకాల కాల పరిమితి గల భీమా పాలసీలు ఉన్నాయి. అవి:

| పశువుల రకం | కాల పరిధి | ప్రీమియం |
|---|---|---|
| పెద్ద పశువులకు | 3 సం. | 4.8% |
| (ఆవులు,గేదెలు, మొ..) | 1 సం. | 2.25% |
| చిన్న పశువులకు | 3 సం. | 7.5% |
| (గొర్రెలు,మేకలు, మొ..) | 1 సం. | 2.75% |

పై రెండు పథకాలలో పశువు విలువ మొత్తానికి భీమా చేయించినట్లయితే ఆయా కాలాల పరిధి ప్రకారం అట్టి పశువు ప్రమాదానికి గురి అయినా వ్యాధి బారిన పడి మరణించినా ఆ భీమా మొత్తం ఆర్థిక సహాయంగా అందుతుంది. ఉదాహరణకు రూ. 50,000/- విలువ గల పశువుకు 3 సం. కాలానికి 4.8% ప్రీమియం అనగా రూ. 2,400/- ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది. ఒక వేళ ఇట్టి పశువు భీమా చేయించిన 3 సం. ల లోపు చనిపోతే భీమా సొమ్ము అనగా రూ. 50,000/- తిరిగి పొందవచ్చును.

**భీమా చేయించేవిధానం:**

- పశువులను కొన్న సంతలో వెంటనే గ్రామంలోని గోపాలమిత్ర ద్వారా ఇన్సురెన్స్ ట్యాగ్ (చెవి పోగు) వేయించవలెను.
- పశువు పూర్తి పోటో మరియు చెవి పోగు వేసిన తరువాత పోటో (చెవి పోగు నెంబర్ స్పష్టంగా కనపడేవిదంగా) తియించాలి.
- కొన్న వెంటనే అదే రోజు వివరాలను అన్ లైన్ లో నమోదు చేయవలెను. పోటోలను స్కాన్ ద్వారా అప్ లోడ్ చేయాలి.
- ఇట్టి సమాచారాన్ని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారు పరిశీలించి 7 రోజులలోపు పాలసీ నంబర్ జారి చేస్తారు.
- ఇట్టి పాలసీ నెంబర్ ను జిల్లా సమాఖ్య కాల్ సెంటర్ వారు సంబందిత గ్రామ సమాఖ్య సహాయకురాలి ద్వారా లబ్ధిదారులకు తెలియజేస్తుంది.

**క్లెయిం పరిష్కారానికి కావలసిన పత్రాలు:**

- పూర్తి పశువు కనిపించే విధంగా ఫోటో
- చనిపోయిన పశువు 2 ఫోటోలు (చెవి పోగు నెంబర్ స్పష్టంగా కనపడేవిదంగా)
- పశువు పాలసి బాండ్ మరియు గ్రామ సమాఖ్య తీర్మానం
- పై సమాచారాన్ని జిల్లా సమాఖ్య కాల్ సెంటర్ ద్వారా యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారికి స్కాన్ చేసి పంపి క్లెయిం డబ్బులను పొందవచ్చును.

పైన పేర్కొన్నవిధంగా పశువులకు భీమా చేయించడం మరియు ఒక వేళ ఆ పశువు చనిపోయినట్లయితే క్లెయిం పొందడం ఎంతో సులువు అంతేకాదు బయట ఓపెన్ మార్కెట్ లో ఉన్న భీమా పాలసిలతో పోలిస్తే ప్రీమియం చాలా తక్కువ మరియు క్లెయిం పొందడం కూడా చాలా తేలిక మరియు పశువు చనిపోయినప్పుడు ప్రభుత్వ పశువుల డాక్టర్ సర్టిఫికేట్ (దృవీకరణ), పంచనామా అవసరం లేదు. భీమా చేయించడం దగ్గర నుండి క్లెయిం పొందడం వరకు కేవలం గ్రామ సమాఖ్య మరియు గ్రామ సమాఖ్య అసిస్టెంట్ (%ఖూూ%) ద్వారా వారి గ్రామ పరిదిలో మాత్రమే పూర్తి చేసుకోవచ్చును. కేవలం గ్రామ సమాఖ్య ద్రువీకరణ తీర్మానంతో పాటు చనిపోయిన పశువు ఫోటోలు మరియు చెవి పోగు నెంబర్ స్పష్టంగా కనపడేవిదంగా తీసిన ఫోటోలను జిల్లా కాల్ సెంటర్ ద్వారా యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారికి స్కాన్ చేసి పంపి క్లెయిం డబ్బులను సులబంగా పొందవచ్చును.

రవి పూరేటి
సీనియర్ ప్రాజెక్ట్ ఎక్సిక్యూటివ్
సెర్ప్ తెలంగాణ



# ఆమె కరువును జయించెను.

వివేకంతో సేద్యం చేసి రొటీన్ సాగు పద్ధతిని మార్చుకోగలిగితే 'కృషి తో నాస్తి దుర్భిక్షం' అని లావణ్య విజయగాథ నిరూపిస్తుంది.

అతి తక్కువ వర్షపాతంతో నిరంతరం కరువును ఎదుర్కొంటున్న పాలమూరు జిల్లా లోని బంజరు నేలను బంగారు భూమిగా మార్చిందా మహిళ. తెలకపల్లి మండలం కారువంక గ్రామానికి చెందిన కాసిరెడ్డి లావణ్య సాధారణ గృహిణి. భర్త రమణారెడ్డితో కలిసి తమ 25 ఎకరాల పొలంలో పత్తి మిరప, ఆముదం, మొక్కజొన్న పంటలను సాగు చేసేవారు కానీ , రసాయనిక ఎరువులు వాడకం వల్ల భూమి కలుషితమై వ్యవసాయంతో అప్పులపాలైన పరిస్థితుల్లో ప్రకృతి సేద్యం ఆమె జీవితాన్ని మార్చేసింది. సాగు పద్ధతి మార్చుకోవడంతో ఆ కుటుంబం తలరాత మారింది. ఒకప్పుడు నిస్సారమైన భూముల్లోనే ఇప్పుడు బంగారం పండుతుంది. పత్తి, మిర్చి వంటి పంటలను ప్రకృతి సేద్యంలో సాగుచేస్తూ లావణ్య అధికాదాయాన్ని సంపాదిస్తూ వందలాది రైతులను సేంద్రియ సాగు వైపు అడుగులు వేసేలా స్ఫూర్తినిస్తున్నారు.

**రసాయనాల వల్ల కలుషితమైన భూమిని సేంద్రియ సాగుకు అనువుగా ఎలా మార్చారు?**

" పది సంవత్సరాలు పాటు అందరిలాగే రసాయన ఎరువులు, కీటకనాశనుల వాడకంతో ఖర్చులు పెరిగాయి. పెరుగుతున్న ఖర్చులు తగ్గుతున్న దిగుబడులతో 2005 నాటికి ఐదులక్షల అప్పు తేలింది. ఒక సంవత్సరమైతే ఖర్చులన్నీ పోను కేవలం రూ.11 ఆదాయం వచ్చింది. పెరిగిన వడ్డీలు నడ్డి విరిచాయి. ఎకరం రూ. పదివేలకు పదెకరాల పొలం అమ్మి అప్పులు తీర్చాం. ఆ పరిస్థితుల్లో పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం మాలో మార్పు తెచ్చింది. సుభాష్ పాలేకర్ శిక్షణా శిబిరాలకు హాజరయి ప్రకృతి వ్యవసాయమే జీవన మార్గంగా ఎంచుకొని ఆవు మూత్రం కషాయాలను స్వయంగా మా పొలంలో పిచికారి చేస్తూ పంటలు పండిస్తున్నాను.

ముందుగా ఒక సెంటు భూమిలో కనకాంభరాలతో మొదలుపెట్టి, ఇప్పుడు 25 ఎకరాలు అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నాం. జీవామృతం, ఘనజీవామృతం చల్లడం వల్ల ఎర్రలు భూమి పైకి వస్తాయి. అంటే భూమి దున్నినపుడు ఎర్రలు మొత్తం బయటికి వస్తాయి. మీరు మా భూమి చూస్తే తెలుస్తుంది. భూమి మొత్తం గుల్లబారి ఉంటుంది. మా పొలం అంతా వర్మీ





కంపోస్టుతో ఉంటుంది. ఇలా పది ఎకరాలు సాగుచేసి ఉన్న అప్పులన్నీ తీర్చినాం."

**వానలు సరిగా లేవు, సాగునీటి సమస్యను ఎట్లా ఎదుర్కొన్నారు?**

"ఐదున్నర ఎకరాల్లో డ్రిప్ ద్వారా మిర్చి, వరి సాగు చేస్తున్నాం. మిగతా అన్ని పంటలు వర్షాధారంగానే సాగుచేస్తాం. వానలు లేకున్నా కూడా పర్వాలేదు. గతంలో యూరియా, డీఏపీ వేయడం వల్ల భూమి బీడు బారి వర్షం పడ్డప్పుడు నీరు నిలిచేది కాదు. ప్రకృతి సేద్యం చేయడం వల్ల పడ్డనీరు పడ్డట్లు భూమిలోకి ఇంకుతుంది. దున్నడం వల్ల భూమి మొత్తం గుల్లబారింది. దీని వల్ల వర్షం పడటం నెలరోజులు ఆలస్యమైనా తట్టుకునేంత శక్తి మా పంటలకు ఉంది. జొన్న, మొక్కజొన్న, కంది, పత్తి, మిర్చి, ఆవాలు, ధనియాలు, గోధుమలు, మెంతులు, ఈసారి కొత్త సోయాబీన్ కూడా కొత్తగా వేసాం. మంచి దిగుబడి వచ్చింది. రెండు ఆవులున్నాయి. రెండు ఎద్దులున్నాయి. వాటి ఈ జీవామృతం, ఘనజీవామృతం తో నేలను సారవంతం చేస్తున్నాం."

**ఆదాయం ఎలా ఉంది?**

"25 ఎకరాల్లో అన్ని పంటలకు ఏడాదికి 10 నుంచి 15లక్షల వరకూ ఆదాయం వస్తుంది. వీటిలో లేబర్ ఖర్చు ఉంటుంది. విత్తనాల ఖర్చు లేదు. దేశవాళీ విత్తనాలను మేమే తయారు చేసుకుంటాం. మా జిల్లాలో 1000 మంది రైతులకు కూడా ఇచ్చాం. పొలంలో సాయం కోసం ఇద్దరు పనివాళ్లు ఉన్నారు. వారితో పాటు మరో ఇద్దరు మహిళలు కూడా వస్తారు. వారికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 60వేలు ఇస్తున్నాం"

**మీ దిన చర్య ఎలా మొదలువుతుంది?**

"4.30గం॥ నుంచి ఇంటి పనులు మొదలు పెడతాం. మాకు అర ఎకరం స్థలంలో ఇళ్ళు ఉంది. ఇల్లు చిన్నదే కాని చుట్టూ అన్ని రకాల మొక్కలు పెంచాం. దాని శుభ్రం చేసుకుని 7 నుండి 9 గం॥ల వరకు ఫోన్‌లో రైతులకు సలహాలు ఇస్తాం. అనంతరం 9 గం॥లనుండి 5.30 వరకు పొలం పనులు చేసుకుంటాం. నా లాగా ఏ మహిళా రైతు సమస్యలు ఎదుర్కో కూడదనేది నా ఆశయం.

కాబట్టి నేను మా గ్రామమే కాకుండా, వేరే జిల్లాలు, ఇతర రాష్ట్రాల్లో కూడా రైతు శిక్షణా శిబిరాల్లో పాల్గొంటున్నాను."

**సర్కారీ బడి అభివృద్ధికి అవార్డు నగదు**

తెలంగాణ ప్రభుత్వం ఆమెకు ఉత్తమ మహిళా రైతు అవార్డుతో సత్కరించారు. శ్రీశ్రీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ సంస్థ ఈ దంపతులకు 'కృషిరత్న' అవార్డును అందించింది. ఈ ఏడాది ఇండయన్ ఎక్స్‌ప్రెస్ ఉత్తమ మహిళా రైతు అవార్డుని లావణ్య కు అవార్డు ప్రకటించారు. లావణ్య ప్రకృతి సాగు పద్దతులను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయలిస్తే వారి ఊరి స్కూల్ కి ఫర్నిచర్ కోసం ఆమె ఖర్చు చేశారు. దానం చేసేంత ఎలాగూ సంపాదించి లేం కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన అవార్డుని అలా సమాజం కోసం ఉపయోగించామంటారు ఆమె.

**ఖర్చు తగ్గింది. పంట నాణ్యత పెరిగింది.**

హైబ్రిడ్ విత్తనాలకు బదులు దేశీ విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగు మందుల స్థానంలో జీవామృతం, కషాయాలు వాడటంతో ఖర్చు బాగా తగ్గింది. పంట నాణ్యత పెరిగింది. అన్నింటికీ మించి తాము పండించిన పంటకు తామే ధర నిర్ణయిస్తున్నారు. తద్వారా ఆధిక ఆదాయాన్ని పొందుతున్నారు. ఉత్పత్తులను వినియోగదారులకు నేరుగా విక్రయించడంతో నికరాధాయం పెరిగింది. రూ.30 లక్షలు వెచ్చించి 12 ఎకరాల పొలం కొన్నారు. ఇప్పుడు వీరి పొలం ప్రదర్శనా క్షేత్రంగా మారింది. రోజుకు పది మంది వరకు రైతులు వచ్చి సాగు పద్దతులు చూసిపోతుంటారు.

మాలతి.కె



# పల్లెల్లో పాల వెల్లువ

పాడిపంటలు బాగుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. వ్యవసాయానికి పశు సంపద తోడైతే రైతుల జీవనోపాధుల మరింత మెరుగవుతాయి. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా,గుండాల మండలం, సీతారాంపురం, అనంతారం గ్రామాల్లో స్వయం సహాయక గ్రూపులకు చెందిన 150మంది మహిళలకు షార్ప్ స్వచ్ఛంద జీవనోపాధి కల్పన, శిక్షణ పథకాల్లో భాగంగా, పాడి పశువుల పెంపకం పై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

**మెరుగైన జీవనో పాథుల కోసం**

ఎల్ఇడిపి మహిళల జీవనోపాధి మెరుగు పర్చడానికి నాబార్డు ఉద్దేశించిన కార్యక్రమం.

మహిళలకు పశుపోషణపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆదాయం పెంచడం, పాలు అమ్మకాల పై సుస్థిర ఆదాయం వచ్చేలా చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం.

**ఎక్కడ ...** అనంతారం,సీతారాం పురం, జనగాం జిల్లా

**బృందం...** రెండు బ్యాచ్‌లు(150 మంది ఎస్ జి హెచ్ సభ్యులు)

**గతం....** అనంతారం గ్రామజనాభా 2,850.

సీతారాం పురం జనాభా 2,872. అందరూ వ్యవసాయం పై ఆధారపడిన వారే. పశు పోషణ ఉన్నప్పటికీ రైతులకు సరైన దిశా నిర్దేశం లేక పశువుల పెంపకం పై అవగాహన లేక పాల దిగుబడి తక్కువగా ఉండేది. వ్యాధుల పై అవగాహన లేక పశు నష్టం జరిగేది.

**నేడు...**

ఇటీవల ఇక్కడి మహిళలకు షార్ప్ సంస్థ, నాబార్డు జిల్లా అధికారుల ప్రోత్సాహంతో పాడి పశువుల పెంపకం పై శిక్షణ ఇచ్చారు. ప్రసిద్ది చెందిన పశుజాతులు నుండి, పాడికి అనువైన గేదెజాతి పశు జాతులు, విదేశీ గోజాతి గురించి అవగాహన కల్గించారు. పశుగ్రాసం, పశువులకు వచ్చే వ్యాదులు వాటి నివారణ పై అవగాహన కల్గించారు.

**మార్పు...**

గతంలో ఈ రెండు గ్రామాలకు కలిపి రోజుకు 670 లీటర్లు మాత్రమే పాల సేకరణ జరిగేది. నేడు మహిళలకు షార్ప్ సంస్థ నుండి శిక్షణ పొందాక 990 లీటర్ల వరకు పాల ఉత్పత్తి పెరిగింది. వీరి ప్రగతిని గమనించిన బ్యాంకులు కూడా రుణాలివ్వడానికి ముందుకు వస్తున్నాయి.నాబార్డు వాటర్ షెడ్ ప్రాంతంలో ఉన్న ఇక్కడి ప్రజల జీవనోపాధుల మెరుగుదలకు నాబార్డు రుణాలు ఇవ్వడంతో కొందరు పాడిపశువులను కొని సుస్థిర జీవితం గడుపుతున్నారు.

**మాకు ఆత్మవిశ్వాసం పెరిగింది**

“మేం ఎప్పటి నుండో పశువులను పెంచుతున్నాం కానీ వాటి గురించి సరైన అవగాహన లేదు. నాబార్డు,షార్ప్ వారు మాకు ట్రైనింగ్ ఇవ్వడం వల్ల ఆవులు 9-10 మాసాలు పాలిచ్చి 2-3 మాసాలు వట్టి పోతాయి, గేదెలు 7-8 మాసాలు పాలిచ్చి 4-5 మాసాలు వట్టి పోతాయి. వంటి అనేక

విషయాలు తెలుసుకున్నాం. మా పొదుపు సంఘం మహిళలందరం కలుసుకున్నపుడు పశువుల పెంపకం పై ఏ సమస్యలున్నా, చెప్పుకొని పరిష్కారం పొందుతున్నాం."

నూనె ముంతల పద్మ, నెల్లుట్ల ఉమ, చెరిపల్లి కవిత, అనంతారం, జనగాం జిల్లా

**వెలుగు బాట**

"ఎల్ఇడిపి మహిళల జీవనోపాధి మెరుగు పర్చడానికి నాబార్డు ఉద్దేశించిన కార్యక్రమం. సీతారాంపురం,అనంతారం గ్రామ మహిళలకు పశుపోషణపై ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆదాయం పెంచి వారికి సుస్థిర జీవనం కల్పించడం నాబార్డు ప్రధాన ఉద్దేశ్యం. షార్ప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఈ రెండు గ్రామాల్లో 150 మంది స్వయం సహాయక సంఘ మహిళలకు పశు పోషణ పై నిపుణులతో శిక్షణ ఇచ్చాం. ప్రతీ ఒక్కరిలో అవగాహన కలిగి పాల ఉత్పత్తి పెరిగింది. దీని వల్ల గ్రామీణ ఆదాయం పెరిగి పేద మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తున్నారు."

దయామృత, నాబార్డు నల్గొండ జిల్లా అధికారి

**మా ఆదాయం పెరిగింది**

" పశుపోషణ పై శిక్షణ పొందాక మా గ్రామ మహిళల్లో ఐకమత్యం పెరిగింది. నాబార్డు సబ్సిడీతో రుణాలివ్వడంతో రైతులు ఎక్కువ పశువులను కొని పాల ఉత్పత్తి పెంచారు. పాల దిగుబడి పెరగడం వల్ల స్వయం సహాయక గ్రూప్ మహిళలు ఒక్కొక్కరు నెలకు రూ. 5వేల నుండి 8 వేల వరకు ఆదాయం పొందుతున్నారు. వ్యవసాయంలో వచ్చిన నష్టం పాడి వల్ల నివారించుకుంటున్నాం." అంటారు సీతారాం పురం కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ మలిపెద్ది జయమ్మ, రజిత,సుమలత.

**పాల ఉత్పత్తి, కొన్ని ముచ్చట్లు (బాక్స్)**

1. భారత్,పాక్ ,ఈజిప్టు దేశాలలో తప్ప ఇతర దేశాలలో ఆవు పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటున్నది .
2. ఇతర దేశాలలో 85 శాతం ఆవు పాలు 15 శాతం గేదె పాలు ఉత్పత్తి ఉంటున్నది.
3. మన దేశములో కర్నాటక ,కేరళ తమిళనాడు లలో ఆవు పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటున్నది .
4. సంకర జాతి ఆవులలో పాడి కాలములో 5000 లీటర్లు ఉంటే గేదెలలో 3000లీటర్లు మించి లేదు.
5. ఇజ్రాయెల్ దేశములో ఆవులు సగటున 9000లీటర్లు పాలు ఇస్తాయి .

**కె. శ్యాంమోహన్ రావు**



Pradhan Mantri
Awaas Yojana-Gramin
प्रधान मंत्री आवास योजना - ग्रामीण

# కేంద్ర ప్రభుత్వ పథకాలు

**సుగమ్య భారత్ అభియాన్**

దీన్ని అంతర్జాతీయ వికలాంగుల దినమైన 2015 డిసెంబర్ 3న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

దేశంలోని వికలాంగులకు కేద్ర ప్రభుత్వం "సుగమ్య భారత్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభిచింది. మానవ వనరుల విధానం ద్వారా "వికలాంగుల మైత్రీ కార్యాలయాల రూపచిత్రణ చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. వికలాంగుల హక్కులకు సంబంధించి యుఎస్ కన్వెన్షన్‌లోని 9వ అధికరణ నిర్ధేశం మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2007లో భారత్ దీనిపై సంతకం చేసిది. ఈ పథకాన్ని 1995 నాటి వికలాంగుల చట్టంలోని 44.45 సెక్షన్ కింద "సుగమ్య భారత్ అభియాన్" చేపట్టడం జరిగింది.

వికలాంగులైన వారి రవాణా విషయంలో ఏ విధమైన వివక్ష చూపరాదని ఈ చట్టం పేర్కొంటుంది. సుగమ్య భారత్ అభియాన్ కింద 2016 చివరి నాటికి ప్రతి రాష్ట్రంలోను కనీసం 50 ప్రభుత్వ భవనాలు వికలాంగులకు అనుకూలంగా నిర్మించాలనే లక్ష్యంగా నిర్ధేశించారు. అంతేకాదు 2018 మధ్యనాటికి ప్రభుత్వ రవాణాలో కనీసం 25% వికలాంగులకు అనుకూలంగా మార్చాలన్న లక్ష్యంతో పని చేస్తున్నారు. ఒక వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తెస్తారు. దృష్టి లోపం ఉన్న వారు టెలివిజన్ కార్యక్రమాలు స్పష్టంగా వీక్షించేందుకు సహాయపడటానికి వీలుగా ప్రత్యేక సెట్‌టావ్ టాక్సీలు మాట్లాడేందుకు వీలుగా శిక్షణ నిర్వహిస్తున్నారు. "సుగమ్య భారత్" పేరుతో ఒక మొబైల్ యాప్‌ను రూపొందించారు. ఇందులో నగరంలోని ప్రభుత్వ సదుపాయాల సమాచారాన్ని పొందుపరుస్తారు. దీన్ని సుగమ్య భారత్ అభియాన్ కార్యక్రమం కింద ప్రారంభిస్తారు.

**ఇన్నోవేట్ ఇన్ ఇండియా (ఐ3) స్కీమ్)**

2017 జూన్ 30న నేషనల్ బయో ఫార్మా మిషన్‌ను ప్రారంభించింది కేంద్ర ప్రభుత్వం. భారతదేశంలో బయోఫార్మాసూటికల్ అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా దీన్ని ప్రారంభించారు. ఈ మిషన్‌ను అమలు చేసే కార్యక్రమం ఇన్నోవేట్ ఇన్ ఇండియా (ఐ3) కార్యక్రమం. దీనిని కేంద్ర సైన్స్ & టెక్నాలజీ. ఎర్త్ సైన్సెస్, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పిడి శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ 2017 జూన్ 30న ప్రారంభించారు. పరిశోధన భావలకు ఉత్పత్తుల

రూపం ఇచ్చి, క్లినికల్ వ్యాలిడేషన్‌కు మద్దతు అందించి పరిశ్రమకు మరియు విద్యా సంస్థలకు మధ్య కొలాబరేషన్‌కు స్థిరమైన నెట్‌వర్కులు సుసాధ్యం చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక (ఫ్లాగ్‌షిప్) కార్యక్రమంగా చేపట్టింది.

**ఇ-ఎడ్యుకేషన్ అభివృద్ధికి 4 పథకాలు**

2017 జూలై 9న ఇ-ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహించే నాలుగు డిజిటల్ కార్యక్రమాలు గురుపూర్ణిమ సందర్భంగా అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించారు. అవి: సమయం, స్వయం ప్రభ, నేషనల్ అకాడమిక్ డిపాజిటర్, నేషనల్ డిజిటల్ లైబ్రరీ.

**స్వయం :**

ఇది దేశీయంగా రూపకల్పన చేయబడిన బృహత్తర ఓపెన్ ఆన్‌లైన్ కోర్సు. తరగతి గదుల్లో 9వ తరగతి నుంచి పీజీ వరకు బోధించే అన్ని కోర్సులు ఎవరైనా, ఎక్కడి నుంచైనా, ఏ సమయంలలోనైనా దీని ద్వారా పొందవచ్చు. ఇ- ఎడ్యుకేషన్‌లో విద్యార్థుల మధ్య ఉన్న డిజిటల్ అంతరాన్ని తొలగించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం.

**స్వయం ప్రభ :**

విద్యా ప్రమాణాలలో ఏకసామ్యతను సాధించడం కోసం 32 డిటిహెచ్ ఛానళ్ల ద్వారా అధిక నాణ్యతతో కూడిన విద్యాంశాలు విద్యార్థులకు అందించడం.

**నేషనల్ అకడమిక్ డిపాజిటరీ :**

విద్యా సంస్థలు జారీ చేసే అకడమిక్ పత్రాలు నిక్షిప్తం చేసే ఒక డిజిటల్ డిపాజిటరీ. సర్టిఫికెట్లు జారీ చేసే బోర్డులు/యూనివర్శిటీలతో ఎన్ఎడి నేరుగా సమీకృతం చేయబడుతుంది.

**నేషనల్ డిజిటల్ లైబ్రరీ :** ఇది 6.5 మిలియన్ పుస్తకాలు కలిగి ఉన్న పెద్ద ఆన్‌లైన్ లైబ్రరీ. ఇంగ్లీతోపాటు అన్ని భారతీయ భాషలలో అనేక పుస్తకాలు చదువుకోవడానికి ఇది వీలు కల్పిస్తుంది.




**జిజ్ఞాస కార్యక్రమం**

2017 జూలై 6న న్యూఢిల్లీలో మంత్రులు హర్షవర్ధన్ మరియు ప్రకాష్ జవదేకర్‌లు ప్రారంభించారు. విద్యార్థులు మరియు శాస్త్రవేత్తలను శాస్త్రీయంగా అనుసంధానం చేసే కార్యక్రమం ఇది. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) మరియు కేంద్రీయ విద్యాలయ సంఘటన (కెవిఎస్) చేతులు కలిపాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులలో శాస్త్రీయ జిజ్ఞాసను పెంపొందించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ప్రతి సంవత్సరం లక్ష మంది విద్యార్థులు, 1000 మంది ఉపాధ్యాయులు లక్ష్యంగా దేశంలోని 1151 కేంద్రీయ విద్యాలయాలు 38 సిఎస్ఐఆర్ లేబోరేటరీలతో అనుసంధానం చేస్తారు. ప్లాటినం జూబ్లీ సంవత్సరంలోకి అడుగిడిన సిఎస్ఐఆర్ జాతీయ స్థాయిలో చేపట్టిన ప్రధాన కార్యక్రమాలలో ఇది కూడా ఒకటి.

**ప్రధాన మంత్రి వయో వందన యోజన**

2017 జూలై 21 అరుణ్‌జైట్లీ ప్రారంభించారు. 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఉద్దేశించిన ఈ పథకంలో వారు పెట్టిన పెట్టుబడిపై 10 సంవత్సరాలపాటు 8% వడ్డీని పొందుతారు. ఈ పథకం నిర్వహణను భారత

జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి)కి అప్పగించారు. ఈ పథకాన్ని ఎల్ఐసి ద్వారా ఆన్‌లైన్‌లోగాని, ఆఫ్‌లైన్‌లోగాని కొనుగోలు చేయవచ్చు. ఈ పథకాన్ని జిఎస్‌టి నుంచి మినహాయించారు. పెన్షన్‌ను 10 సంవత్సరాల కాలంలో పథకాన్ని కొనుగోలు చేసిన దానిని (నెల/త్రైమాసికం/ అర్థ సంవత్సరం/ సంవత్సరం) ఆధారంగా చెల్లిస్తారు. 10 సంవత్సరాల తరువాత చివరి పెన్షన్ వాయిదాతోపాటు కొనుగోలు మొత్తాన్ని కూడా తిరిగి చెల్లిస్తారు. పథకాన్ని కొనుగోలు చేసిన 3 సంవత్సరాల తరువాత కొనుగోలు వ్యయంలో 75% వరకు రుణం ఇస్తారు. నెలవారీ కనిష్ట కొనుగోలు ధర సంవత్సరానికి రూ. 1,50,000. దీనికి నెలకు రూ. 1,000 చొప్పున పెన్షన్ చెల్లిస్తారు. గరిష్ట కొనుగోలు ధర రూ. 7,50,000. దీనికి నెలకు రూ. 5,000 పెన్షన్ చెల్లిస్తారు.

**ఉడాన్ స్కీమ్**

2017 ఏప్రిల్ 27న హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లా విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోడీ దీన్ని ప్రారంభించారు. విమానయానాన్ని సామాన్యుడికి అందుబాటులోకి తెస్తూ ప్రాంతీయ విమానాశ్రయాల మధ్య అనుసంధానాన్ని పెంచడం. ఈ పథకం క్రింద విమానాల్లో గంట ప్రయాణానికి సీటు ధరను రూ. 2500గా నిర్ణయించారు. ఇందుకోసం కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ విమానయాన సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది. సిమ్లా నుంచి ఢిల్లీకి వెళ్లే మొదటి ఉడాన్ విమానాన్ని ప్రధానమంత్రి సిమ్లా ఎయిర్‌పోర్టులో ప్రారంభించారు.

కడప- హైదరాబాద్, నాందేడ్.. హైదరాబాద్ సెక్టార్లకు కూడా ఉడాన్ విమానాలు ప్రధానమంత్రి ప్రారంభించారు. మార్కెట్ ఆధారిత యంత్రాంగం ద్వారా ప్రాంతీయ కనెక్టివిటీని ఉద్దేశించే విధంగా ఇటువంటి పథకాన్ని ప్రారంభించడం ప్రపంచంలోనే ఇదే మొదటిసారి. ఈ పథకాన్ని రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ (ఆర్‌సిఎస్) పేరుతో 2016 అక్టోబర్‌లో ఆవిష్కరించగా, విమానాలు 2017 ఏప్రిల్ 27 నుంచి ప్రారంభించడం జరిగింది. 2016 జూన్ 15 విడుదల చేసిన జాతీయ పౌర విమానయాన విధానంలో ఉడాన్ పథకం ఒక కీలక అంశంగా ఉంది. ఈ పథకం క్రింద 70 విమానాశ్రయాలు అనుసంధానం చేస్తారు.

**యువిన్ కార్డులు :**

2018 ఏప్రిల్ 'అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రత' ఈ పథకం కింద అసంఘటిత రంగంలోని 47 కోట్ల మందికిపైగా కార్మికులకు 'యువిన్' కార్డులు మంజూరు చేస్తారు. 'యువిన్' అంటే అన్ ఆర్గనైజ్డ్ వర్కర్ ఇండెక్స్ నంబరు. దీని ప్రకారం ప్రభుత్వం ప్రతి కార్మికుడికి ఒక విశిష్ట సంఖ్యను కేటాయిస్తుంది. ఈ సంఖ్యను ఆధార్‌తో అనుసంధానిస్తారు.

**ప్రధాన మంత్రి రీసెర్చి ఫెలోషిప్ (PMRF)**

ప్రతిష్టాత్మక సంస్థల్లో బీటెక్ చదువుతున్న విద్యార్థులకు పీహెచ్‌డీ చేసే అవకాశం 2018-19 విద్యా సంవత్సరం నుండి ఈ పథకం అమల్లోకి రానుంది. ఏటా వెయ్యి మంది చొప్పున మూడేళ్లలో 3 వేల మందికి ఫెలోషిప్ అందజేసిన వారిని పరిశోధన వైపు వెళ్లేలా ప్రోత్సహించాలన్నది లక్ష్యం. ఈ పథకం జాతీయ సమన్వయకర్తగా హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ఉదయ్ బి దేశాయ్‌ను కేంద్ర మానవ వనరుల శాఖ నియమించింది. బీటెక్‌లో కనీసం 8 గ్రేడ్ సాధించడంతోపాటు పరిశోధనపై ఆసక్తి ఉన్న వారికి అవకాశమిస్తారు.

**సౌభాగ్య:**

2017 సెప్టెంబర్ 25న ప్రధాన నరేంద్ర మోడీ ప్రారంభించారు. దేశంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని విద్యుత్ కనెక్షన్‌లోని పేదలందరికీ ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు ఈ పథకంకు అయ్యే వ్యయం రూ. 16,320 కోట్లు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన క్రింద ఖర్చు చేస్తారు.

**షాదీ శగున్ పథకం :**

మైనార్టీలలోఉన్నత చదువులు ప్రోత్సహించేందుకు ఈ పథకం కింద డిగ్రీ పూర్తి చేసిన ముస్లిం యువతులకు రూ. 51,000లు అందజేస్తారు. మౌలానా ఆజాద్ ఫౌండేషన్ అందించే స్కాలర్‌షిప్ అర్హత సాధించిన వాళ్లందరూ ఈ పథకం కింద అర్హులు.

**పెన్సిల్ పోర్టల్ :**

2017 సెప్టెంబర్ 26న రాజ్‌నాథ్‌సింగ్ ప్రారంభించారు. దేశంలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర కార్మిక




శాఖ 'ప్లాట్‌ఫాం పర్ ఎఫెక్టివ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఫర్ నో చైల్డ్ లేబర్ (PENCIL). బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించే లక్ష్యంగా ఈ ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రవేశపెట్టారు.

**ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్ :**

2016 అక్టోబర్ 31న న్యూఢిల్లీలో ప్రారంభించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోను ఆయా ప్రాంతాలలో ప్రాచుర్యంలో ఉన్న ప్రత్యేక కళలు, సంస్కృతులను ఏకతాటిపైకి తీసుకురావడం సహ పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచటం.

**అజీవక్ గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన**

గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ 'అజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన' అనే ఈ ఉప పథకాన్ని ప్రారంభించాలని 2017 ఆగస్టు 10న నిర్ణయించారు. వెనుకబడిన ప్రాంతాల్లో స్వయం సహాయక బృందాలు ఈ పథకం క్రింద రోడ్డు రవాణా సర్వీసులు నిర్వహిస్తాయి. మారుమూల ప్రాంతాలకు చవకగా రవాణా సౌకర్యాలు ఏర్పడటమే కాకుండా, ఇతర ప్రాంతాలతో అనుసంధానం పెరిగి, విద్య, వైద్యం, మార్కెట్ వసతులు అందుబాటులోకి వస్తాయి. స్వయం సహాయ బృందాలకు ఉపాధి కూడా కల్పించినట్లవుతుంది. లబ్దిదారుడైన స్వయం సహాయక బృంద సభ్యుడు వాహనం కొనుగోలు చేయడానికి కమ్యునిటీ ఆధారిత సంఘాలు కమ్యూనిటి ఇన్‌వెస్ట్‌మెంట్ ఫండ్ నుంచి రూ. 6.50 లక్షలు వరకు వడ్డీ లేని రుణాలు అందజేస్తాయి. ఈ పథకాన్ని తొలుత పైలెట్ ప్రాతిపధికన దేశంలో 250 బ్యాంకుల్లో అమలు చేస్తారు. ప్రతి బ్యాంక్‌లో 6 వాహనాల వరకు కేటాయిస్తారు. మొదటి సంవత్సరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహ మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరాఖండ్ 52 బ్యాంకుల్లో ఈ పథకాన్ని అమలు చేస్తారు.

**ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ యోజన**

2016 నవంబర్ 20న నరేంద్ర మోడీ ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ప్రారంభించారు. దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న గ్రామీణ పేదలందరికీ 2022వ సంవత్సరం నాటికి చౌకగా, పర్యావరణ పరంగా సురక్షితమైన భద్రత కల్గిన పక్కా గృహాల్ని అందించడమే లక్ష్యం. లబ్ధిదారులను 2013 సామాజిక ఆర్థిక జనగణన డేటా ఆధారంగా ఎంపిక చేస్తారు. దానిని గ్రామసభ ద్వారా ధ్రువపరుస్తారు. సరైన లబ్ధిదారుల ఎంపిక, పనుల పురోగతిని పరిశీలించడం కోసం ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) 'స్పేస్ టెక్నాలజీ'ని వినియోగిస్తారు. ఈ పథకం క్రింద నివాస గృహాల నిర్మాణంతోపాటు పాతబడిన కచ్చా ఇళ్ల నిర్మాణానికి కూడా నిధులు అందించడం జరుగుతుంది. గృహాల నిర్మాణ వ్యయాన్ని రూ. 1.5లక్షల నుంచి రూ. 1.6లక్షలకు పెంచడం జరిగింది. లబ్ధిదారులు కోరుకుంటే, రూ. 70,000 వరకు రుణ సౌకర్యం కూడా కల్పిస్తారు. స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఐటి/డెబిట్ ఆధార్ ప్లాట్‌ఫామ్, డిజిటల్ ఇండియా, ప్రధానమంత్రి జనధన్ యోజన మొదలగు పథకాలను ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన కలుపుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు అనుగుణంగా ఇంటి అవసరాలను బట్టి, వైపరీత్యాలు తట్టుకునే విధంగా 200కు పైగా డిజైన్లు అనుమతించడం జరిగింది.

**రాష్ట్రీయ వయోశ్రీ యోజన**

2017 ఏప్రిల్ 1న సామాజిక, సాధికారత మంత్రి థావల్‌చంద్ గెహ్లాట్ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో ప్రారంభించారు. ఈ పథకం క్రింద దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న సీనియర్ సిటిజన్లకు సహాయక సామాగ్రి, అసిస్టెడ్ లైమిడ్

డివైసెస్‌ను ఉచితంగా అందజేస్తారు. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన 'ఆర్టిఫీసియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్' అమలు చేస్తుంది. ఈ పథకం ద్వారా 5,20,000 మంది సీనియర్ సిటిజన్లు లబ్ధిపొందుతున్నారు. ఈ పథకం అమలుకు అయ్యే వ్యయాన్ని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఫండ్ నుండి ఖర్చు చేస్తారు. లబ్ధిదారుల్లో 30% మంది మహిళలు ఉండాలి. ఈ పథకానికి 2019-20 నాటికి రూ.483.6కోట్లు వ్యయం కానుంది.

**అటల్ భుజల్ యోజన**

అటల్ భుజల్ యోజన కేంద్ర ప్రభుత్వం రూ .6,000 కోట్లమంది ప్రతిష్టాత్మకమైన నీటి పరిరక్షణ పథకం. ఈ పదకం యొక్క ప్రధాన లక్ష్యాలు భూగర్భజల స్థాయిని పునరుద్ధరించడం మరియు వ్యవసాయ ప్రయోజనాల కోసం తగిన నీటి నిల్వను సృష్టించడం; ఉపరితల జల వనరుల పునరుజ్జీవనం, కాబట్టి భూగర్భజల స్థాయిని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పెంచవచ్చు; భూగర్భజల వనరులను రీఛార్జింగ్ చేయడం మరియు స్థానిక స్థాయిలో ప్రజలను పాల్గొనడం ద్వారా నీటిని సనుర్ధవంతంగా ఉపయోగించడం.

**సమగ్ర శిక్షా పథకం**

2018 మే 24న సూసవ వనరుల అభివృద్ధి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ సమగ్ర శిక్షా పథకాన్ని భారతదేశంలో పారకాల స్థాయిలో విద్య నాణ్యత మెరుగుపరచడంతో ప్రారంభించింది. ఇది డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉంటుంది మరియు పాఠశాల విద్యా వ్యవస్థలో నైపుణ్యం అభివృద్ధిని ప్రవేశపెడుతున్న ఒక విస్తృతమైన కార్యక్రమం. కార్యక్రమంలో పాఠశాలల్లో లైబ్రరీలను పటిష్టపరిచేందుకు ఐదు వేల నుండి ఇరవై వేల రూపాయల వార్షిక మంజూరు ఉంటుంది. ఈ పథకం పూర్వ పాఠశాల నుండి క్లాస్ 12 స్థాయి వరకు పాఠశాల విద్యను పూర్తిగా సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ), రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA), మరియు ఉపాధ్యాయ విద్య (TE) యొక్క అంశాలతో ఏకీకృతం చేస్తుంది.

**జాతీయ వెదురు మిషన్**

వెదురు రైతుల ఆదాయాన్ని పెంచడానికి ఈశాన్య రాష్ట్రాలలో వాణిజ్య వెదురు సాగును ప్రోత్సహించేందుకు 2018 బడ్జెట్‌లో జాతీయం బాంబూ మిషన్ ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించబడింది. కేంద్ర ప్రభుత్వం రూ. 1,290 కోట్లు దేశంలో పరిశ్రమగా వెదురు ఉత్పత్తి యొక్క సంపూర్ణ అభివృద్ధిని ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది వెదురు రైతులు మరియు వెదురు తోటలను కలిగి ఉన్న సంఘాలకు ఆదాయం నిరంతర వనరును అందిస్తుంది. వెదురు గృహాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ ప్రధాన కార్యక్రమమైన ప్రధాన్‌మంత్రి ఆవాస్ యోజన క్రింద ఈ మిషన్ను ఉపయోగించుకునే ప్రతిపాదన ఉంది.

**రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్**

2018 ఏప్రిల్ 24న ప్రధాని నరేంద్రమోడీ మధ్యప్రదేశ్‌లో ఉన్న మాండ్లా జిల్లాలోని రామ్‌నగర్‌లో ప్రారంభించారు. పంచాయితీరాజ్ వ్యవస్థను పటిష్టపరిచేందుకు కేంద్రం, రాష్ట్రాల వాటా 60 : 40 కాగా ఈశాన్య రాష్ట్రాలకైతే అది 90 : 10గా నిర్ధారించారు. 2018-22 కాలానికిగాను ఈ పథకానికి అయ్యే వ్యయం 7255.50కోట్లు.

**'దర్పణ్' :**

2017 డిసెంబర్ 21న న్యూఢిల్లీలో ప్రారంభించారు. గ్రామీణ వినియోగదారుల కొరకు తపాలా సేవలు మెరుగుపరిచేందుకు న్యూ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా గ్రామీణ ప్రజలకు తక్కువ సాంకేతికతతో ఆర్థిక సేవలు అందించటం, ఆర్థిక సాధికారత సాధించటం. దేశంలో మొత్తం 1.29 లక్షల పోస్ట్ ఆఫీసులు ఉండగా వాటిలో ఇప్పటి వరకు 43,171 బ్రాంచ్ పోస్టాఫీసులు దర్పణ్ ప్రాజెక్టులో భాగంగా చేర్చారు. మిగతా వాటిని దశలవారీగా 2018 మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**అటల్ భూ జల్ యోజనశ్రీ**

2018 ఏప్రిల్ 1 నుంచి దేశంలో భూగర్భజలాలు పెంపునకు భూగర్భ జలాలు అడుగంటిన కరువు పీడిత ప్రాంతాల్లో వీటిని రీచార్జ్ చేసేందుకు వీలుగా రూ.6000 కోట్లతో అటల్ భూ జల్ యోజన పథకాన్ని చేపట్టింది.

**ఎమ్. ప్రదీప్ కుమార్**
రిసెర్చ్ అసోసియేట్
టి.ఎస్.ఐ.ఆర్.డి



# గ్రామసభ

రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్లే నేరుగా పరిపాలనలో పాలుపంచుకొనే అవకాశాన్ని భారతదేశ పౌరులకు 73వ రాజ్యాంగ సవరణలు కల్పించాయి. వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థకు గ్రామసభ పునాది వంటిది. ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకతను సాధించటమే గాక గ్రామ పంచాయతీని ప్రజలకు జవాబుదారీగా మలచటంలో గ్రామసభ కీలక పాత్ర వహిస్తుంది. రాజ్యాంగంలోని 243 (ఎ) అధికరణ తెలంగాణ పంచాయితీ రాజ్ చట్టం 2018 లోని సెక్షన్-6 గ్రామ సభ ఏర్పాటు గూర్చి వివరిస్తుంది.

- రెండునెలలకొకసారి అనగా సంవత్సరానికి ఆరు గ్రామసభలను జరపాలి.
- సంవత్సరములో జరుపు 6 గ్రామసభలలో, ఒకటి లప్పక మహిళలకు సంబంధించిన విషయములు ఆర్థికాభివృద్ధి, మహిళా సాధికారత పై చర్చ. రెండవది వికలాంగులు, వృద్ధుల సమస్యలు మరియు వాటి నివారణకు తీసుకోవలసిన అంశాలపై చర్చ
- గ్రామపంచాయతీలోని ఓటర్ల జాబితాలో ఉన్నవారందరూ గ్రామసభ సభ్యులు.
- ప్రస్తుతం గ్రామ సభ యొక్క సమావేశాన్ని పంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేయాలి. ప్రత్యేక అధికారి అధ్యక్షత వహిస్తారు. గ్రామ పంచాయతీ సరిహద్దుల లోపల సభ్యులందరూ కూర్చోవటానికి అనువైన ప్రాంతంలో గ్రామ సభ సమావేశం నిర్వహించాలి. సూర్యోదయం తరువాత సూర్యాస్తమయం లోపు అంటే పగటివేళ ఎప్పుడైనా జరుపవచ్చు.
- గ్రామ సభలో అన్ని వర్గాల వారు ముఖ్యంగా షెడ్యూల్డు కులాల షెడ్యూల్డు తెగల వారు, మహిళలు మొదలగు వారు చర్చలలో పాల్గొని వారి అభిప్రాయాలను, సమస్యలను తెలియ పర్చేందుకు, ఇతరత్రా సలహాలు, సూచనలు చేసేందుకు ప్రోత్సహించాలి.
- గ్రామ సభ సభ్యులలో 10శాతం సభ్యులు గాని, 50 మంది గానీ (ఏ సంఖ్య ఎక్కువైతే అంత మంది) వ్రాత పూర్వకంగా అభ్యర్ధించినప్పుడు ప్రత్యేక అధికారి గ్రామ సభ సమావేశం ఏర్పాటుచేయాలి.
- గ్రామ సభ నిర్వహణ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. గ్రామసభ నోటీసును, గ్రామంలో దండోరా వేయించటం, గ్రామంలోని మూడు ముఖ్య ప్రదేశాలలో మరియు గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసుబోర్డుపై అంటించటం ద్వారా జారీచేయాలి.

**గ్రామ సభ నిర్వహణ తేదీలు గ్రామపంచాయతీ నిర్ణయించాలి**

వివిధ సంక్షేమ పథకాల అమలుకు లబ్దిదారులను గుర్తించుట మొదలగు వాటి కొరకు అవసరాన్ని బట్టి సం॥లో ఎన్ని పర్యాయాలు అయినను గ్రామసభ జరిపించవచ్చు.

**గ్రామ సభ నిర్వహణకు కోరం కలదు.**

1. 500 మంది ఓటర్ల వరకు - 50 సభ్యులు
2. 501 నుండి 1000 ఓటర్ల వరకు - 75 సభ్యులు
3. 1001 నుండి 3000 ఓటర్ల వరకు -150 సభ్యులు



4. 3001 నుండి 5000 ఓటర్ల వరకు -200 సభ్యులు
5. 5001నుండి10,000 ఓటర్ల వరకు -300 సభ్యులు
6. 10000 అంతకు మించి ఓటర్లకు - 400 సభ్యులు

అయితే కాలసిన సభ్యుల సంఖ్య లేనందున గ్రామ సభ సమావేశము జరగవలసిన సమయమునకు గ్రామసభ ఒక గంట లోపున జరగనప్పుడు దానిని వాయిదా వేయవలెను. అట్లు వాయిదా వేయబడిన సమావేశమును రెండు గంటల తరువాత ఏదైన సమయములో జరపవలెను. అవసరమైన కోరము లేకుండా వాయిదా వేయబడిన సమావేశములోని కార్యకలాపములను నిర్వహించవలెను

- గ్రామసభకు ఈ క్రింది తెలిపినవారు హాజరు కావచ్చు
- గ్రామసభ సభ్యులు అనగా గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో నమోదయిన ఓటర్లందరు.
- గ్రామ పంచాయతీ పరిధిలో పని చేయుచునకన అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావలెను.
- శాసన సభ సభ్యులు, శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు కూడా హాజరుకావలెయును.
- మండల పరిషత్తు అభివృద్ధి అధికారి, తహసీల్దారు, విస్తరణాధికారి(పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి), జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, మరియు గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో పనిచేస్తున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ శాఖల సిబ్బంది కూడా హాజరుకావలెను.
- గ్రామ పరిధిలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, పౌర సంఘాల వంటివి కూడ పాల్గొనవచ్చు
- పంచాయతీరాజ్ కమీషనరు, జిల్లా కలెక్టరు, జిల్లా స్థాయి అధికారులు కూడా వీలును బట్టి హాజరు కావచ్చును.

**గ్రామ సభలో అవసరాల ప్రాధాన్యీకరణ చేయవలసిన ప్రాతిపదిక :**

- గ్రామ సభలో గుర్తించిన ప్రజల అవసరాలు తీర్చటానికి సరిపడినన్ని నిధులు గ్రామపంచాయతీ వద్ద లేనప్పుడు అవసరాలను నిధుల లభ్యత దృష్ట్యా ప్రాధాన్యీకరించవలసి వస్తుంది. అవసరాలను ప్రాధాన్యీకరించే సందర్భంలో
- ఏ పనిని చేపడితే ఎక్కువ మందికి లబ్ది చేకూరుతుందో ఆ పనికి ప్రాధాన్యతనివ్వాలి.
- షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, మహిళలు, వికలాంగుల వంటివారికి లబ్ధిచేకూరే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఒకవేళ ఒకే సమస్యకు రెండు రకాల పరిష్కారాలు న్నట్లయితే ఏ పరిష్కార మార్గం వల్ల ఖర్చు తక్కువ అవుతుందో ఆ మార్గాన్ని ఎంచుకోవటానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

**గ్రామసభలో తీర్మానాలను ఆమోదించేందుకు పాటించాల్సిన పద్ధతి :**

అజెండాలో పొందుపర్చిన అంశాలను గ్రామసభలో చర్చించి ఆమోదించే సందర్భంలో హాజరయిన సభ్యులలో మెజారిటీ సభ్యుల అభిప్రాయాన్ని కోరుతూ తీర్మానం ఆమోదం కోసం చేతులు ఎత్తటం ద్వారా అంగీకారాన్ని తెలుపవలసినదిగా సభ్యులను కోరవచ్చు.

**గ్రామ సభలో చర్చించవలసిన అంశాలు :**

⇨ గ్రామ పంచాయతీ వార్షిక లెక్కల వివరాలు, ఆడిట్ నివేదిక
⇨ గత సంవత్సరపు పరిపాలనా నివేదిక
⇨ వర్తమాన సంవత్సరపు కార్యాచరణ ప్రణాళిక లేక బడ్జెట్టులో పొందుపర్చని ఏదైనా కొత్త కార్యక్రమం
⇨ గ్రామ సభలో గ్రామ పంచాయతీ నిర్వహిస్తున్న మరియు ప్రజలకు ముఖ్యావసరాలైన త్రాగునీరు, పారిశద్ధ్యం మొదలైన అంశాలను కూడా చర్చించవచ్చును.
⇨ ప్రస్తుతమున్న పన్నులను పెంచుటకు లేదా కొత్తగా విధించుటకు ప్రతిపాదనలు
⇨ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు లబ్దిదారుల ఎంపిక, పథకములు అమలు చేయదగు స్థలముల ఎంపిక - ఉదా:వికలాంగుల, వృద్ధాప్య పింఛన్లు, బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకం మొ॥నవి.
⇨ ప్రభుత్వం నిర్దేశించిన ఇతర విషయాలపై చర్చించవచ్చు - ఉదా: గ్రామంలో భూమిలేని పేదల గుర్తింపు, వలసలు పోతున్న వారి స్థితిగతుల వివరాలు.
⇨ గ్రామానికి సంబంధించిన వ్యవసాయోత్పత్తి పథకాలు
⇨ గ్రామ స్వచ్ఛంద కార్యకర్తల పనితీరు
⇨ ఋణాల వినియోగం
⇨ రక్షణ, శ్రామిక బ్యాంకుల పనితీరు
⇨ సహకార సంస్థల కార్యకలాపాలు
⇨ గ్రామ పంచాయతీలకు దాఖలు కాబడిన పోరంబోకు




భూముల వివరాలను తెలుపు జాబితా తదితర అంశాలు

- ⇨ ఇండ్లు, ఇతర స్థిరాస్థుల బదిలీలను తెలిపే జాబితా, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు
- ⇨ గ్రామ పంచాయతీకి పన్నులు బకాయి పడిన వారి జాబితా వంటి విషయాలు కూడా గ్రామ సభలో చర్చించవచ్చు.

**గ్రామ సభలో సర్పంచ్ / ప్రత్యేక అధికారి పాత్ర :**

- ♦ గ్రామసభకు సర్పంచ్ అధ్యక్షత వహించాలి.
- ♦ గ్రామ సభ సమావేశ చర్యలను నమోదుచేయటానికై ప్రత్యేకంగా కేటాయించిన మినిట్సు పుస్తకం నందు అధ్యక్ష స్థానంలో ఉన్న సర్పంచ్/ ప్రత్యేక అధికారి తీర్మానాలను నమోదు చేసి సంతకం చెయ్యాలి.
- ♦ గ్రామసభ ముందుంచిన విషయాలపై సభ్యులు వేసిన ప్రశ్నలకు అధ్యక్షస్థానంలో ఉన్న సర్పంచ్/ప్రత్యేక అధికారి సమాధానం ఇవ్వవచ్చు.
- ♦ గ్రామసభ సమావేశంలో చేయబడిన సూచనలపై సర్పంచ్ /ప్రత్యేక అధికారి తగు చర్యలు తీసుకోవాలి.
- ♦ అధిక సంఖ్యలో సభ్యులు హాజరు అయ్యేలా శ్రద్ధ వహించాలి.

**గ్రామ సభ నిర్వహణలో పంచాయతీ కార్యదర్శి పాత్ర :**

గ్రామసభ నిర్వహణలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పాత్ర కీలకమైనది. పంచాయతీ కార్యదర్శి నిర్వర్తించే విధులను 3 దశలుగా విభజించవచ్చు.

**1. గ్రామ సభ సమావేశానికి ముందు :**

సర్పంచ్/ప్రత్యేక అధికారితో సంప్రదించి గ్రామ సభ అజెండా రూపొందించటం, గ్రామ సభ నోటీసు జారీచేయటం, గ్రామ సభ సమావేశ వివరాలను విస్తృతంగా ప్రచారం కావించటం, గతసమావేశపు తీర్మానాలపై తీసుకొన్న చర్యల నివేదికను రూపొందించటం, గ్రామ సభ ముందుంచవలసిన సమాచారాన్ని తయారు చేసుకోవటం, గ్రామ సభకు హాజరు అయ్యే ప్రజలకు అవసరమయ్యే త్రాగు నీరు, సౌకర్య వంతంగా కూర్చునేందుకు తగిన సదుపాయాలు కలుగచేయటం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి విధులు పంచాయతీ కార్యదర్శి నిర్వర్తించాలి.

**2. గ్రామ సభ జరుగుతున్న సమయంలో ....**

గ్రామ సభకు హాజరు అయిన సభ్యుల హాజరు నమోదుచేయాలి. గత సమావేశపు నిర్ణయాలపై తీసుకొన్న చర్యల నివేదికను సమర్పించటం, అజెండా ప్రకారం సభను నిర్వహించటంలో, గ్రామ సభ చర్యల నమోదుకు సర్పంచ్/ ప్రత్యేక అధికారికి సహకరించటం వంటివి చెయ్యాలి. గ్రామ సభ యొక్క ప్రతి వ్యవహారమును ప్రతి నిమిషయు విడియో తీయవలెను. మరియు ప్రొసిడింగన్సను వెబ‌సైటలో ఉంచవలెను.

**3. గ్రామసభ అనంతరదశ :**

గ్రామసభ అనంతరం గ్రామ సభ తీర్మానాలను అమలు చేసే నిమిత్తం సర్పంచ్/ప్రత్యేక అధికారితో సమన్వయం చేయటం. గ్రామ సభ నిర్వహణ పై ఉన్నత అధికారులకు నివేదికను పంపించుట చేయాలి.

**గ్రామ సభ నిర్వహణలో స్వయం సహాయక సంఘాలు/వినియోగ దారుల సంఘాలు పాత్ర :**

గ్రామపంచాయతీ పరిధిలో పనిచేసే నీటి వినియోగ దారుల సంఘాలు, విద్యా కమిటీలు, తల్లుల కమిటీలు, మహిళా స్వయం సహాయక సంఘాల గ్రామైక్య సంఘాలు, గ్రామ త్రాగునీరు పారిశుద్ధ్య కమిటీ, గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య కమిటీ, వాటర్‌షెడ్ కమిటీ, వనసంరక్షణ సమితులు ఏదో ఒక్క రంగానికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుండటం వల్ల ఈ కమిటీల విధుల నిర్వహణలో ఇతర రంగాల నుండి అవసరమయిన సహాయాన్ని అర్థించటానికి, కమిటీలు చేపట్టిన పనుల ప్రగతిని గ్రామస్థుల దృష్టికి తీసుకొనివచ్చి గ్రామస్థుల సహాయాన్ని అర్థించటానికి గ్రామ సభ ఒక చక్కని వేదికగా ఉపయోగపడుతుంది. గ్రామసభకు సభ్యుల హాజరు పెంచటానికి కూడా ఈ కమిటీలు తోడ్పడును.

తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018 పరిచ్ఛేదము 33 ప్రకారం చట్టంలో నిర్దేశించిన విధంగా ఒక గ్రామసభ జరిపిన తరువాత రెండవ గ్రామసభ జరుగుటకు మధ్య రెండు మాసముల సమయం మించిన యెడల, అప్పటి నుండి 10 రోజుల లోపుగా గ్రామసభ తప్పక నిర్వహించవలెను. లేనిచో సర్పంచ్/ప్రత్యేక అధికారి పదవిని కోల్పోయే అవకాశం కలదు.ప్రత్యేక అధికారిపై శాఖపరమైన చర్యలు తీసుకొనుటకు అవకాశము కలదు

బి.లింబగిరిస్వామి
డి.పి.ఓ (రి), ఎస్.ఆర్.పి,
సిడిపి&ఎ, టిఎస్ఐఆర్‌డి

# ప్రభుత్వ ఉద్యోగుల సెలవు నియమాలు

1933 సంవత్సరములోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సెలవు నియమాలు, తెలంగాణా రాష్ట్రము ఏర్పడిన తరువాత వాటిని యథాతథంగా, అన్వయించుకుంటు, ప్రాథమిక నియమాలు (ఫండమెంటల్ రూల్స్) అనుబంధం 3లో చేర్చబడినవి.

**సెలవుల రకాలు:**

- ఆకస్మిక సెలవు
- ప్రత్యేక ఆకస్మిక సెలవు.
- కాంపెన్సేటరీ సెలవు
- ఆర్జిత సెలవు
- అర్థవేతన సెలవు వైద్య ధృవీకరణపై
- అర్థవేతనమును పూర్తివేతనము మార్చుకొను సెలవు వైద్య ధృవీకరణపై
- ఆర్జిత సెలవు లేకున్నను వైద్యకారణాలతో సెలవు
- ఆర్జిత సెలవును ధారదత్తము నగదుగా మార్చుకొనుట
- పదవీ విరమణ ముందు సెలవు
- అసాధారణ సెలవు (ఇ.ఓ.ఎల్)
- ప్రసూతి సెలవు
- ఆసుపత్రి సెలవు
- ప్రత్యేక వైకల్యపు సెలవు
- అధ్యయనము కొరకు సెలవు
- ప్రాథమిక నియమావళి (ఎఫ్.ఆర్.) 67 ప్రకారము సెలవు అనేది హక్కుకాదు.

**1. ఆకస్మిక సెలవు:**

- ప్రాథమిక నియమాలు (ఎఫ్.ఆర్) లోని ఎస్.ఆర్.4 ఎఫ్.ఆర్. 85) అనుబంధం 7లోని కార్యనిర్వాహక ఆదేశాలు 1నుండి 6 వరకు గలవాటిలో ఆకస్మిక సెలవు గురించి వివరించారు.
- ఆకస్మిక సెలవులు తాత్కాలిక మరియు శాశ్వత ఉద్యోగులు అందరికి ఈ సెలవుకు అర్హులు.
- సంవత్సరమునకు 15 రోజులు, (జి.వో.ఎమ్ఎస్.నెం.52 జి.ఏ.డి.(పొ.బి) శాఖ. తేది.4.02.1981) మహిళకు అదనంగా 5 రోజులు (జి.వో.ఎమ్ఎస్.నెం.142 ఆర్థిక. (హెచ్.ఆర్.ఎమ్-111) శాఖ. తేది.01-09-2018) ఆకస్మిక సెలవులు వాడుకోవచ్చును.
- ఒక వేళ సంవత్సరము మధ్యలో ఉద్యోగములో చేరినచో దామాషా పద్ధతిలో సెలవులు నమోదు చేస్తారు.
- ఆకస్మిసెలవు మంజూరి రిజిష్టరు నిర్వహించాలి.

**ఆకస్మిక సెలవులు వాడుకొను విధానము**

- అనుకోని పరిస్థితులలో తప్ప ముందస్తు అనుమతి తీసుకోవాలి.
- ఇంచార్జి ఏర్పాట్లు చేయాలి.
- శాఖాధిపతులు ప్రభుత్వములోని సంబందిత అధికారులకు తెలియజేయాలి.
- ఆకస్మిక సెలవులు విడిగా గాని, ఐచ్ఛిక సెలవులతో పాటు గాని ప్రభుత్వ సెలవురోజులతో గాని కాంపెన్సేటరి సెలవుతో గాని కలిపి వాడుకోవచ్చును.
- ప్రత్యేక సెలవుతో గాని, రెగ్యులర్ సెలవుతో గాని ఆకస్మిక సెలవు కలిపి వాడుకోవచ్చును.కాని రెండింటి తో కలిపి ఆకస్మిక సెలవు తీసుకోరాదు.
- ఇతర సెలవులతో గాని వేసవి సెలవులతో గాని, జాయినింగ్ సమయమతో గాని ఈ సెలవులు కలిపి వాడుకోరాదు.
- 10.30 నుండి 1.30 వరకు గాని 2.00 నుండి 5.00 గం. వరకు గాని 1/2 రోజు సెలవు కూడా తీసుకోవచ్చును. (జి.వో.ఎమ్.ఎస్.నెం.112 ఆర్థికి శాఖ. తేది.3.06.1966)
- తాత్కాలిక ఉద్యోగులకు వారి యొక్క సర్వీసును బట్టి, ఆకస్మిక సెలవు మంజూరి చేయాలా వద్దా అనేది, సెలవు మంజూరి చేయు అధికారి పై ఆధారపడి ఉంటుంది.(జి.వో.ఎమ్.ఎస్.నెం. 999 ఆర్థికి శాఖ. తేది.30.05.1959) ముందస్తు అనుమతితో, ప్రతి మూడు సార్లు ఆలస్యముగా హాజరైన హాజరైన వారికి ఒక రోజు అకస్మిక సెలవుగాపరిగణించబడును. (జి.వో.ఎమ్.ఎస్.నెం.574 జి.ఏ.డి. శాఖ (సర్వీసు-సి. తేది.3.07.1971)

**ఆకస్మిక సెలవు వాడుకొనుటకు పరిమితులు:**

- ఆకస్మిక సెలవులు ఒకేసారి 10రోజులకు మించి వాడరాదు
- ఉద్యోగి ఒక సంవత్సరములో మొత్తం సెలవులను వాడుకొనుటను అలవాటుగా చేసు కోరాదు.
- ఎవరైన తరుచుగా ఆకస్మిక సెలవులను, ప్రభుత్వ సెలవులను వాడుకొనుట తగ్గించాలి.
- సంవత్సరాంతమున మిగిలిపోయిన ఆకస్మిక సెలవులు వచ్చే సంవత్సరము ఆకస్మిక సెలవులకు కలపరు.

**1.2. ప్రత్యేక ఆకస్మిక సెలవు:**

ప్రభుత్వ ఉద్యోగికి ఈ క్రింద వివరించిన పరిస్థితులలో ప్రత్యేక ఆకస్మిక సెలవు, సాధారణ ఆకస్మిక సెలవులకు అదనంగా మంజూరి చేయబడును.

- ♦ భారత దేశములో గాని ఇతర దేశాలలో గాని గల కోర్టులలో తన స్వంత కేసులు కాకుండా సివిల్ మరియు నేరమయమైన కేసులలో సాక్ష్యము ఇచ్చుటకు పోయి వచ్చుటకు కావలసిన సమయములో,
- ♦ పురుష ఉద్యోగులు వేసెక్టమీ ఆపరేషను చేయించుకున్న సమయములో 6 రోజుల వరకు.
- ♦ ముందు చేయించుకున్న వేసెక్టమీ ఫేయిలు అయినచో రెండవ సారి ఆపరేషను చేయించుకున్నందుకు 6 రోజులు. కాని మొదటి ఆపరేషను ఫలితమివ్వలేదని వైద్యుల దృవీకరణ పత్రము జతచేయాలి. (జి.వో.ఎమ్.ఎస్.నెం. 257 ఆర్థిక & ప్రణాళిక శాఖ. తేది. 05.01.1981)
- ♦ మహిళా ఉద్యోగులకు ట్యూబెక్టమీ ఆపరేషను చేయించు సమయములో 15 రోజులకు ఎక్కువ కాకుండా ప్రత్యేక సెలవు మంజూరి చేయవచ్చును.
- ♦ మహిళా ఉద్యోగులకు ముందు చేయించుకున్న ట్యూబెక్టమి ఫేయిలు అయినచో రెండవ సారి ఆపరేషను చేయించుకున్నందుకు 15 రోజులు. కాని మొదటి ఆపరేషను ఫలితమివ్వలేదని వైద్యుల దృవీకరణ పత్రము జతచేయాలి. (జి.వో.ఎమ్.ఎస్.నెం. 124 ఆర్థిక & ప్రణాళిక శాఖ. తేది. 13.04.1982)
- ♦ మహిళా ఉద్యోగులు గర్భం రాకుండా తాత్కాలిక పద్ధతులు వాడుటలో భాగంగా ఐ.యు.డి. అమర్చుకొను రోజు నాడు మరియు మళ్ళీ అమర్చుకొనే రోజు కూడా ఒక రోజు ప్రత్యేక ఆకస్మిక సెలవు అర్హులు. (జి.వో.ఎమ్.ఎస్.నెం. 128 ఆర్థిక & ప్రణాళిక శాఖ. తేది. 13.04.1982)
- ♦ మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రిగ్నేన్సి ( ఎమ్.టి.పి.) తరువాత సాల్పినేజెక్టమి ఆపరేషే చేయించుకున్న మహిళా ఉద్యోగులకు 14 రోజుల కంటె ఎక్కువ కాకుండా ప్రత్యేక ఆకస్మిక సెలవు కు అర్హులు.
(జి.వో.ఎమ్.ఎస్.నెం.275 ఎఫ్.డబ్ల్యు: ఎఫ్.ఆర్-1(ఆర్థిక & ప్రణాళిక) శాఖ. తేది. 15.05.1981)
- ♦ పురుష ఉద్యోగులు వారి భార్యలు ట్యూబెక్టమీ ఆపరేషను మొదటి సారి లేక మొదటి సారి విఫలమైతే రెండవలసారి చేయించుకున్నట్టయితే 7 రోజుల వరకు ప్రత్యేక ఆకస్మిక సెలవులకు అర్హులు. కాని వారి భార్యలు టూబెక్టమీ ఆపరేషను చేయించుకున్నట్లు వైద్యులచే దృవీకర పత్రము జతచేయాల్సి ఉంటుంది. దాని లో భార్యను చూసుకొనుట భర్త అవసరమని పేర్కొనాల్సిన అవసరము లేదు.
- ♦ పురుష ఉద్యోగులు వారి భార్యలు మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రిగ్నేన్సి ( ఎమ్.టి.పి.) తరువాత సాల్పినేజెక్టమి ఆపరేషే చేయించుకున్నచో వారు (పురుషులు) 7 రోజుల వరకు ప్రత్యేక ఆకస్మిక సెలవు కు అర్హులు. కాని వారి భార్యలు ఆపరేషను చేయించుకున్నట్లు వైద్యులచే దృవీకర పత్రము జతచేయాల్సి ఉంటుంది. దానిలో భార్యను చూసుకొనుట భర్త అవసరమని పేర్కొనాల్సిన అవసరము లేదు.
- ♦ ఆపరేషను వికటించిన ఉద్యోగులు ఎవరికైతే పైన పేర్కోచన్న రోజులకంటె ఇంకా ఎక్కవ రోజలు వారికి ప్రత్యేక ఆకస్మిక సెలవు కావాలి అనుకుంటారో వారు కూడా ఇంకా అదనముగా 7 రోజుల వరకు ప్రత్యేక ఆకస్మిక సెలవులకు కూడా అర్హులు. కాని వైద్యుల దృవీకరణ పత్రము తప్పని సరిగా జతచేయాలి.

(మితా వచ్చే సంచికలో)

**శ్రీ యస్.శంకరయ్య.**
సీనియర్ రిసోర్సు పర్సన్, టిఎస్ఐ.ఆర్.డి
మరియు విశ్రాంత డివిజనల్ పంచాయతీ అధికారి.



# ఇది జగిత్యాల పిల్లగాళ్ల కీకీ చాలెంజ్

ఇదీ కీకీ హ్యాష్‌ట్యాగ్ చాలెంజ్ లేదా ఇన్‌మైఫీలింగ్స్ చాలెంజ్. సోషల్ మీడియాలో వైరల్‌గా అంతా అవే పోస్టులు. సగటు మనుషుల నుంచి సెలబ్రిటీల దాకా అందరూ పిచ్చిగా ఫాలో అవుతోంది దీన్నే. ఇటీవల రెజీనా కసాండ్రా, ఆదా శర్మ.. కదులుతున్న కార్లోంచి దూకి పాటకు స్టెప్పులేసి ఆ వీడియోను పోస్ట్ చేశారు. కరిష్మా శర్మ తన్మయత్వంతో చిందేసింది. ఇంకా ఎందరో సెలబ్రెటిస్ తమ వెర్రిని నడుస్తున్న ఆటోలోంచి దూకి చూపించుకున్నారు.

ఆడుతూపాడుతూ రోజులు గడపాలి, కొత్తగా జీవించాలి. లైఫ్ బిందాస్‌గా ఉండాలి. అలాగని కారు లోంచి దూకి.. 'కీకీ డు యు లవ్ మీ' అంటూ రోడ్లమీద డ్యాన్స్ చేస్తూ తిక్కచాలెంజ్‌లు చేసే ట్రైపు కాదీ లంబాడపల్లి పిల్లగాళ్లు, అనిల్ గీలా,పిల్లి తిరుపతి. జీవితాన్ని చాలెంజ్‌గా తీసుకోమంటున్నారు... అదేంటో మీరే చూడండి.

రోడ్డుమీద కార్లోంచి దూకి పిచ్చి డ్యాన్సులు చేస్తున్న చాలెంజ్‌లు వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడం వీరు గమనించారు. ఈ కీకీ కి ధీటుగా వ్యవసాయం పై చైతన్యం కలిగించేలా నాగలితో పొలం దున్నుతూ, 'కీకీ డు యు లవ్ మీ' అంటూ డ్యాన్స్ చేస్తూ పల్లె ప్రజలను వినోదపరుస్తున్నారు. ఇపుడు ప్రపంచమంతా జరుగుతున్న ఒక వెర్రి...దీనికి రివర్స్ ఛాలెంజ్ చేస్తున్నారు తెలంగాణ యువకులు. రోడ్డుమీద కాకుండా పొలంలో బురదలో డ్యాన్స్‌చేస్తూ, సాగు పనులు చేస్తూ శ్రామిక ఛాలెంజ్ విసురుతున్నారు.అనిల్ గీలా. పిల్లి తిరుపతి

పీక్‌కి వెళ్లిన ఈ పిచ్చిని ఆటను ఒక పాజిటివ్ గా మార్చి, జీవితాన్ని చాలెంజ్‌గా తీసుకొని, నా మిత్రుడు పిల్లి తిరుపతితో కలిసి నేను పొలంలో నాగలి దున్నుతూ డ్యాన్స్ చేస్తుంటే, శ్రీరాంశ్రీకాంత్ వీడియో షూట్ చేస్తారు. 'విలేజ్ కీకీ వీడియో' పేరుతో ఇన్‌స్టాగ్రాంలో రెండు రోజుల క్రితం రిలీజ్ చేశాం. లక్షలాది మంది చూశారు. బీబీసీ వరల్డ్ టీవీలో కూడా టెలికాస్టు అయింది. యూట్యూబ్ చందాదారుల నుండి వచ్చిన డబ్బుకు మరి కొంత వేసి మా ఊరి రైతుల కోసం ఒక కమ్యూనిటీ భవనం లంబాడపల్లి లో నిర్మిస్తున్నాం." అని అంటారు అనిల్ గీలా. కారు లోంచి దూకి.. 'కీకీ డు యు లవ్ మీ' అంటూ డ్యాన్స్ చేయడం.. ఆ వీడియోలను మీ టూ అంటూ కీకీ చాలెంజ్‌కు ట్యాగ్ చేసుకోవడం! ఇపుడు ప్రపంచమంతా జరుగుతున్న ఒక వెర్రి... దీనికి రివర్స్ ఛాలెంజ్ చేస్తున్నారు తెలంగాణ యువకులు. రోడ్డుమీద కాకుండా పొలంలో బురదలో డ్యాన్స్‌చేస్తూ, సాగు పనులు చేస్తూ శ్రామిక ఛాలెంజ్ విసురుతున్నారు.





**ఇంతకీ  కీకీ అంటే ?**

కెనడా ర్యాప్ సింగర్ డ్రేక్  పాడిందే 'కీకీ డు యు లవ్ మీ'. ఆయన లేటెస్ట్ ఆల్బమ్ 'స్కార్పియన్'లోని 'ఇన్ మై ఫీలింగ్స్'తో సాగుతుందీ పాట. ప్రపంచమంతా నానో నుంచి మెర్సిడెజ్‌బెంజ్ దాకా.. నడుస్తున్న కారు లోంచి దూకి.. 'కీకీ డు యు లవ్ మీ' అంటూ  పాటకు డ్యాన్స్ చేయడం.. స్మార్ట్ ఫోన్‌తో షూట్ చేసుకోవడం.. ఆ వీడియోలను  మీ టూ అంటూ కీకీ చాలెంజ్‌కు ట్యాగ్ చేయడం, ఇదీ కీకీ హ్యాష్‌ట్యాగ్ చాలెంజ్ లేదా ఇన్‌మైఫీలింగ్స్ చాలెంజ్. .  సోషల్ మీడియాలో వైరల్‌గా అంతా అవే పోస్ట్‌లు.  సగటు మనుషుల నుంచి సెలబ్రెటీల దాకా అందరూ  పిచ్చిగా ఫాలో అవుతోంది దీన్నే. ఇటీవల రెజీనా కసాండ్రా, ఆదా శర్మ.. కదులుతున్న కార్లోంచి దూకి పాటకు స్టెప్పులేసి ఆ వీడియోను పోస్ట్ చేశారు.  కరిష్మా శర్మ తన్మయత్వంతో చిందేసింది. ఇంకా ఎందరో సెలబ్స్ తమ వెర్రిని నడుస్తున్న ఆటోలోంచి దూకి  చూపించుకున్నారు.

ఆడుతూపాడుతూ రోజు గడవాలి. ఎప్పుడూ కొత్తగా ఉండాలి. లైఫ్ బిందాస్‌గా ఉండాలి. అలాగని ఎలాంటి తిక్కచాలెంజ్‌లైనా చేసే టైపు కాదు ఈ ముగ్గురు కుర్రాళ్లు. అనిల్ గీలా,పిల్లి తిరుపతి,శ్రీరాం శ్రీకాంత్ లంబాడపల్లి(జగిత్యాల జిల్లా) గ్రామానికి చెందిన రైతుబిడ్డలు.



రోడ్డుమీద కార్లోంచి దూకి పిచ్చి డ్యాన్సులు చేస్తున్న చాలెంజ్‌లు వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడం వీరు గమనించారు. ఈ కీకీ కి ధీటుగా వ్యవసాయం పై చైతన్యం కలిగించేలా  నాగలితో పొలం దున్నుతూ, 'కీకీ డు యు లవ్ మీ' అంటూ  డ్యాన్స్ చేస్తూ పల్లె ప్రజలను వినోదపరుస్తున్నారు.

**ఎవరీ యువకులు?**

ఈ ముగ్గురు కుర్రాళ్లు గతంలో ఒక టీవీ ఛానెల్‌లో పనిచేశారు. సొంతంగా మైవిలేజ్ షో అనే

యూ ట్యూబ్ చానెల్ నిర్వహిస్తు, తెలంగాణ గ్రామీణజీవితం, రైతుల సమస్యల వైవిధ్యమైన షార్ట్ ఫిలిమ్స్ తీసి ప్రపంచానికి పంచుతున్నారు. అదే వరుసలో కీకీ ఛాలెంజ్‌ని సమాజ హితానికి అనువుగా మార్చి వీడియో తీసి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు.

**పీక్‌కు వెళ్లిన పిచ్చిని ఆపడానికే...**

"విదేశాల్లో మొదలైన  కీకీ చాలెంజ్ ఆట పోలీసులకు ప్రాణసంకటంగా మారింది. ఈ స్టంట్స్ చేస్తున్నవాళ్లకే కాదు ఇతర వాహనదారులకూ ప్రమాదాలను తెచ్చిపెడ్తోంది.  పీక్‌కి వెళ్లిన ఈ పిచ్చిని ఆటను ఒక పాజిటివ్ గా మార్చి, జీవితాన్ని చాలెంజ్‌గా తీసుకొని, నా మిత్రుడు పిల్లి తిరుపతితో కలిసి నేను పొలంలో నాగలి దున్నుతూ డ్యాన్స్ చేస్తుంటే, శ్రీరాంశ్రీకాంత్ వీడియో షూట్ చేస్తారు. 'విలేజ్  కీకీ వీడియో' పేరుతో ఇన్‌స్టాగ్రాంలో  రెండు రోజుల క్రితం రిలీజ్ చేశాం. లక్షలాది మంది చూశారు. బీబీసీ వరల్డ్ టీవీలో కూడా టెలికాస్టు అయింది. యూట్యూబ్ చందాదారుల నుండి వచ్చిన డబ్బుకు మరి కొంత వేసి మా ఊరి రైతుల  కోసం ఒక కమ్యూనిటీ భవనం  లంబాడపల్లి లో నిర్మిస్తున్నాం.అని  వివరించారు అనిల్ గీలా.

**కుసుమ పూర్ణిమ**




# ప్రజా ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (PFMS)

ప్రజా ఆర్థిక వ్యవస్థ (PFMS) లో ఏజెన్సీ క్రింద నమోదు తరువాత వారు కేటాయించిన UID మరియు సంబంధిత పాస్‌వర్డ్ ద్వారా PFMS లో ముందుగా సంబంధిత విభాగాధిపతి యొక్క వివరాలను పరిపాలన (Administrator)గా సంబంధిత ఇ-మెయిల్, పాసు నెంబరు మరియు మొబైల్ నంబరును నమోదు చేయవలెను. తదుపరి అడ్మినిస్ట్రేటరుగా ఈ క్రింది వారిని ఎంచుకొనవలెను.

**ఎంచుకొను విధానము:-**

1. ముందుగా PFMS లో ప్రక్క window లో Masters లో Usess లో Add New లో వెళ్ళి క్లిక్ చేయవలెను. దీని పర్యవసానముగా Creat Agency User ప్రత్యక్షమవుతుంది. దీనిలో ముందుగా ఏజెన్సీ డాటా ఆపరేటరును ఎన్నుకొని అతని వివరములు ఇ-మెయిల్, పాసు నెంబరు మరియు మొబైల్ నెంబరును నమోదు చేసిన తత్సంబందిత వ్యక్తికి లాగిన్ ID, మరియు పాస్‌వర్డ్ సంబంధిత వ్యక్తి యొక్క ఇ-మెయిల్‌నకు మరియు మొబైల్‌నకు పంపబడుతుంది.

PFMS Login
↓
Masters → Usess → Add New ↴
Create Agency User
↓
Type of Uses: 1. Agency Data Operator
↓
1. First Name - 2) Last Name
3. E-mail, 4) Phone No.
5. Mobile No............................

2. Agency Data Operator ను ఆమోదించిన తరువాత తరువాతి క్రమములో Agency Data Approver ను ఎన్నుకొని అతని వివరములు ఇ-మెయిల్, పాసు నెంబరు మరియు మొబైల్ నెంబరును నమోదు చేసినచో తత్సంబందిత వ్యక్తికి లాగిన్ ID మరియు తత్సంబందిత వ్యక్తి యొక్క ఇ-మెయిల్‌నకు మరియు మొబైల్‌నకు పంపబడుతుంది.

PFMS Login
↓
Masters → Usess → Add New ↴
Create Agency User
↓
Type of Uses: 1. Agency Data Operator
↓
1. First Name - 2) Last Name
3. E-mail, 4) Phone No.
5. Mobile No............................

పై విధంగా Agency Data Operator మరియు Data Approver లకు సంబంధిత శాఖాధిపతి ఆమోదము తెలిపి నిజ నిర్ధారణకై ఈ క్రింది విధంగా నమోదు చేసిన వారి వివరాలను సరి చూసుకొనవచ్చును. Data Approvaer 1st నుండి మూడు అంచలుగా ఆమోదము తెలుపవచ్చును.

PFMS Login

↓

Masters → Usess → Manage → Manage Agency User

↓

Search

↓

1. Agency Data Operator
2. Agency Data Approvar
3. Agency Data Administrator

పై వారిని వెన్నుకోవడము ద్వారా ఖర్చు, అడ్వాన్స్ మరియు ట్రాన్స్‌ఫర్ (EAT), PFMS చేయుటకు దోహదపడుదురు.

1. అన్ని విడుదలయిన నిధులను ముందుగా జమ చేయడము.

కేంద్ర ప్రభుత్వ సంబంధిత విభాగముల నుండి విడుదలయిన నిధులను సంబంధిత విభాగ, శాఖావారి, పద్దులో జమ చేయవలెను. ముందుగా Data Operator తదనంతరము Data Approver వారు ఈ ప్రవృత్తిని చేయడమవుతుంది.

2. PFMS నందు ముందుగా క్యాష్ బుక్ ఆధారంగా 1st April ఆర్థిక సంవత్సరము యొక్క ప్రారంభ నిల్వను నమోదు చేయవలెను.

PFMS → My fund → Opening Balance

3. ప్రారంభ నిల్వను సంబంధిత ఆమోదించిన బ్యాంకు ఖాతాలో నమోదు చేయవలెను.

4. Agency Data operator ప్రారంభ నిల్వను నమోదు చేసి Agency Data Approver వారి ఆమోదమునకు పంపవలెను. Approver ఆమోదము తెలపకుండా ఏదైన వ్యత్యాసమున్నచో తిరిగి సరిచూసుటకు Data Operator కు పంపి సరిచూసి ఆమోదము తెలపవచ్చును.

5. జమ అయిన నిధుల యొక్క వడ్డీని తత్సంబంధిత బ్యాంకు ఖాతా యందు ఈ క్రింది విధంగా మొదట Data Operator మరియు Data Approver గా నమోదు చేయవచ్చును.

PFMS → My fund → Interest Income

6. జమ అయిన నిధులు Flexi గాని FDR రూపంగా జమ అయియున్నచో ఈ క్రింది విధంగా నమోదు చేయవలెను.

PFMS → My fund → Income from other source

**అశోక్ కాట్కర్**

అకౌంటెంట్, టిఎస్ఐఆర్‌డి






# పంచాయతి కార్యదర్శి విధులు- బాధ్యతలు

స్థానిక సంస్థలను బలోపేతం చేసే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ చట్టం–2018ను ప్రవేశపెట్టింది. ఈ చట్టంలో భాగంగా గ్రామ స్థాయిలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా గ్రామపంచాయతి పాలక వర్గమైన సర్పంచ్, వార్డు సభ్యులకు విధి నిర్వహణలో తోడ్పాటును అందిస్తూ పంచాయితీ కార్యదర్శి ముఖ్య భూమిక పోషిస్తాడు.

నూతన తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం–2018 ప్రకారం పంచాయతి కార్యదర్శి ఈ క్రింది విధులు– బాధ్యతలు నిర్వహిస్తాడు.

సెక్షన్ 42(1) ప్రకారం పంచాయతి కార్యదర్శిని ఒక గ్రామ పంచాయతికి లేదా కొన్ని గ్రామ పంచాయతీల సముదాయాలకు కమిషనర్ నియమిస్తాడు.

సెక్షన్ 42(3) ప్రకారం గ్రామ పంచాయతికి పంచాయతి కార్యదర్శి బాధ్యుడుగా వ్యవహరిస్తాడు.

**సెక్షన్ 43: పంచాయతి కార్యదర్శి విధులు– బాధ్యతలు:–**

(1) గ్రామ పంచాయతి సమావేశంను సకాలంలో గ్రామ సర్పంచ్ ఆదేశానుసారం లేదా ముందస్తు అనుమతితో సమావేశపరచాలి. ఈ సమాచారంను ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు తెలియజేయాలి. ఈ విధి నిర్వహణలో పంచాయతి కార్యదర్శి వైఫల్యం చెందినట్లయితే అతనిపై చట్టపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

(2) పంచాయతి కార్యదర్శి గ్రామ పంచాయతి సమావేశాలకు, గ్రామసభ సమావేశాలకు హాజరు కావొచ్చు. సలహాలు సూచనలు అందించవచ్చు. కానీ ఏదైనా తిర్మానం చేసినప్పుడు ఓటు వేసే హక్కు ఉండదు.

(3) గ్రామ పంచాయతి సమావేశంలో రూపొందించిన తిర్మానము కాపీలను సమావేశం నిర్వహించిన మూడు రోజులలోపు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (PR & RD) గారికి అందజేయాలి.

4) గ్రామ పంచాయతి సమావేశాలలో జరిగిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాద్యత పంచాయతి కార్యదర్శిపై ఉంటుంది.

5) పంచాయతి కార్యదర్శి 'రోజ్ నామచా' అనే రిజిస్టర్‌ను నిర్వహించాలి. ఇందులో గ్రామంలోకి ఎవరైనా అపరిచిత

వ్యక్తులు, స్థానికేతరులు, గ్రామ పంచాయతి కార్యాలయం కు వచ్చిన వివిధ అధికారుల వివరాలు, మరియు ఇతర ముఖ్యమైన సమాచారంను పొందుపరచాలి. గ్రామ సర్పంచ్‌కు తెలియపరుస్తూ ఉండాలి.

**(ii) పారిశుధ్యం- నిర్వహణ:-**

(ఎ) ఉదయం సమయంలో గ్రామంలో తిరుగుతూ పారిశుధ్యం నిర్వహించే సిబ్బందిని పర్యవేక్షించాలి. పారిశుధ్య సిబ్బందికి రోజువారి విధులను కేటాయిస్తూ వారి హాజరును నమోదు చేసుకోవాలి. వారాంతపు రిక్షాలు, ట్రై సైకిల్స్, ట్రాక్టర్ల ద్వారా సరియైన పద్ధతిలో డంపింగ్ యార్డుకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి. చెత్తను తరలించిన తరువాత శుభ్రం చేసిన ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లే విధంగా చర్యలు తీసుకోవాలి.

(బి) దోమల వ్యాప్తి నివారణకు దోమలు నశించే విధంగా మందులను స్ప్రే చేయించాలి. దోమల నివారణకు గంబుసియా చేపలను పంపిణీ చేయాలి. ఈ వివరాలన్నింటిని ఒక రిజిస్టర్‌లో నమోదు చేయాలి.

(సి) గ్రామంలోని విధులు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడి సెంటర్లు, పశువైద్యశాలలు, సామాజిక భవనాలు మొ॥గునవి పరిశుభ్రంగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలి.

(డి) గ్రామ పంచాయతిలోని రోడ్లకు ఇరువైపులా పేరుకు పోయిన మట్టిని తొలగించే చర్యలు చేపట్టాలి.

(ఇ) గ్రామ పంచాయతి పరిధిలోని నిరుపయోగమైన బోరుబావులు, పాడుబడిన బావులు, కుంటలను మూసేయాలి.

(iii) ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలి.

(iv) శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసేందుకు, ఏమైనా సమస్యలు ఏర్పడితే వాటికి సత్వర పరిష్కార మార్గాలు చూపే విధంగా పై అధికారులతో సంప్రదింపులు జరిపి, ప్రతి రోజూ పరిశుద్ధమైన త్రాగునీరు అందేవిధంగా కృషి చేయాలి.

(v) సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ వ్యాధుల బారిన పడిన ప్రజలకు వైద్య సహాయాన్ని అందించాలి.

(vi) గ్రామాణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా గ్రామం చుట్టు ప్రక్కల మొక్కలను పెంచాలి. 85% తగ్గకుండా వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలి. దీనికోసం ప్రత్యేకంగా ఒక రిజిస్టర్‌ను నిర్వహించాలి.

(vii) గ్రామ పంచాయతి పరిధిలోని స్థిర, చర ఆస్తులను పరిరక్షించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. దీని కోసం ఒక ప్రత్యేకమైన రిజిస్టర్‌ను నిర్వహించాలి.

(viii) ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలను అరికట్టడానికి కృషి చేయాలి.

(ix) గ్రామ పంచాయతికి ఆదాయం సమకూర్చే రోజువారి సంతలు, వారం వారి సంతలు, మొ॥గు వాటికి సకాలంలో వేలం పాట నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలి.

(x) గ్రామ పంచాయతి చేసే ఆదాయ వ్యయాలకు సంబంధించిన వ్యవహారాలను అకౌంట్ బుక్‌లో సక్రమంగా నమోదు చేయాలి.

(xi) గ్రామ పంచాయతీలో పనిచేసే సిబ్బందిపై పరిపాలనపరమైన నియంత్రణ అధికారం కలిగి ఉండాలి. గ్రామ పంచాయతి సిబ్బంది వేతనాలు సకాలంలో చెల్లింపు జరిగే విధంగా కృషి చేయాలి.

(xii) గ్రామ పంచాయతి నిధులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వార వచ్చే నిధులకు పంచాయతి కార్యదర్శి (Safe custory) బాధ్యత వహిస్తాడు.

(xiii) గ్రామ పంచాయతి నిర్వహించే అన్ని రిజిస్టర్ల భద్రత మరియు నిర్వహణ పంచాయతి కార్యదర్శి బాధ్యత. రిజిస్టర్‌లను కంప్యూటరీకరణ చేయడం మరియు వాటిని వారం రోజులకు ఒకసారి పంచాయతీరాజ్ శాఖ వెబ్‌సైట్‌లో (Update) నమోదు చేయాలి.

(xiv) పన్నులు, పన్నేతర ఆదాయంను వసూలు చేయడంలో పంచాయతి కార్యదర్శి ప్రాథమిక బాధ్యత వహించాలి. నిర్ధారించిన ఇంటి పన్నుల అంచనాలను 15 రోజులలోపు గ్రామ పంచాయతి ఆమోదం పొందాలి. గ్రామ పంచాయతి ఆమోదం పొందిన తరువాత మొదటి దఫా పన్నులను సేకరించాలి. పంచాయతి కార్యదర్శి ఏవైనా మార్పులు, అంచనాలను చేర్చే అవకాశం గ్రామ పంచాయతీ కల్పిస్తుంది. ఈ విధి

నిర్వహణలో పంచాయతి కార్యదర్శి విఫలం చెందినట్లయితే అతనిని తొలగించే అవకాశం కూడా ఉంటుంది.

(xv) గ్రామ పంచాయతి పరిధిలోని జనన, మరణ, వివాహాల వివరాలను నమోదు చేయాలి. దీని కోసం ప్రత్యేకమైన రిజిస్టర్‌ను నిర్వహించాలి.

(xvi) గ్రామ పంచాయతిలో ఏదైనా కారణం చేత సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలలో ఖాళీలు ఏర్పడినట్లయితే ఆ వివరాలను జిల్లా కలెక్టర్ గారికి తెలియజేయాలి.

(xvii) గ్రామ పంచాయతి పరిధిలోని నివాసాలకు సంబంధించిన గణాంకాలు, ఉద్యోగిత స్థాయి, భూమిలేని కూలీల గణాంకాలు మొ॥గు వివరాలను రూపొందించాలి.

(xviii) గ్రామంలోని వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. కనీసం 90% వీధి దీపాలు రోజూ వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలి.

(xix) ఇంటి, ఇంటికి వెళ్లి చెత్తను సేకరించే విధంగా తడి, పొడి చెత్తను వేరే చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలి. ఆ సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు రిక్షాలు ఇతర మార్గాల ద్వారా చేరే విధంగా చర్యలు తీసుకోవాలి.

(xx) గ్రామ పంచాయతి చెల్లించాల్సిన కరెంట్ బిల్లులను సకాలంలో చెల్లించాలి.

**(6) సామాజిక అడవులు మరియు మొక్కల పెంపకం:-**

(i) గ్రామ పంచాయతి వెలుపల ప్రభుత్వ భూములలో, నిరుపయోగమైన బంజరు భూములలో పండ్ల మొక్కలను పెంచే విధంగా కృషి చేయాలి.

(ii) ప్రతి కుటుంబానికి ఆరు మొక్కలను పంపిణీ చేయాలి. వాటి నిర్వహణ బాధ్యత మాత్రం ఆ కుటుంబానిదే. ఆ మొక్కలను సంరక్షించడంలో కుటుంబ యాజమాన్యం విఫలం చెందినట్లయితే పంచాయతి కార్యదర్శి వాటిని పరిశీలించి ఆ కుటుంబ యజమానిపై ఇంటి పన్నుకు సమానంగా పన్ను (పెనాల్టీ)ని విధించాలి.

(iii) రోడ్లకు ఇరువైపులా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలి.

(iv) నాటిన మొక్కలలో కనీసం 85% బ్రతికే విధంగా రోజూ నీరు పోసే విధంగా చర్యలు చేపట్టాలి.

(v) గ్రామ పంచాయతీ పరిధిలో ఆ నేల స్వభావానికి అనుగుణంగా అక్కడ ప్రజల అవసరాలకు అనుగుణంగా నర్సరీలలో మొక్కలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి. పండ్ల మొక్కలైన మామిడి, చింత, నిమ్మ, జామ మొ॥గు ఉపయోగకరమైన మొక్కలను పెంచడానికి ప్రాధాన్యత కల్పించాలి.

(7) గ్రామ పంచాయతి పరిధిలోని గ్రామ గణాంకాలు, పశుగణన నెలవారీగా నమోదు చేసే బాధ్యత పంచాయతీ కార్యదర్శిదే.

(8) పంచాయతి కార్యదర్శి ఈ విధులను సక్రమంగా నిర్వహించాలంటే తాను విధులు నిర్వహించే గ్రామంలోనే ఖచ్చితంగా నివాసం ఉండాలి.

(9) పంచాయతి కార్యదర్శి పైన తెలిపిన విధులు మరియు బాధ్యతల నిర్వహణలో విఫలం చెందినట్లయితే నూతన పంచాయతీరాజ్ చట్టం -2018 ప్రకారం అతనిని తొలగించడం లేదా అతనిపై శాఖాపరమైన నియమ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

(10) పంచాయతి కార్యదర్శి నెలవారీ ప్రగతి నివేదనను, అతను నిర్వహించిన కార్యక్రమ వివరాలను నోటీసు బోర్డులో ఉంచి ప్రజలకు జవాబుదారీతనంగా వ్యవహరించాలి.

11) ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలను అమలు పరచడంలో పంచాయతీ కార్యదర్శి బాధ్యత వహించాలి.

12) గ్రామ పంచాయతి జారీ చేసిన ఆదేశాలను మరియు అనుమతులను మరుసటి రోజు నుండే అమలు జరిగే విధంగా పంచాయతి కార్యదర్శి బాధ్యత వహించాలి.

**దొడ్డి కుమార్**
జూకల్ (గ్రామం),శంషాబాద్ (మం)
రంగారెడ్డి జిల్లా.



# తృణ ధాన్యాలు, మొలకెత్తిన గింజలతో ఆరోగ్యవంతమైన జీవితానికి సోపానం

ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యవంతమైన మనిషిని మించిన అదృష్టవంతులు మరొకరు లేరు అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. మనషి తన సాధారణ జీవన విధానంలో తన ఆరోగ్యమును గూర్చి అలక్ష్యం చేయుచున్నాడు. ఆహారం(Food) జీవం ఉన్న ప్రతి జీవికి అత్యవసరమైనది. పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వుపదార్థాలు, ఖనిజలవణాలు, పీచుపదార్థాలు, రోగనిరోధక శక్తికి కావలసిన విటమిన్లు మరియు శరీర పోషణకు రక్షణకు కావలసిన పదార్థాలను కలిగిన వాటిని ఆహారంగా పేర్కొనవచ్చు. ఇవి కాక శరీరానికి నూతన ఉత్సాహాన్నిచ్చే కాఫీ, టీ లాంటి వాటిని కూడా ఆహారపదార్థాల కోవలోకి వస్తాయి. ఆహారం ఘన, ద్రవ రూపాలలో లభ్యం అవుతుంది. ఆహారం కోసం మొక్కల మీద ఆధార పడినా మాంసాహారం తీసుకొనే అలవాటు చాలా మంది మనుష్యులలో ఉంది. చాలావరకు ఆహారం మొక్కలు, జంతువులూ అందిస్తాయి. మొక్కల ఆకులూ, పూలూ, కాయలూ, గింజలూ, పండ్లూ అన్నీ ఆహారంగా ఉపకరించేవే. ఇవికాక జంతువుల మాంసం, పక్షులగుడ్లు, పక్షుల మాంసం, చేపలు మొదలైన నీటి జంతువులను నేరుగాను, పాలు, పెరుగు, నెయ్యి మొదలైనవి పాడి చేయడం ద్వారాను లభిస్తుంటాయి. మనం ఆకలిని సంతృప్తిపరచడంతోపాటు ఆరోగ్యకరమైన జీవనానికి ప్రాథమిక పోషకాలను ఆహారంలో తీసుకోవడం తప్పనిసరి. ఆరోగ్యంగా జీవించేందుకు పౌష్టికాహారం గురించి తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. మనం రోజూ తీసుకొనే ఆహార పదార్థాలలో మనకు లభించిన చిరుధాన్యాలు పప్పుధాన్యాలను సద్వినియోగం చేసుకుంటే మన ఆరోగ్యాన్ని మనమే రక్షించుకొన్న వారమవుతాము. ఎవరికి వారు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ తృణధాన్యాలను చేర్చుకుంటే ఆరోగ్యం మన సొంతం చేసుకోవచ్చు. ఏ ధాన్యంలో ఎలాంటి పోషకాలు ఉన్నాయో చూద్దాం.

**వీటి ప్రయోజనాలు ఇలా :-**

చిరుధాన్యాలు అతి తక్కువ అలర్జీ కలిగించి, జీర్ణశక్తిని పెంచుతాయి. వీటిలో ఉన్న పీచు, కొలెస్ట్రాల్‌ను, ట్రైగ్లిసరైడ్స్‌లను తగ్గిస్తుంది నరాల వ్యవస్థకు దోహదపడే లెసితిన్ అధిక పరిమాణంలో ఉంటుంది. చిరుధాన్యాల్లో లభించే మెగ్నీషియం, మైగ్రేన్, అధిక రక్తపోటు, గుండెపోటును తగ్గిస్తాయి. డయాబిటీస్‌ను, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది. వీటిలో అధికంగా ఉన్న భాస్వరం, జన్యుకోడ, నిర్మాణానికి అవసరమైన న్యూక్లిన్ అవసరం తగ్గిస్తుంది. చిరుధాన్యాలను ఆహారంగా తీసుకొంటే స్త్రీలలో మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడటం, పిల్లల్లో ఆస్తమా వంటి సమస్యలు తగ్గుతాయి.

మోనోపాజ్ తర్వాత స్త్రీలలో వచ్చే గుండె సమస్య, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి లాభం కలిగిస్తాయి. ఇందులో ఉండే బహుళ పోషకాలు లిగ్నాన్లు, రొమ్ము క్యాన్సర్‌తో పోరాడి గుండెజబ్బు రాకుండా కాపాడుతాయి. పీచు అధికంగా ఉండడం వల్ల బలమద్దకం నివారిస్తుంది. వీటిలో ఉన్న పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగపడతాయి.

**జొన్నలు....**

జొన్నలో థనియామిన్, రైబోఫ్లేనిన్ అధికంగా ఉంటాయి. ఇవి నరాల బలహీనత, మానసిక రుగ్మతలు, కాళ్ళు, చేతులు, మంటలు, నోటి పుండ్లు, వార్థక్య రుగ్మతల నుంచి కాపాడతాయి.

**సబ్జా:**

సబ్జా నీరు తాగితే శరీరానికి ఎంతో ఉపశమనం కలుగుతుంది. మధుమేహాన్ని అదుపులో ఉంచేందుకు దోహదపడుతుంది. దాహం తీర్చడంతో పాటు ఎండలో శరీరం డీహైడ్రేషన్‌కు లోనుకాకుండా చూస్తుంది. బరువు తగ్గేందుకూ సహకరిస్తుంది. అంతేగాక వాంతులు, అజీర్తిని తొలగించేందుకు, హానికరమైన టాక్సిన్లు పొట్టలోకి చేరకుండా అడ్డుకునేందుకు, గొంతు మంట, దగ్గు, ఆస్తమా, తలనొప్పి, జ్వరం నివారణకు సబ్జా గింజల్ని నీటిలో నానబెట్టి తిన్నా, తాగినా ఫలితం ఉంటుంది. శరీరంలోని కొవ్వు శాతాన్ని ఇవి తగ్గిస్తాయి. 67.5 గ్రాముల పిండి పదార్థాలు, 11.6గ్రాముల మాంసకృతులు, 5గ్రాముల కొవ్వుపదార్థాలు, 8 మీల్లీ గ్రాముల ఇనుము, 42 మిల్లీ గ్రాముల కాల్షియం, 296 మిల్లీ గ్రాముల పాస్పరస్, 296 మిల్లీ గ్రాముల థయామిన్, 0.25 మిల్లీ గ్రాముల రైబోఫ్లేవిన్, 2.3 మిల్లీ గ్రాముల నియాసిన్ వీటిల్లో ఉంటాయి.

**రాగులు....**

రాగుల్లో ఎముకలు, కండరాలు, నరాలకు అవసరమైన కాల్షియం అధికంగా ఉంటుంది. రోజూ రాగులను ఏదో రూపంలో తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన కాల్షియం అందుతుంది. కాల్షియం బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతుంది. వీటిలో ఉండే పీచువల్ల పేగు క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు. రాగికి చలువ చేసే గుణం వుంది. వేసవిలో ఎండ తాపాన్ని తట్టుకోవడానికి రాగి జావ, అంబలిని ఎక్కువగా తీసుకుంటారు. విటమిన్ ఎ, బి, బి2, ఇనుము, కాల్షియం వంటి ఖనిజాలు అధికంగా ఉండటం వల్ల రాగులను పోషక ధాన్యంగా పిలుస్తారు.

**కొర్రలు....**

కొర్రల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఉదర సంబంధ వాధ్యుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. గుండెజబ్బు, రక్తహీనత, ఊబకాయం, కీళ్ళవాతం, రక్తస్రావం, కాలిన గాయాలు త్వరగా మానుతాయి.

**సామలు..**

సామలు తియ్యగా ఉంటాయి. భోజనం తర్వాత గుండెల్లో మంట, తేన్పులు రావడం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు ఔషధంగా పని చేస్తుంది. వరిగలలో అన్ని చిరుధాన్యాలలోకెల్లా ఎక్కువ మోతాదులో మాంసకృతులు వుంటాయి.

**ఊదలు....**

ఉదలతో తయారు చేసిన ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఈ ఆహారం శరీర ఉష్ణోగ్రతలను సమస్థితిలో ఉంచుతుంది. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. శారీరక శ్రమ లేకుండా ఎక్కువసేపు కూర్చొని పని చేసే వారికి ఊదలు మంచి ఆహారం.

**అరికలు ...**

అరికలు అధిక పోషక విలువలు కలిగి ఉండడం వల్ల పిల్లలకు బలవర్ధక ఆహారంగా పని చేస్తుంది. రక్తంలో చక్కెర,








కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుతుంది. పీచు పదార్థం అధికంగా ఉండటం వల్ల శరీర బరువు తగ్గడానికి దోహదపడుతుంది. నెలసరి క్రమంగా రాని స్త్రీలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు, కంటి నరాల బలానికి ఆరికలు మంచి ఆహారం.

**పప్పు ధాన్యాల్లో ప్రొటీన్లు మెండు..**

చిరు ధాన్యాల్లో 6 నుంచి 12 శాతం వరకు ప్రొటీన్లు ఉంటే పప్పుధాన్యాల్లో 22 నుంచి 24 శాతం వరకు ఉంటాయి. పప్పుధాన్యాల్లో బి-గ్రూప్ విటమిన్లు చెప్పుకోతగినంత ఉంటాయి. మూడు పూటలా భోజనంలో చిరుధాన్యాలు కలిపి తీసుకుంటే శరీరానికి కావాల్సిన మాంసకృత్తులు అందుతాయి. పోషక ఆహార లోపాలను నివారించవచ్చు. నాలుగు భాగాలు చిరు ధాన్యాలు, ఒక భాగం పప్పుధాన్యం కలిపితే సంపూర్ణ ఆహారంగా మారుతుంది. లేదంటే 8 భాగాలు చిరుధాన్యాలు, ఒక పప్పుధాన్యం చేర్చాలి.

**నేటి ఆహారం- ప్రభావం:-**

నేటి ఆధునిక సమాజంలో విదేశీ సంస్కృతి మోజులో పడి పిల్లలు, పెద్దలు పిజ్జాలు, బర్గర్లు తింటూ శరీరానికి ఉపయోగపడని, ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఆహారాన్ని తీసుకుంటున్నారు. భార్య, భర్తలు ఉద్యోగాలకు వెళ్ళడం, ఊపిరి సడలని పనులతో బిజీగా ఉండటంతో ఇంట్లో తయారు చేయడం లేదు. పిల్లలు సాయంత్రం అయితే చాలు గోబీ, నూడిల్స్ అంటూ చిరుతిళ్ళకు అలవాటుపడుతున్నారు. వాటినే ఇష్టంగా తినడం వలన పిల్లలు ఊబకాయులుగా తయారవు తున్నారు. ఇలాంటి ఆహారం తినడంతో చిన్న వయస్సులోనే షుగర్ బారిన పడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇలాంటి చిరుతిళ్ల వల్ల అనర్థాలే కానీ ఆరోగ్యానికి మంచిది కాదు. పిల్లలకు ఉదయం లేవగానే రాగులతో చేసిన గంజినికాని, పాలతో కలిపిన రాగి గంజికానీ, మజ్జిగ కానీ రాగి గంజితో కలిపి వారికి తాగించినట్లయితే వారు ఆరోగ్యవంతులుగా పెరుగుతారు. రొట్టెలను వారికి అలవాటు చేయాలి. ఈ రొట్టెలతో పాటు ఆకుకూరలతో చేసిన కూరగాయలను వంటను పిల్లలకు తినిపించడం వలన మధుమేహాన్ని రాకుండా నియంత్రించవచ్చు. అధిక మదుమేహంతో బాధపడే వారు అన్నంకి బదులుగా రొట్టెలను, రాగి జావలను తీసుకుంటే బాగుంటుంది. వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలకు రాగి జావలో మజ్జిగ కలిపి తాగితే ఉపశమనం కలుగుతుంది. వీటిలో పీచు పదార్థం అధికంగా ఉంటాయి. కాబట్టి మలబద్ధకంతో బాధపడే వారు వీటిని తీసుకోవడం వలన వాటి నుంచి ఉపశమనం పొందవచ్చు.

**మొలకెత్తిన గింజలు- ఆరోగ్యం:-**

అన్ని పోషకాలు తగిన మోతాదులో ఉండే ఆహారం మొలకెత్తిన గింజలు. విటమిన్లు, ఖనిజలవణాలు, ప్రొటీన్లు వీటిలో పుష్కలంగా లభిస్తాయి. కాబట్టి సమతులాహారంలో భాగంగా శనగలు, పల్లీలు, పెసర్ల వంటి విత్తనాలకు ప్రత్యేక స్థానం ఇవ్వాలి. చిక్కుళ్లు, సోయా వంటి లెగ్యూమ్ జాతికి చెందిన కూరగాయల విత్తనాలను కూడా మొలకెత్తించినపుపడు మంచి పోషకాహారంగా పనిచేస్తాయి. చైనీయుల వైద్యవిధానంలో కూడా మొలకెత్తిన గింజలకు అధిక ప్రాధాన్యం ఉంది. ఇవి శరీరాన్ని శుద్ధి చేస్తాయి. వీటిని తరచుగా తీసుకుంటే శరీరం



చైతన్యవంతమై నిత్యయవ్వనంతో ఉండవచ్చని చైనా వైద్యవిధానం చెబుతున్నది.

మనం తీసుకునే ఆహారంలో ప్రధానంగా కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, కొవ్వులు ఉంటాయి. ఇవి జీర్ణప్రక్రియ ద్వారా చక్కెరలు, అమైనో ఆమ్లాలు, కొవ్వు ఆమ్లాలుగా విడిపోతాయి. ఇవి ఇలా విడిపోవడానికి సహకరించే కొన్ని రకాల ఎంజైములు మొలకెత్తిన గింజల్లో ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఎంజైములు కన్నా మరింత శక్తిమంతంగా పనిచేస్తాయి. శరీరంలోని ఎంజైములు చర్యాశీలతను పెంచుతాయి. ముఖ్యంగా కార్బోహైడ్రేట్లపై పనిచేసే అమైలేజ్ ఎంజైమ్ లు చురుకుదనం మరింత పెరుగుతుంది. కాబట్టి మొలకెత్తిన గింజలను భోజనంలో భాగం చేసుకుంటే జీర్ణప్రక్రియ వేగవంతం అవుతుంది. గింజలను మొలకెత్తించినప్పుడు వాటి పోషకస్థాయి పెరుగుతుంది. వీటిలోని ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు, ఎంజైములు మరింత సులభ ప్రక్రియల ద్వారా మన శరీరంలోకి చేరుతాయి.

**ఇలా తీసుకోండి..**

★ మధ్యాహ్న భోజనంలో మాంసాహారం తీసుకుంటే తప్పనిసరిగా సాయంకాలం మొలకెత్తిన గింజలను తీసుకోవాలి. దీనివల్ల మాంసాహారంలోని అధిక కొవ్వు చేసే హాని నుంచి తప్పించుకోవచ్చు.

★ ఆరోగ్యానికి మంచిదని బ్రేక్ ఫాస్ట్ మానేసి తీసుకోవడం సరికాదు. ఎక్కువగా స్నాక్స్ సమయంలో తీసుకుంటే మంచిది. ఎటూగాని టైంలో ఆకలేస్తే, ఏ సమోసా లాంటివో తినకుండా మొలకెత్తిన గింజలు తీసుకోవడం మేలు.

★ సాధారణంగా సాయంకాలం కరకరలాడే చిప్స్ లాంటి చిరుతిళ్లు తినాలనిపిస్తుంది. పైగా మొలకెత్తిన గింజలు చప్పగా అనిపిస్తాయి. కాబట్టి వీటిపై బూందీ లాంటివి చల్లుకుని తినవచ్చు.

★ మొలకెత్తిన గింజలను వేయించడమో, ఉడికించడమో చేయడం వల్ల వేడికి వాటిలోని విటమిన్లు దెబ్బతింటాయి. కాబట్టి వీటిని పచ్చివి తినడమే ఉత్తమం.

★ వీటి పోషక విలువ పెరగాలన్నా, మరింత రుచిగా ఉండాలన్నా పల్లీలు, క్యారెట్ ముక్కలు, బఠాని లాంటివి కలుపుకొని తినవచ్చు. రకరకాల పండ్ల ముక్కలు కూడా కలుపుకోవచ్చు.

★ ఏదో ఒకే రకమైన గింజలకు బదులుగా అన్ని రకాలు కలిపి తీసుకుంటే మంచిది.

**సి. హెచ్. రేణుక**
రీసెర్చ్ స్కాలర్.

Published by: Pausumi Basu, IAS Chief Executive Officer, on behalf of TSIRD,Govt. of Telangana, Hyderabad.



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారులకు టి.ఎస్.ఐ.ఆర్.డి. లో నిర్వహించిన ఎన్నికల అవగాహన శిక్షణ కార్యక్రమంలో
శిక్షణ ఇస్తున్న కేంద్ర ఎన్నికల కమీషన్ అధికారిని



బ్యాంక్ లింకేజి అంశంపై టి.ఎస్.ఐ.ఆర్.డి. లో జరిగిన డిస్ట్రిక్ ప్రాజెక్ట్ మేనేజర్ల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న టి.ఎస్.ఐ.ఆర్.డి.
ముఖ్యకార్య నిర్వహణ అధికారి శ్రీమతి పౌసమి బసు ఐ.ఏ.ఎస్.



టి.ఎస్.ఐ.ఆర్.డి. సేంద్రియ నిరంతర కూరగాయల క్షేత్రంలో పండిన కూరగాయలను
కొనుగోలు చేస్తున్న టి.ఎస్.ఐ.ఆర్.డి. సిబ్బంది.

Published on 15-11-2018 Sthanika Paalana RNI No.APTEL/27888/2009.




తాజా సమాచారం కోసం www.tsird.gov.in

మరియు YouTube facebook /tsird